Sri Vangmaya Vinodini Grandhamala (Series) G.T., Madras.

Publication (1)

EDITOR:
Kavibhushana, Sathavadhani,
DOMA. VENKATASWAMI GUPTA, F.A.R.U.

SRI

BR[illegible]SWARAPURANAM

A free rendering into Telugu Poetry to the Sanskrit Sthalapuranam of the western gate of Srisailam.

BY

DOMA VENKATASWAMI GUPTA

1931

Price Re. 1.
Postage extra.

శ్రీ ర స్తు.

శ్రీ వాఙ్మయ వినోదినీ గ్రంథమాల.

జి. టి. మద్రాసు.

(సంపాదకుఁడు,

కవిభూషణ, శతావధాని, దోమా. వేంకటస్వామిగుప్త.)

"కూరకు మల్లిగడ్డలకు గుమ్మడి పిండెకు దోసకాయకున్ । వారికి వారి కింపులవు బర్వఁగఁ జేసెడి పొంటెఁ గాక, వి। స్తారహృదుల్లసద్రసలసత్ప్రవర ప్రమదప్రదంబుగా। నే రసవేత్త సత్కవి వచించుఁ గవిత్వ, ము దింపు నింపెడిన్"

... డనిన నీతిమేరకు ఆంధ్రవాఙ్మయమున ... నాటకాది గ్రంథము లిందుఁ బ్రచురింపఁ ... మొదట ఒకరూపాయ రుసుము నొసంగ ... రడు మూఁడు మంచి పొత్తములను బ్రచు ... దారులకు అంచెకూలి లేకుండఁ బంపెదము. ... సజ్జను లీ గ్రంథమాలకు మహారాజపోషక, ... ప్రోత్సాహంబొసంగి, మాచే భాషాసేవఁ

...దకుఁడు.

...న పోషణము.

...పోషకులు.

...సెట్టిగారు, ...రుల్ కొమరులు, ...ల్లా, నైజాం. } రు 316-0-0

...కులు.

...రావుగారు, ...గారు. } రు 116...

శ్రీ ర స్తు.

శ్రీ వాఙ్మయ వినోదినీ గ్రంథమాల.

జి. టి. మద్రాసు.

(సంపాదకుఁడు,

కవిభూషణ, శతావధాని, దోమా. వేంకటస్వామిగుప్త.)

"కూరకు నుల్లిగడ్డలకు గుమ్మడి పిండెకు దోసకాయకున్ । వారికి వారి కింపులను బర్వఁగఁ జేసెడి పాంటెఁ గాక, వి । స్తారహృదుల్లసద్రసలసత్ప్రచుర ప్రమదప్రదంబుగా । నే రసవేత్త సత్కృవి వచించఁ గవిత్వ, ము దింపు నింపెడిన్"

... డనిన నీతిమేరకు ఆంధ్రవాఙ్మయమున

... నాటకాది గ్రంథము లిందుఁ బ్రచురింపఁ

... మొదట ఒకరూపాయ రునుము నొసంగ

... డు మూఁడు మంచి పాత్రములను బ్రచు

... ర్శులకు అంచెకూలి లేకుండఁ బంపెదము.

... జ్ఞను లీ గ్రంథమాలకు మహారాజపోషక,

... త్సాహంబు బొసంగి, మాచే భాషాసేవఁ

... దకుఁడు.

... న పోషణము.

... పోషకులు.

... సెట్టిగారు, ... పుల కొమరులు, ... ల్లా, నైజాం. } రు 316-0

... కులు.

... రావుగారు, ... గుంటూరు. } రు 116-0

శ్రీరామచంద్రాయనమః.

శ్రీజోగులాంబాబ్రహ్మేశ్వరాభ్యాన్నమః.

శ్రీవాఙ్మయవినోదినీగ్రంథమాల.
జి. టి. మద్రాసు.
(సంపాదకుఁడు - దోమా. వేంకటస్వామిగుప్త)
} మొదటి కుసుమము

శ్రీ బ్రహ్మేశ్వర పురాణము.

(శ్రీశైలపశ్చిమద్వారమాహాత్మ్యము —
శ్రీమదలంపురీ స్థలపురాణము)

దోమా. వేంకటస్వామిగుప్తచేఁ

దెలిఁగింపఁబడినది.

(పద్యకావ్యము.)

చెన్నపురి

ఇండియాప్రింటింగు వర్క్సులో ముద్రింపఁబడి,

గ్రంథకర్తచేఁ బ్రకటింపఁబడినది.

1931

[వెల రూ. 1-0-0.
(అంచెకూలి గాక)

PRINTED AT THE
INDIA PRINTING WORKS,
MADRAS.

శ్రీరామచంద్రాయనమః.

విజ్ఞాపనము.

ఠకమహాశయులారా! నమస్కారములు.

ఈ శ్రీబ్రహ్మేశ్వరపురాణము, శ్రీశైలపశ్చిమద్వారమును, దక్షిణకాశి ని విఖ్యాతి నొందినదియును, నగు అలంపూరను మహాక్షేత్రముయొక్క స్థల రాణము. ఈక్షేత్రరాజము మా జన్మస్థాన మయిన కర్నూలున కనతిదూరమున ంటఁజేసియును, మఱికొన్ని కారణములం జేసియును, నాకు భక్తిఁబొడమించి . ఆయలంపూరఁ గల యొక్క మిత్రసత్తముఁడు నాకు సంస్కృతభాషలో ండు ఆ యలంపూరి స్థలపురాణమూలము నొసంగెను. దానిని బట్టియే నే నీ లుంగుపద్యకావ్యము వ్రాసితి. అందునుండి ఈ తెలుఁగుపుస్తకమునందుఁ న్ని శ్లోకముల నుదాహరించితి. అయ్యవి శిష్టాచారపరాయణులయిన కొందఱు క్షేత్రభక్తిపరు లగు బ్రాహ్మణాదులచే పారంపర్యముగాఁ బఠింపఁబడుచున్నవి. సక దిద్దుఁబాటులు చేయవలసినట్లు కనుపట్టినను, నే నా పని చేయలేదు— యింప లేదు. ఇందలి శైలి కొంత కఠినమయినదని పెద్దలు కొందఱనిరి. అది యత్నసిద్ధము కాదు. అది క్షేత్రపతి యగు శ్రీబ్రహ్మేశ్వరుని దయయో? కృతిభర్త లయిన మత్పితరుల యాశీస్సో? ఏ మనఁగా ఇతఃపూర్వము ద్రచితంబు లయిన శ్రీపరకాలవిలాస ప్రేమాభిరా మాదికృతులును, ఇటీవల యఁబడుచున్న శ్రీ బ్రహ్మవైవర్త పురాణమును మిక్కిలి సులభతరశైలిలో న్నవి.

ఈ పుస్తకమూలమును నా కొసంగిన యాస్తికులకును, వ్రాయునప్పుడు ప్రోత్సహించిన యభిజ్ఞులకును, దీనికిఁ టీకాభిప్రాయాదులు వ్రాసి చ్చిన మాన్యులకును, ఏతన్ముద్రణార్థము ద్రవ్యసాహాయ్యము చేసిన దాతల కు కృతజ్ఞతాభివందనములు గావించుచున్నాను.

ఈ పొత్తమును, నాచే రచింపఁబడిన యితరగ్రంథములను, ఇతరులయిన యభిజ్ఞుల పొత్తములను బ్రచురించుటకై "శ్రీవాఙ్మయవినోదినీగ్రంథమాల" యను పేరితో నొక గ్రంథమాల నెలకొల్పితి. తా మంద టీ గ్రంథమాలను బోషించి నన్నుఁ బ్రోత్సహింప వలయు నని వేఁడెద. అజ్ఞుఁడను కాననా దోసంగులను మన్నింప వలయు నని పెద్దలను బ్రార్థించెద. సర్వదా సర్వథా నాయం దను గ్రహ ముంచే వలయును. నమస్కారములు.

క్రిష్టియన్ కాలేజి
జార్జిటవున్
మదరాసు
ఆక్టోబరు 1931.

ఇట్లు
విధేయుఁడు
దోమా. వేంకటస్వామిగుప్తః

శ్రీః

కడప మునిసిపల్ హైస్కూలు పండితులును, శ్రీహాలాస్యమాహాత్మ్య బ్రహ్మాండ బ్రహ్మపురాణ రామాయణాద్యనేకగ్రంథకర్తలును, ఆస్తికశిరోమణులును, శ్రీమదభినవాంధ్ర వాల్మీకి వ్యాస బిరుదాభిరాములును, కావ్యస్మృతి తీర్థులును అగు బ్రహ్మశ్రీ జనమంచి. శేషాద్రిశర్మగారు దయచేసిన

పీఠిక (1)

మాత ర్నాతః పర మనుచితం యత్ఖలానాం పురస్తా ।
దస్త్వాశంకం జఠరపిఠరీ పూర్తయే నర్తితాసి ।
త త్క్షంతవ్యం సహజసరళే వత్సలే వాణి కుర్యాం ।
ప్రాయశ్చిత్తం గుణగణనయా గోపవేషస్య విష్ణోః॥ శ్రీకృష్ణకర్ణామృతము.

భాషాభిమానులారా! సత్యసంధులారా!

మానవులయందుఁ బక్షపాతము భగవంతునకు మిక్కిలి నెక్కొనియుండును. సర్వసముఁ డగు పరాత్పరున కీ పక్షపాతము సమకూరఁ దగునా యని కొంద ఱందురు. ఈ పక్షపాతమే యా మహాత్ముని నేర్పును వేనోళ్లఁ గొని

–డునట్లు చేయుచున్నది. సర్వప్రాణులు నా మహనీయుని బిడ్డ లనుట నిశ్చి
–మము. ఆ తత్త్వము సర్వసముఁ డని, నిర్లిప్తుఁ డని కొనియాడఁబడును. జగ
–పాలనమున మిగుల నేర్పు గల పరతత్త్వ మనంబడు నా భగవంతుఁడే పరి
–ర్వజీవులగు మానవులనే యెక్కుడుగఁ బ్రేమించునట్లు తోఁపఁజేయును.
–నినే మనము పక్షపాత మందుము. ఆయన కట్టి పక్షపాతము కల దను
–హ కలిగించినది కర్మము. కర్మానుసారము కొన్ని ప్రాణికోటులు భగ
–కృపకుం బాత్రము లగును. మఱికొన్ని కాఁజాలక యుండును. ఈ రెండిం
–కిం గారణము కర్మము. కర్మమార్గము నూహింపఁ జాలని వారు భగవంతు
–మైఁ బక్షపాతనిందను మోపుదురు. అంతియ కాని యతఁడు నిర్లిప్తుఁడే. అద్వి
–యుఁడే.

కర్మము భగవత్స్వరూపమే కాని వేఱు కాదు. పుణ్యపాపభేదముల
–మ్యాది మాఱుపేరుల నొందుచుండును. పుణ్యపాపములను జేయునట్లు చేసిన
–వ్వారు ? కర్మమే యన వలయు. అ దెట్లు? అన్న ప్రశ్నమునకు సమాధానము
–దురునట్లు చెప్పఁజాలకయే కర్మ మనాది యనిరి. అనాదిత్వము కర్మమునకు
–ద్ధింపఁగా, నా ప్రశ్నముకూడ నశించినది. ఇట్లు కాఁగా భగవంతుని నిర్లిప్త
–త్వము స్థిరపడినది. ఏది యెట్లు మార్పు నొందినను దుష్ఫలానుభవము తఱి నా
–రాత్పరునకుఁ జీవాట్లు తప్పినవి కావు. సుఖానుభవకాలమున మెచ్చుకొను
–పమునఁ బోవు వారు మాత్రము కాన రారు. ఇట్టి యిక్కట్టున నా పరాత్ప
–ఁడు మాత్రము మానవపక్షపాతమును వదలఁ డయ్యెను. ఆ మహాత్మునకుఁ గల
–హా ర్పింత యని పరిగణించు వాఁ డెవ్వఁడు ?

భగవత్పక్షపాతఫలము ననుభవించు మానవుల సంఖ్య చాలఁ గొంచె మన
–చ్చును. జ్ఞానప్రధానుల సంఖ్య మిగులఁ దక్కువ యని యెల్ల రుల్లముల విశ్వ
–ంతురు యత్కించిజ్జ్ఞానము పెక్కండ్రకుం గలదు. కాని భగవదనుగ్రహము
–కుఁ బాత్రునిగ నొనరించునట్టి నిర్మలజ్ఞానము సాధారణముగా నలవడుట
–ష్టము. నీటి మట్టమువలె జ్ఞానము భేదమును మాన్పి సమదృష్టిని గల్గింప వల

యును. అది యనేక జన్మకృతసుకృతవిశేషఫలము గదా. అట్టి సమదృష్టి గల వారినే పెద్దలు సమదర్శను లని పిలుతురు. వారలే పండితులు.

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పండితా స్సమదర్శినః॥౧౮
తద్బుద్ధయ స్తదాత్మాన స్తన్నిష్ఠా స్తత్పరాయణాః ।
గచ్ఛం త్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః॥౧౭ గీ. ౫ అ.

అను నీ గీతావాక్యములు పైని వ్రాసిన భావమును స్థిరీకరించుచున్నవి.

సుకృతము భగవదనుగ్రహపాత్రుని గా మానవుని జేయఁ జాలు ననుట సర్వసమ్మత మగు విషయము. సుకృతము లభించుట కనేకమార్గములు కల్పింపఁ బడినవి. అందు సూనృతము లోనగునవి ప్రధానస్థానము నాక్రమించినవి. కావున దానిని సామాన్యు లారాధింపఁ జాలరు. మానవుల కెల్లరకు సుకృతము లభించు టకై పూర్వు లగు నార్యులు తీర్థయాత్రల నిర్మించిరి. యాగములు వ్రతములు లోనగు వాని నిర్మించిరి. ప్రతివిషయమునందు భగవద్బుద్ధి కలిగియుండవలయు నన్న మూలసూత్రమును వదలక సులభోపాయములను దెల్పిరి. తీర్థయాత్రయు యజ్ఞము సమానములా యన్న నా ననవలయును. దీనికిఁ గొందఱంగీకరింపరు. కాని వివేకము గల వార లంగీకరింతురు. ఇం దొక్క రహస్యము కలదు. భక్తి శ్రద్ధలు గల్గిననే సమము లగును. అవివేకయజ్ఞము చేసినను దీర్థయాత్ర చేసినను ఫలము శ్రమరూపమున సమానమే యగును. తీర్థమును భగవద్రూపముగా భావిం చిన "భావనామాత్రసంతుష్టహృదయః పరమేశ్వరః" అన్న సూక్తి ప్రకారము తీర్థరూపుఁ డగు భగవంతుఁడు భక్తులను గాఁపాడకుండునా ?

న హ్యమ్మయాని తీర్థాని న దేవా మృచ్ఛిలామయాః ।
తే పునం త్యురుకాలేన దర్శనా దేవ సాధవః.

అను భాగవతోక్తి వ్యర్థము కాదు గదా. "సర్వం పునంతు మా మాపః" అన్న శ్రుతియుఁ బై యర్థమునే తెల్పును. కావున శ్రద్ధాభక్తులు గలిగి మానవుఁ

డే రూపమున భగవంతు నారాధించినను గరుణానిధి యగు నా పరమేశ్వరుఁడు వానిం గృతకృత్యునిగఁ జేయు ననుట నిక్కము.

అపిచేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః ।
సర్వం జ్ఞానప్లవే నైవ వృజినం సంతరిష్యసి॥ 3౬. గీ. ౪ అ

అన్న గీతోక్తి యెట్లు సార్థక మగు నని ప్రశ్నింప వచ్చును. తీర్థయాత్ర మనస్సు నిర్మలముగఁ జేయును. దాన భేదబుద్ధి నశించును. సూక్ష్మరూపమున నున్న భక్తి వృద్ధి యగును. దానిచే భగవదనుగ్రహపాత్రుఁ డగును. కావునఁ బరంపరాసంబంధమున నీ తీర్థక్షేత్రయాత్రాదికము భగవత్కరుణ నొందఁ సాధన మగును. కొందఱు "భక్తిమార్గము వేఱు జ్ఞానమార్గము" వేఱు, అని మధ్యవైష్ణవులులోనగు వారును చింతురు. చంద్రచంద్రికాన్యాయము ననుసరించి జ్ఞానరహిత భక్తియు, భక్తిరహితజ్ఞానము నుండ నవకాశమే లేదు. జ్ఞానరహితభక్తి యనఁగా బకధ్యానాదికమే. కాని వేఱు కాదు.

తీర్థములు పరమేశ్వరస్వరూపములు. వానిని భక్తిమెయి సేవించిన యెడల నవి మానవుల నుత్తమగతికిం దెచ్చును. ఆ భావము నిర్మలతమము గావలయును. లేకయున్న నిష్ఫలమే. ప్రాయశః మానవుల కందఱకు నీ తీర్థయాత్రలుత్తమగతికి మార్గమును జూపునవి యన వచ్చును. తీర్థయాత్రయు నొక తపస్సే. ప్రథమసోపాన మనఁ దగిన తపస్సు. మనస్సును నిర్మలము చేయఁ దగిన సాధన మనుట సత్యము. తీర్థము జలరూపము స్థలరూపము నగును. స్థలరూపతీర్థమునకు క్షేత్ర మనియు నామాంతరము గలదు. నద నదీ హ్రదాదుల విధిగా స్నాన మొనరించి యందుఁ గల . భగవంతు నర్చారూపముల దర్శించి ధ్యానించినయెడలఁ గొన్ని పాపములు తొలంగును. అంతియ గాక మరలఁ బాపకార్యముల నొనరించు నూహ యడంగు. ఇట్టి మహోపకారము చేయు తీర్థయాత్ర నెవ్వఁడు నిరర్థక మనును ?

కొందఱు విష్ణుస్థలము లుత్తమము లందురు. కొందఱు శివస్థలము లుత్తమము లందురు. కొందఱు శక్తిస్థలములు పూజ్యతమము లందురు. ఈ మూఁడు

నింక నిట్టివి డెబ్బదిపదునొకండును భగవచ్చిహ్నములన్న వా రుండుట యరుదుగ నున్నది. ఈ భేదవాదము లంతరించినఁ గాని సాధువులకు మర్యాద రాదు. సర్వసమత్వ మలవడినఁ గాని యీ భేదము నశింపదు. అది నశించినఁ గాని యైకమత్యము కుదురదు. అట్టి కాల మెపుడు వచ్చునో తెలియక యున్నది. ఏది యెట్లున్నను శివకేశవాదిసకలనామములు పరమాత్మకుం జెల్లు ననుట నిక్కము. చెల్లవన్నచో నతఁడు భగవంతుఁడే కాఁ డనవచ్చును. చెల్లునన్న యెడల భేదభావమున కవకాశమే లేదు. ఏ రూపమున నే నామధేయమున నే భక్తుడు తలంచునో యట్లే యాతని కా కరుణాసరధి పొడసూపును. అట్టు లుండ ని భేదవాదము లేలొకో తెలిసికొనఁ జాలక యున్నాఁడను.

ఈ భరతఖండమున ననేకతీర్థములు క్షేత్రములును గలవు. అ వన్నియు సమానములే. ఏవాని కెందు భక్తి కుదురునో యది యాతనికి సేవ్యం బగును. క్షేత్రములు నట్టివే యన వలయు. "దేవాలయములు శివకేశవులవే మిక్కిలి కలవు. శక్తిదేవాలయములు తక్కువ" యని కొందఱ మతము. అది పొరపాటు. శక్తి లేని దేవాలయములే లేవనవచ్చును. కేవలపురుషవిగ్రహములే కలవి యే కొలఁదిలో యుండవచ్చును. ప్రకృతిపురుషులకుం గల యవినాభావసంబంధమును దెలుపుటకే యీ దేవాలయములు నిర్మింపఁబడిన వన వచ్చును. కావున శక్తిదేవాలయములే యన్నియు ననుటకు జంకుపడ నక్కఱ లేదు. విష్ణుదేవాలయములయందు విష్ణుమాయ యనియు, శంకరాలయములయందుఁ బరాశక్తి యనియు నా ప్రకృతి పిలువంబడును. ప్రకృతి యీయిరువురకు సమాన మగు నపుడు. శివకేశవులు సమానులు కావలదా. విష్ణ్వాలయములందుఁ బ్రకృతికిఁ జోటు లే దందురేని,

దైవీ హ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా ।
మా మేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతి తే॥ ౧౪ గీ. ౭ అ.

అను నీ భగవద్గీతావాక్యములు వ్యర్థము లగును. శ్రీమహాభాగవతమునందుఁ గల

"గచ్ఛ దేవి వ్రజం భద్రే గోపగోభి రలంకృతం॥

అను నీ శ్రీకృష్ణవాక్యము వ్యర్థ మగును. అంతియ గాక విష్ణుమాయకు

నామధేయాని కుర్వంతి స్థానానిచ నరా భువి ।
దు ర్గేతి భద్రకా ళీతి విజయా వై_ష్ణ వీతి చ ।
కుముదా చండికా కృష్ణా మాధవీ కన్య కేతి చ ॥
మాయా నారాయ ణీశానా శార దే త్యంబి కేతి చ ॥ ౧౩

అను నీనామములు కలవు వీనింబట్టి చూడఁగా మహాలక్ష్మికిఁ బార్వతికి భేదము లే దనియుఁ బురుషసాన్నిధ్యమున నుండి ప్రకృతి సర్వకార్యముల నిర్వహించు ననియుఁ బ్రకృతిసంబంధము లేక పూరుషుఁ డే కార్యమును జేయఁ జాలఁ డనియు స్పష్టము.

శివశ్శక్త్యా యుక్తో యది భవతి శ_క్తః ప్రభవితుం
న చే దేవం దేవో న ఖలు కుశల స్స్పందితు మపి॥

అన్న శ్రీశంకరభగవత్పాదో_క్తియు శ్రీకృష్ణ వాక్యము నేకార్థమునే బోధించు చున్న దని మన మెఱుంగ వలయును.

దేవాలయమునకుఁ బామరులు వి శేషించి పోవుదురు. మూ_ర్తిని దర్శించు నపుడు పరాత్పరుఁడే యిందు నీ రూపమున వెలసె ననియుఁ బ్రకృతి యీ రూపమున నిలిచెననియుఁ దలపోసి ధ్యానింతురేని యా యాత్ర సార్థకమే యగును. వేఱుభంగిఁ దలంతు రేని వ్యర్థమే యగును. కావుననే మహాత్ములగు మన పూర్వులు వ్యయప్రయాసములకు నోర్చి పామరజనుల నుద్ధరింపఁ గోరి దేవాలయములఁ గట్టించి యందు స్త్రీపురుష విగ్రహముల నెలకొలిపిరి. సకల విధోత్సవములందు సాగుచుండ నేర్పాటు చేసిరి. ఉత్సవ వ్యాజముననైనఁ బామరు లా భగవంతుని ధ్యానింతు రని యేకదా వా రిట్లు శ్రమఁపడిరి. లేకున్న నీ దేవాలయము లేల? జ్ఞానులే యైన సర్వంబును భగవన్మయముగాఁ దల పోయుదురు. ఆ స్థితియం దుండు వారలకు దేవ లయము లక్కఱ లేదు. ఎన్ని భంగుల నాలోచించినను దేవాలయములు పామరజనులకు సన్మార్గమును జూప నిర్మింపఁ బడిన వని తోఁచును. అంతియ కాని జ్ఞానుల కొఱకుఁ గాదు.

క్షేత్రములయం దిట్టి మహిమను కల దని పురాణములు తెలుపును. ఇతిహాసములు కూడ నట్లే యెఱిఁగించును. ఫల మధికముగా వర్ణించుట కలదు కదా యని కొందఱందురు. కాని వారికిఁ బురాణముల యాశయములు తెలియు వేమో ? పామరులు తఱచుగా ఫలాభిసంధిసహిత కర్మముల నాచరించు వారలు. మహాఫలము గల దని బోధించినఁ గాని వా రా యాత్రకుం బోవరు. యాత్రనైన నొనరించినఁ గాని భక్తి కుదురదు. కావున ఫలము నెక్కుడగా వర్ణించుట నుసంగతమే కాని యసంగతము కాదు. ఉద్దేశమే మని యూహింప వలయుఁ గాని యల్పము లగు విషయముల నెమకరాదు.

శ్రీరామ రామ రా మేతి రమే రామే మనో రమే।
సహస్రనామత స్తుల్యం రామనామ వరాననే॥

అనునూక్తియు,

కోటయో బ్రహ్మహత్యానా మగమ్యాగమకోటయః ।
సద్యః ప్రళయ మాయాంతి మహాదే వేతికీర్తనాత్ ॥

అను నూక్తియు ఫలస్తుతులు గావా ? వీని సారము భగవన్నామము పాపహరమే కాని విష్ణుసహస్రనామ పారాయణము మాని యొక్క సారి రామా యన్నఁ జాలుననియు మహాపాపము లెన్నియో చేసి మహాదేవా యన్నఁ జాలు ననియుఁ బెద్దల యభిప్రాయమా ? కానే కాదు. ఇంత ఫలము కల దని వర్ణించినఁ బామరులు భగవంతుని నామకీర్తనమున నాసక్తు లగుదు రనియే పూర్వుల తాత్పర్యము.

మహనీయు లగు పెద్దలుకూడ నట్టి క్షేత్రములఁ గొంత కాలము నివసింతురు. తమ్ముం గాంచి పామరులు భక్తి నభ్యసింప వలయు ననియే వారి భావము. అట్టి పెద్దలుకూడ నం దుండుటం గాంచి మూఢజను లం దేమో విశేషము కల దని భక్తిగా నందు నెలకొల్పఁబడిన మూర్తి నారాధింతురు. వారిం గాంచి సజ్జనులు తమ ప్రయత్నము ఫలించిన దని మహానందము నొందుచుందురు. అట్టి క్షేత్రముల మాహాత్మ్యములు పురాణములయందుఁ గలవు. విశేషించి స్కాంద

మహాపురాణమునఁ గలవు. బ్రహ్మాండాది పురాణములయందును గొన్ని గలవు. కొన్ని క్షేత్రమహాత్త్వములు బ్రహ్మాండపురాణాంతర్గతము లని పేర్కొనఁ బడును. కాని యవి తలఁచుగాఁ గల్పితములు నా యెఱింగినంతదనుక నట్టి కల్పిత స్థలపురాణము లెన్నిరో గలవు వ్రతము లనేకములు బ్రహ్మాండాంతర్గము లనియే వ్రాయఁబడినది. కాని యందొక్కటియు నందుఁ గానరాదు. బ్రహ్మాండ మనఁ గాఁ గడుంగడుం బెద్దది యనుకొని యందుఁ జేర్చిన బాధ లే దని కల్పించిన వ్రతకథలను మెలమెల్లన నా పురాణమున నున్న యట్లు ప్రణాళిక నిర్ణయించి రని తోఁచెడు.

కొన్ని క్షేత్రములలో నొక్క తాటియాకు పొత్తమున నా స్థల పురాణము వ్రాయఁబడి యుండును. పదిపదునొకండు పత్రములలో నది వ్రాయఁబడి సమయమునకుఁ దోఁచిన పురాణము పేరువ్రాసి ంయ దిది యున్న యట్లు వ్రాయఁబడి యుండును. పెక్కింటి నట్టి వాని నేను గాంచితిని. వాని నాధారము చేసికొని కొందఱు కవిత్వశక్తిని గనఁబఱచుచుఁ దెనిఁగించి తమకుఁ దోఁచిన కొన్ని కథల నందుం గలిపి ప్రకటించిరి. దాని నమ్మి తన్మూల పురాణము చూడ నం దీ ప్రస్తావమే యుండదు. అపు డా క్షేత్రమునఁ గల భక్తి యాతనికడ నుండక కాలికి బుద్ధి చెప్పును. ఇ ట్లేల కల్పించిరో తెలియక యున్నది తలఁచుగా నా క్షేత్రవాసులే యిట్టి వానిం గల్పించియో యితరులఁ గల్పింపఁ బ్రోత్సహించియో యుందురు. మచ్చున కొక్క యుదాహరణముం జూపెద. 'ఈ నది గంగాదేవికిం గూఁతురు. ఒకానొకప్పుడు తల్లితోఁ గలహించి యెచ్చటికో పోవుచుండెను. నారదుఁ డపుడే యీ దేవాలయముకడఁ గూరుచుండి వీణాగానము చేయుచుండెను. తల యెత్తి చూచి యా నదిం గాంచి పిలిచి కూరుచుండఁ జేసి యామె యుదంతం బడిగి యాశ్వాసించి యందే ప్రవహించుచు నివసింపఁ జేసెను. ఇందు మునింగిన గంగాస్నానాతిశయపుణ్యము లభించును. ఇందు మునింగి తన్ను నాయార్ద్రవస్త్రములతో దర్శించు భక్తుల కీ మహావిష్ణువు ముక్తి నపుడే ప్రసాదించును." అని యొక స్థలపురాణమున వ్రాయఁ

బడినది. ఇదియు బ్రహ్మాండపురాణాంతర్గతమే యఁట. అందు నుత్తరభాగమునఁ గల దఁట. రామరామ! దీని ప్రస్తావమే యందుండ నవకాశము లేదు. ఇట్లే యన్నియు నుండు నని నా యాశయము కాదు. ప్రకృత మనుసరించెదను.

బ్రహ్మేశ్వరక్షేత్ర మాహాత్మ్యమును దెలుపు నీ బ్రహ్మేశ్వర పురాణము స్కాందపురాణాంతర్గత మని వ్రాయఁబడినది. బ్రహ్మేశ్వర క్షేత్రమునకు నలంపుర మని ప్రసిద్ధనామము గలదు. తఱచుగా నలంపూ రని పిలుతురు. ఇయ్యది కందనూలునకు (కర్నూలునకు) సార్ధగవ్యూతి మాత్రదూరమున నున్నది; బాలబ్రహ్మేశ్వరనామధేయమున శంకరుఁ డందు విజయంచేసిన యుండును. జోగులాంబ యనఁ బరఁగు యోగాంబిక యందుఁ గల శంకరునకు ధర్మపత్నిగ నుండును. ప్రకృతము కాకున్న నించుక యీదే వీ విషయమును వ్రాసెదను.

ఒకానొక కాలమున నీ దేవత పగ లెల్ల నాలయమున నుండి రాత్రి యందుఁ బ్రయాణమై కనఁబడిన వారి నెల్ల భక్షించుచుండెను. ఎవ్వరును రాత్రియందు సంచరింప మానిరి. గృహములలోనికి మాత్ర మా యంబ రా నోడుచుండును. ఎంత కాలమో యిట్లు సాగెను. అవల నాదిశంకరాచార్యులవారీ దేవత చేయు బాధలను గాంచి ప్రజల యార్తిఁ బాఁపనెంచి యామెను నిర్బంధించి సంచరింపఁజేసెను. నాఁడు మొదలుకొని సంచరింపక యోగాంబ యున్నది. అను నొక కథను జెప్పుదురు. కాంచీనగరమున నిట్లే యాచార్యులవారు చేసిరని పల్కుదురు. ఈ కథ కేవల మజ్ఞానులచేఁ గల్పింపఁబడినది ఈపాషాణములు పగ లూరక యుండి రాత్రి సమయమున సంచరించుట విశ్వాసపాత్రము కాదు. శ్రీశంకర భగవత్పాదులు పాషాణరూపమున నున్న దీని యుద్ధతి నాఁపఁ బూనెననుటయు నసంగత ప్రసంగమే. పాషాణములయందా మహనీయునకు భక్తి కుదిరె ననుట యంతకంటె నసంగతము.

సంద ర్శ్యాథ శిలాం శిలామయగృహే సాక్షా దయం శ్రీహరి।
ర్భక్తేభ్యో వివిధాన్ ప్రయచ్ఛతి వరాన్ సంసేవ్యమాన స్త్వితి ।

ఉక్తాం దేవలతస్యవాచ మధికం విశ్వాస్య సంసేవతే।
త్వర్థం తత్త్వమ సీతి వేదగదితం నో విశ్వాస త్యల్పధీః॥

అని ప్రతిపాదించిన మహాత్మునకు విగ్రహార్చనాసక్తి వాదమె నన రాదు. అం దును బరదేవీభక్త కాళశంకరభగవత్పాదుల కిట్టి వెఱ్ఱి నమ్మకము లుండునా.

అలంపూరున భక్తానుగ్రహార్థము వెలసియున్న పరాశక్తి యోగాంబ (జోగులాంబ) భీకరముగఁ గన్పడును. కాని భక్తానుగ్రహమున మాత్రము మం బరయే యన వలయును. పెద్దలు పదునెనిమిది స్థలములయందు నీశక్తిపీఠముల నిలిపిరి. అందే చోటనైన నిలిచి దృఢభక్తి గలిగి మంత్రోపాసన మొనరించిన మానవున కా యంబ సాక్షాత్కరించును. దుర్వాంఛలు గల వారల నిర్మూలిం చును. సద్వాంఛలు గలిగినచో సంరక్షించును. పూర్వమహర్షులు విగ్రహముల నెల కొల్పుట పామరు లవ్వానిని దర్శించి దర్శించి కొంతకాలమున కైన మాన సికారాధనతత్పరు లగుదు రనియే కాని వేఱు కాదు.

శ్లో॥ ప్రదీపజ్వాలాభి ర్దివసకరనీరాజన విధి।
స్సుధాసూతే శ్చంద్రోపలజలలవై రర్ఘ్య రచనా!
స్వకీయై రంభోభి స్సలిలనిధి సౌహిత్యకరణం।
త్వదీయాభిర్వాగ్భి స్తవ జనని వాచాంస్తుతి రియం॥

అన్న భావము గల మహనీయు లేల పాషాణవిగ్రహములను స్థాపింతురు? అర్చారూపములు ధ్యానగమ్యములు గావలయును. లేకున్న వానివలన లాభము లేవియు నుండవు. ప్రకృతవిషయమున యోగాంబ మహిమమును గుఱించి పెంచి వ్రాయ నక్కఱ లేదు. జగత్ప్రసిద్ధవిషయము. ఈ యోగాంబ శాస్త్ర తంత్రోక్తపంచాశత్పీఠదేవతలలో నొక పీఠదేవత కాదు. కాని లోకానుగ్రహార్థ మవతరించిన పరమేశ్వరి మూలప్రకృతియే యన వలయును. ఎందఱో భక్త లిందు నివసించి సేవచేసి కృతార్థు లై రని వినికి గలదు.

ఈ బ్రహ్మేశ్వరపురాణము స్కాందపురాణాంతర్గత మని కవియే వ్రాసియున్న వారు. శ్రీశైలఖండము స్కాందాన్తర్గత మని విన్నాడను. కాని

నే నాభాగముఁ జదువ లేదు. శ్రీశైలమునకు నీక్షేత్రము పశ్చిమద్వార మని యీపురాణమునఁ గలదు. (1) స్కాందమహాపురాణ మాఱు సంహితలుగను, ఏఁబది ఖండములుగను విభజింపఁబడినది. అందు నీ ఖండ మొక్కఁడుగా నుండ వచ్చును. ఆ పురాణము నాధారము చేసికొని యిక్కవివర్యులే పుస్తకమును వ్రాసిరి. మూలమున కిది యెట్టి భాషాంతరీకరణమో నిర్ణయింప నవకాశము నాకు లేదు. (2) కావున నా జోలికిం బోవక "స్థితస్య గతి శ్చింతనీయా" అన్న న్యాయము ననుసరింతును.

భాషాంతరీకరణ మొనర్చిన వా రార్యవైశ్యులు. దోమాన్వవాయులు. కందనూల్పురవాసులు, కోటాంబికాగోవిందార్య తనూభవజ్యేష్ఠులు. శ్రీరామ చంద్రపాదారవిందభక్తులు. నానాదేశబుధానికప్రదత్తశ్రీమదాంధ్రవిద్యావాచస్పతి సాహిత్యసరస్వతీ, విద్యావినోద, కవిభూషణాదిబిరుదాంచితులు. వేంకటస్వామినామధేయులు, ఇట్టి వీరు

శా. శ్రీరాముండు మదిష్టదైవతము, లక్ష్మీవేంకటేశుండు క
ల్యారంభాంతకుఁ డింటివేల్పు, గిరిజాబ్రహ్మేశ్వరుం డీ కథా
ధారుం డెంతయుఁ గుందు నా దయిన హృత్కంజాతముం బేర్మి వి
స్తారానందము నొందఁ జేసి ననుఁ గాంచం జేయుఁగా మోక్షముఁగా.

అని వ్రాసికొన్నందున భక్తిభావమున ముక్తిని గోరి యీ పురాణము వ్రాసినట్టు కనుపట్టు. ఈ వాంఛ గల్గుట మిగుల శ్లాఘ్యము.

......................పాపవ్రాతదూరంబు, శాం
భవసంబంధము నీ ప్రబంధమును జల్పం బూను వాఁడం బురా
భవదుర్వారతరాఘవారణముగా బ్రహ్మేశ్వరాఖ్యానముఁగా.

అనియు వ్రాసియుండుటంబట్టియు నీ పురాణమూలమునఁ బరమేశ్వరు నారాధించి పురాకృతదుష్కృతము లున్న వానిని భస్మముచేయ వలయు నని ప్రయత్నించినట్లు స్పష్టము. ఇట్టి యూహాలు సత్కృతులకే కలుగు ననుట నిర్వివాదాంశము.

"వ్రాసితి నెన్నియో కృతులు వ్రాయఁగ నుంటి నిఁ కెన్నియో దయా
భాసురరామచంద్రసదపారకృపాపరతంత్రసత్కవి
త్వాసమధోరణీవిభవ మందముఁ జందము నొందునట్లు."

అని యుండుటం బట్టి వీరి ప్రయత్న మెట్టిదో స్పష్ట మగును. ఇట్టి మంచి యభిప్రాయము గల మాన్యులకు స్వప్నమున బ్రహ్మేశ్వరస్వామి ప్రత్యక్షమై యీ పురాణము తెనిఁగింపు మని పురికొలుపక పోవుట యచ్చెరువు గల్గింపక మానదు. ఈ విషయమున నా కించుక సంశయము కలదు. స్వప్నమునఁ దోఁచినను బయలుపడిన రా దను భావ మాని యుందురా ? లేక పరమేశ్వరుఁడు ప్రత్యక్షమే కా లేదా. ఈ సంశయ మెట్లునివర్తించునో తెలియదు. (3)

ఈ వేంకటస్వామిగుప్తగారి కవిత్వము మిగుల సొంపుగా నున్నది. పదములు కుదురక నిఘంటువులఁ ద్రిప్పిన ట్లగపడదు. భావము స్పష్టముగాఁ దోఁచుచుండును. కాని వెదక వలసిన యవసరము లేదు. దీర్ఘసమాసములయందు వీరికి మిగుల మక్కువ గల దని యీ పురాణమే తెల్పుచున్నది. కథ లన్నియు భక్తిరసప్రధానములు. హృదయంగమములు. కావున నీ పురాణము సర్వజనులకుఁ బఠింపఁ దగినది. ఇట్టి యుత్తమపురాణమును రచించి యిక్కవితల్లజుఁడు ధన్యుఁ డయ్యెను. ఇంక నిట్టి యుత్తమపురాణముల రచించి తెలుఁగుదేశవిఖ్యాతిని బెంపొందఁ జేయుఁగాక. రాయలసీమ వీరిమూలమున విశేషించి విఖ్యాతిని గాంచుఁ గాక. భగవంతుఁడు వీరి కాయురారోగ్యములు ప్రసాదించి కాపాడుచుండుఁగాక. ఈ పురాణమునుగూర్చి వ్రాయఁదగిన విశేషము లనేకము లున్నను గ్రంథవిస్తరభయమున విరమించుచు నీ ప్రబంధకర్తలను సత్కవు లాశీర్వదించి యీ గ్రంథము నెల్లయెడల వ్యాపింపఁ జేయుదురు గాక యని వారక కోరుచున్నాఁడను.

ఇట్లు విన్నవించు సుజనవిధేయుఁడు,

జనమంచి శేషాద్రి శర్మ.

శ్రీ. శ్రీ. శ్రీ.

బ్ర॥ శర్మగారి పీఠికలోని విషయములలో గొన్నింటి కీష ద్వివరణము.

(1) శ్రీశైలమునకు నాలుగు ద్వారములు.

పూర్వద్వారము—త్రిపురాంతకము—కర్నూలుజిల్లా మార్కాపురము తాలూకాలో నున్నది. దక్షిణద్వారము—సిద్ధవటము కడపజి. పశ్చిమద్వారము ఆలంపురి, నైజాంఇలాకా—కర్నూలునకు దగ్గఱ. ఉత్తరద్వారము—ఉమామహేశ్వరము—నైజాంఇలాకా—అచ్చెమ్మపేటకు సమీపము.

(2) బ్ర॥ శర్మగారికి మూలము పంప వీల్గా లేదు. దానిని నాకుఁ గొన్ని సంII లు ముందుగా నొసంగియుండిన మిత్రములు కోరినందున ఆపుస్తకము వారి కప్పటికే పంపఁబడియుండెను. నేను కోరినను అయ్యది మరల నెందుకో నాకడకు పంపఁబడ లేదు. ఈ కారణమున "పెంపులో కుంచింపులో యున్నను విషయములుమాత్రము మూలము ననుసరించియే వ్రాసితి"నని నే నీ మనవి చేసికొనుచున్నాను. మ॥ ప్రతాపరెడ్డిగారి యభిప్రాయమును అదియే.

(3) ఏతద్గ్రంథరచనకారణము నా కెట్టిదేనియు స్వప్నము గల్గుట గాదు. ఆ తీర్థరాజంబున నాకేర్పడిన మక్కువంజేసియే యీ స్థలపురాణమును వ్రాసితిని.

దో. వేం. గు॥

శ్రీ.

గ్రంథకర్తకు మిత్రములును, ప్రకృతముదక్కన్ హాయిదరాబాదులో న్యాయవాదులును, అభిజ్ఞులును, దేశభాషాభిమానులును, చరిత్రాంశపరిశోధకులును అయిన మ॥ సురవరము. ప్రతాపరెడ్డి. బి. యె. బి. యల్ గారు దయచేసిన చరిత్రాంశయుక్తమయిన

పీఠిక (2)

శ్రీ బ్రహ్మేశ్వరపురాణమును సంస్కృతమునుండి యాంధ్రములోనికిఁ బరివర్తనము చేయు నదృష్టము శ్రీ దోమా. వేంకటస్వామిగుప్తగారి కబ్బినది.

ఈ పురాణము అలంపూరునకు సంబంధించినది. అలంపూరు రాయచూరుజిల్లా లోనిది. ఈయలంపూరు ననేక నామములతో వ్యవహరించి యున్నారు. కాని శాసనములందు మాత్రము "హతంపురము"నియే పేర్కొనఁబడినది. ఈ క్షేత్ర మాహాత్మ్యమును గురించి యస్మన్మిత్రు లగు శ్రీ వేంకటస్వామిగుప్తగా రాంధ్రీకరించిన గ్రంథమునుండి పాఠకలోకము గుర్తెఱుఁగఁ గలదు.

సాధారణముగా నార్యావర్తమందలి యనేక పుణ్యక్షేత్రములకు నేదో యొక మాహాత్మ్యము భక్తుల దృష్టిలోఁ గల దనుట నిర్వివాదాంశము. అది సహజము. కాని యిన్ని క్షేత్రములవలెఁ గాక యీ యలంపురీక్షేత్రము ప్రాచీనవైభముఁ బట్టియు, క్షేత్రదేవాలయశిల్పసౌందర్యమును బట్టియుఁ, బూర్వరాజుల శ్రద్ధావిశేషమును బట్టియు, నెక్కుడు గౌరవస్థానమున కర్హత పొందినట్టిది. ఈ స్థలపురాణము స్కందపురాణాంతర్గత మని వ్రాయఁబడినను గ్రంథమందలి యొకటి రెండు మాటలను బట్టి యీ మాహాత్మ్య మిటీవల నెవ్వరో యొక భక్తునిచే వ్రాయఁబడినట్లు కనఁబడుచున్నది.

ఈ పురాణములో "ఎల్లమ్మ" "జోగులమ్మ" యను దేవతలను జేర్చుటయే నాయీ యనుమానమునకుఁ గారణము. ఈ రెండును తెనుఁగు శబ్దములు. ఎల్లమ్మ రేణుకయే యని పురాణమందుఁ బేర్కొనఁబడినది. ఈ యెల్లమ్మ దేవత యైన నాటినుండి యీస్థలము ఎల్లమ్మపురమని వ్యవహరింపఁబడి దాని యపభ్రంశముగాఁ దర్వాత అలంపురమని యయ్యెనో యేమో ! ఈ ఎల్లమ్మనే సంస్కృతమున "హేమలా" దేవినిగాఁ జేసియుందురు. "జోగుళ"యను పదమును దెనుగుపదమే. ఈ జోగుళాంబ జోగులైన జైనభిక్షుకుల దేవతయై తర్వాత హిందూదేవత యై యుండును. జోగిణి యను నొక దేవత యుండినట్లు నాచనసోముఁడు "జోగిణీ గొసరి బైనుకవెట్టి"యని వర్ణించినాఁడు.

ఏది యెట్లున్నను నీ క్షేత్రము శైవక్షేత్రములలోఁ బ్రధాన మైనది. ఇక ఈస్థలమందలి దేవాలయము లెప్పుడు కట్టఁబడెనో, యీ క్షేత్ర మెప్పటి నుండి భక్తజనసంసేవ్యమయ్యెనో యను నంశములఁ జారిత్రకముగా విచారించు

టకుఁ బూర్వము స్థలపురాణ మేమి చెప్పునో విచారింతము. ఈ క్షేత్రమందలి దేవాలయములు ద్వాపరయుగాంతమందు రసాసిద్ధుఁ డను నొక మహానుభావు నిచే నిర్మింపఁబడినట్లు స్థలపురాణమం దున్నది. ఈ రసాసిద్ధుని కాలముననే "విలసత్" అను దుష్టరా జొకఁడు రసాసిద్ధునితోఁ బోరినందున రసాసిద్ధుఁడు శివసాయుజ్య మొందెననియు, దర్వాత విలసద్రాజు క్షేత్రము నంతయు నాశనము చేసెననియు నీపురాణము చెప్పుచున్నది. ఈ రాజు వివరము లేవియు మనకుఁ దెలియవు. ఈ క్షేత్రమందు రసాసిద్ధుని విగ్రహ మొకటి నేటికినిఁ గలదు.

పురాణమందలి రసాసిద్ధవిలసద్రాజయుద్ధమువలన మన మింత గ్రహింప వచ్చును. రసాసిద్ధుఁడు అను మహాపురుషుఁ డీక్షేత్రదేవాలయములఁ గట్టించి యుండవచ్చును. విలసత్తుఅను వాఁడో మఱి యెవ్వరో యొక్క హిందూమతే తరరా జీ క్షేత్రముపై విజయధ్వజ మెత్తి రసాసిద్ధుని యుద్ధమందుఁ జంపి దేవాలయముల ధ్వంసము చేసి యుండును. మొత్తముపై నీ క్షేత్రము జైము విజృంభణకాలములో ననగా క్రీస్తుశకారంభము నఱకే ప్రసిద్ధస్థలమై యభివృద్ధి నొందినట్టిది.

ఈ యలంపురిని శాసనములో "హతంపుర" మనియేల వ్యవహరించిరో స్థలపురాణమునుండి గాని స్థాపకులవలనఁ గాని యేమియు బోధ యగుట లేదు. బహుశః పై విలసత్తే యీపురిని "హతము" గావించిన దీనికీపేరు వచ్చెనో యేమో !

ఇంతవఱ కీ స్థలచరిత్రావిషయమై మన మూహాప్రపంచమందే సంచరించు చున్నాము. ఇఁక చరిత్రను గొంత లేవ నెత్తి విచారింతము. ఈ స్థలచరిత్రమును నిర్ణయించుట కష్టమైన పని. ఏల యన నిం దనేకశాసనములు భూమిలో విశేషభాగము పూడియున్నవి. ఇచ్చటి దేవాలయములందును నదీతీరమందును నితరస్థలములందును నుమారు ౨౦ వఱకు శాసనము లున్నవి. దృష్టిగోచరముగాని విఁకెన్ని యున్నవో యా బ్రహ్మేశ్వరునికే యెఱుక. ఒక శాసనము ఇటికేలపా డను గ్రామపుఁ బొలిమేరరాతిగాఁ బాతఁబడి యున్నది. అందుఁ గనఁబడు

భాగములోఁ బ్రోలరాజుపే రున్నది. బహుశ యతఁడు ఓరుగల్లురాజులలోని వాఁడేమొ! అనేకశాసనములు బట్టబయల వాతాతపముల పాలై మాసిపోవుట చేతను, నొకటి రెండు దేవాలయములు మసీదులుగా మార్పఁబడుటచే నందలి విగ్రహములతోఁబాటిగ శాసనములును మాయమై యుండుటచేతను, నీదేవాలయములు మారుమూలలం దుండి పథికులకుఁ బరిచితములు గానందునను, చరిత్రకారులెవ్వరును నీవైపునం తమ దృష్టిని బ్రసరింపఁ జేయనందునను నిచ్చటి చరిత్రము నిదమిత్థ మని నిర్ణయించుట కష్టము.

మన కిచ్చట లభించుశాసనములలో శ్రీకృష్ణదేవరాయలయొక్కయు, ఓరుగల్లురాజులయొక్కయు, చాళుక్యులయొక్కయు శాసనములు గలవు. నేను జూచినంతవట్టు త్రైలోక్యమల్లదేవర శాసనము కట్టకడపటిదిగాఁ దోఁచుచున్నది. ఇతఁడు క్రీ. శ. ౧౬-వ శతాబ్ది వాఁడు. శ్రీకృష్ణదేవరాయల దింతకన్న పూర్వశాసనము. ఈరెండును దానశాసనములు. ఇంతకన్నఁ బూర్వమది, "పేర్మాడిదేవమహారాజుల ప్రధాని అయిశంరాజుగారు" "కంచికామాక్షీ" గుడిదగ్గఱ శా. శ. ౧౨౪౧ లో వ్రాయించిన శాసనము. దీనికన్నను పూర్వమది శా. శ. ౧౨౨౧ లో వ్రాయించఁబడినది. ఈ రెండును దెనుఁగుశాసనములు. అన్నిఁటిలో నీ కడపటిదే ముఖ్యమైనదిగను గల్గి చదువ వీలుఁగలది. ఈ శాసనములో "హతంపుర"మనియు, "అలంపూరు" అనియు రెండుపేరులు కనఁబడుచున్నవి. ఇంతకుఁ బూర్వపు శాసనములో (౧౨౪౧ లో) "హతంపుర"మనియే యున్నది. ఇందుచే అలంపురమను పదము ౧౨౪౧ శా. శ. తర్వాతనే వాడుకలోనికి వచ్చిన దనియు, ఆ నాటినుండియే "ఎల్లమ్మ" దేవత ప్రాముఖ్యతఁ గన్న దనియు మూహింప వచ్చును.

తక్కిన శాసనములు విశేషముగాఁ జాళుక్యులవై యున్నవి. ఇం దొకటి చాళుక్యవిక్రమశక ౧౦ అనియు, ఒకటి చాళుక్యవిక్రమశక ౩౨ సర్వజిత్సంవత్సర ఉత్తరాయణసంక్రాంతి నాడు బాలబ్రహ్మేశ్వరునికి దాన మిచ్చిన దనియు, నిం కొకటి చాళుక్యశక ౩౪ అనియు నున్నవి. చాళుక్యవిక్రమశకము

శాలివాహనశకము ౯౫౮ నుండి ప్రారంభ మగుచున్నది. కావున పైమూడు శాసనములు, క్రీ. శ. ౧౧-వ శతాబ్దాంతమందలివి.

ఇంతకన్నఁ బూర్వశాసన మొకటి కలదు. ఇది మన చరిత్రకుఁ జాల ముఖ్యమైనది. ఇందు దేవాలయములకుఁ బ్రాకారబంధనము గావించిన విషయము గలదు. దీనిని గట్టించిన వారి విషయమై యట్లు చెప్పఁబడినది. "విజయాదిత్య సత్యాశ్రయ శ్రీపృథ్వీవల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర భట్టారక స్యాజ్ఞయా భట్టపదేశానాచార్య స్వామినా షట్త్రింశదుత్తరషట్ఛతే శకవర్షే వర్తమాన విజయరాజ్యసంవత్సరే ష్వష్టాదశవర్తమానే వైశాఖే శుక్లత్రయోదశ్యా మిదం ప్రాకారబంధం కృతమితి". ఈ శాసనమువలన విజయాదిత్యుని యాచార్యుఁడైన యీశానాచార్యులచే నీ ప్రాకారము శా. శ. ౬౩౬ లో కట్టఁబడె నని తెలియవచ్చెడి.

ఇంతకన్నను బ్రాచీనశాసనములు కానవచ్చుచున్నవి. బ్రహ్మేశ్వరాలయ మంటమం దొక శాసనము సగము వ్రాడియున్నది. భాష కన్నడము. అందీ యంశములున్నవి. "భువనైకమల్ల దేవ......శకవర్షంబులు ౪౪౬......నళ సంవత్సర వైశాఖ శు 3 ఆదివారము." పాపనాశనములోని శివాలయములో ౪౪3 శక సంవత్సరముల నాటి శాసనమొకటి యున్నది. ఇంతకును బ్రాచీనమైన దొకటి కనఁబడుచున్నది. ఉత్తరదిశయందలి కంచికామాక్షిగుడిముం దొక శాసన మున్నది. అందు ౧౦౦ సంఖ్య యున్నది. తక్కిన భాగము బోధ్యము కాదు. బహుశః శకసంవత్సరమై యుండును. ఇంతకన్న పూర్వశాసనము లుండు నేమో కాని మనకుఁ దెలియవు. ఇట్లు నా యెఱిఁగిన వట్టు ౧౦౦ నుండి ౧౫౦౦ శా॰ శ. వఱకు శాసనము లున్నవి. వీని యన్నింటిలో నెప్పటను దేవాలయము నిర్మించిన జాడలు కనఁబడవు. కావున క్రీస్తుశకారంభమునకుఁ బూర్వమే యీ దేవస్థానము నిర్మింపఁబడె నన్నఁ దప్పు కా నేరదు. నట్లు చూచిన నేడు మొదలు సూచించినట్లు నీ దేవాలయములు జైనమతవ్యాపక ప్రారంభదశలో నిర్మింపఁబడియుండును.

ఇక నలంపురీదేవాలయముల శిల్పవిషయము నించుక విచారింతము. ఈ శిల్పములఁ బట్టియు నీ దేవాలయప్రాచీనతను నిర్ణయింప వచ్చును. ఈ దేవాలయములు విశేషభాగము ఱాతికట్టడములు. వీని నిర్మాణమున కుపయోగించిన శిలలు ఎఱ్ఱనివియు, నినుకఱాలును నై యున్నవి. ఈ దేవాలయముల శిఖరములుత్తరహిందూస్థానశిల్పములకుఁ బోలినవే కాని ద్రావిడశిల్పముల కే మాత్రసంబంధమును గలవి కావు. ఇవి జైనబౌద్ధశిల్పములో యేమో యని యనుమానము కలుగుచున్నది. ఒక కాలమం దీ ప్రాంతములందు జైనబౌద్ధమతవ్యాప్తి విశేషముగా నుంకెను. నిజామురాష్ట్రములో ననేకప్రాంతములం దిప్పటికిని జైనబౌద్ధ చిహ్నము లగపడుచున్నవి. నిజాములోని మెదకు జిల్లాలోఁ జేరిన జోగిపేటయం దిప్పటికిని జైనులు కలరు. అచ్చట జైనవిగ్రహములు వందలకొలఁది కలవు. జోగిపేట యను పదములోని "జోగి" యను పదము గమనింపఁ దగినది. అలంపూరిలోని "జోగళ" యను పదమునకు సరిపోలుచున్నది. గద్వాల సంస్థానమందలి "పూడూరు" అను గ్రామములో నత్యంతసుందరములగు జైనబౌద్ధవిగ్రహములు కలవు. (ఈ పూడూరు అలంపూరునకు ౨౫ మైళ్ల దూరములో నున్నది) కావున అలంపూరిలోను జైన బౌద్ధవ్యాప్తి యుండె నని యనుమానించుటలో నేమియు విపరీతము లేదు.

అలంపురీ నవబ్రహ్మదేవాలయములలో నొక దేవాలయము ముందట నుమారు ౮ అడుగులయెత్తుగల లింగ మొకటికలదు. దాని మధ్యభాగమం దొక నగ్న విగ్రహము కలదు. అది వీరభద్రుని దై యుండును. (వీరభద్రుఁడు మొదలు జైనదేవుఁ డై యుండును. వీరభద్రపదములోని "వీర" "మహావీర" పదముతో సరిపోవుటయు, మహావీరవిగ్రహ మెటులో యటులే వీరభద్రవిగ్రహము సదా నగ్నముగా నుండుటయు నీ యూహకు కారణములు). ఈ లింగ విగ్రహములు గుడిమల్లము (గుంటూరుజిల్లా)లో నిటీవల గుర్తింపఁబడిన శివలింగముతోఁ బూర్తిగా సరిపోలుచున్నవి. ఆ గుడిమల్లవిగ్రహమును గుఱించి ఆనంద కుమారస్వామిగారు (Introduction to Indian Architecture) అను

గ్రంథములో నిట్లు వ్రాసినారు. "ఒక కాలమందు హిందూస్థానమందు పురుషచిహ్న (Phallus) పూజ జరుగుచుండెను. ఈ లింగము తర్వాతికాలములో శివునియొక్క "అవ్యక్తచిహ్నము"గా నేర్పడెను. గోపీనాథరావు గుడిమల్లములోఁ గనిపట్టిన లింగము ౫ అడుగుల యెత్తైనది. దీనిలో నొక (నగ్నమైన) యనార్య విగ్రహమున్నది.......ఇది బహుశః క్రీ. పూ ౨ వ శతాబ్దముదో ప్రథమశతాబ్దముదో కానచ్చును."

గుడిమల్లలింగమునకు, ఆలంపూరి లింగమునకు భేదము విశేషముగాఁ గాన రాదు. అందుచే ఆలంపూరి లింగముపై దానికి సమానకాలముదై యుండును. ఆలంపూరి విగ్రహములు చాల సుందర మైనవి. సాధారణముగా నాయా దేశములందలి దేవవిగ్రహము లాయా దేశముల యాకారములఁ బట్టి యుండును. వరాహమిహిరుఁడు తన బృహత్సంహితయం దిట్లు వ్రాసినాఁడు. "దేశరూపభూషణవేషాలంకారమూర్తిభిః కార్యా ప్రతిమా లక్షణయుక్తా సన్నిహితా వృద్ధిదా భవతి" ఈ నియమముఁ బట్టి చూచినను నిచ్చటి విగ్రహములు ద్రావిడదేశవిగ్రహములవలెఁ గాన రావు.

ఇట్టి యపూర్వశిల్పరామణీయకము మహమ్మదీయరాజ్యాక్రమణకాలములో బహువిధముల నాశనముచేయఁ బడినట్లు నిదర్శనము లున్నవి. నవబ్రహ్మదేవాలయములలో నొకటి పూర్తిగా మసీదుగాఁ జేయఁబడినది. ఆ దేవాలయ గోపుర మెగిరిపోయినది. దేవళముచుట్టు నుండిన (ఆక్షేపణీయములు గాన) విగ్రహములన్నియుఁ జెక్కివేయఁ బడినవి. ఈజాడ లన్నియుఁ జూచువారికిఁ గనఁబడుచున్నను ౧౯౨౭ సం॥పు నిజాంరాష్ట్రపు ఆర్ష శాఖానివేదికలు తెలిసియో తెలియకయో యట్లు వ్రాసినారు. "దేవాలయసమీపమున నొక మసీదున్నది." విమర్శ అనవసరము. ఇదే నివేదికలో నింకొక పొరపాటు కలదు. "నవబ్రహ్మదేవాలయముల కట్టబడిన నొకగోరీకలదు. షా అలీ అను నొక ఫకీరు కంచికామాక్షిని మోహించ నామెకు నతనికి యుద్ధము జరిగెను......కామాక్షీదేవి ఫకీరుతల నరికెను. ఫకీరుతలయే యిచ్చటిఁ గోరీలో నున్నది." కాని యీకథ

సరియైనదిగాఁ దోచదు. ఫకీరేమి, కామాక్షీవిగ్రహముతోఁ బోరాడు టేమి. అలంపూరుప్రదేశమందలి జనులు నేటికిని నొక గాథ యిట్లు చెప్పుదురు. "ఒక బ్రాహ్మణు డచ్చట సన్యసించి ముసల్మానుల భోజనముగూడ నంగీకరించు చుండెను. అందుచే హిందువు లతని దూషించిరి. అవసానకాలమం దతని మాహాత్మ్యములు కొన్ని చూచి యతని సమ్మతిచే హిందువు లతని కా దేవాలయ మందు సమాధి చేయ మొదలిడిరి. ముసల్మాను లతనిని తమ వాఁడని వాదించి నుదకు వాదమున కుపబలముగా నతని తలను గోసికొనిరి. అంత హిందువులు శవమును వదలిరి. తర్వాత ముసల్మాను లతని నచ్చటనే పాతి పెట్టి అతనికి షా అలీ నూతననామకరణము చేసి యిప్పు డేఁటేట ఉరుసు చేయుచున్నారు." ఇక్కడదియే నిక్క ముండ నోపు.

నాకుఁ దోచినట్లు ఆలంపురీదేవాలయచరిత్రము నివేదించికొనినాఁడను. ఆరంభమునుండి నేటివఱకును వీని సంబంధమగు విషయముల వ్రాసినాఁడను. ఇట్లు చూచిన నీ యలంపురీదేవాలయములు కనిష్ఠము క్రీస్తునకుఁ బూర్వము ౨౦౦ సంవత్సరముల నాఁడు ప్రారంభమై జైనశైవమతసంఘర్షణమునకు లోనై క్రీ. శ. ౭-౮ శతాబ్దమందు ప్రాకారనిర్మాణమై తర్వాత చాళుక్యాంధ్ర రాజుల భక్త్యాదరయుతమై, క్రీ. శ. ద్వాదశపంచదశాబ్దముల మధ్య వీరశైవ మతస్థుల దృష్టిలో నష్టాదశతీర్థరాజములలో గణనీయమై పంచదశాబ్దానంతరము మహమ్మదీయకల్లోలములకు లోనై నానాటి కీపవిత్రక్షేత్రము క్షీణదశ నొందుచువచ్చిన సంగతి పాఠకులు నేను పై నుదహరించిన యంశములనుండి గ్రహించి యుందురు.

వీరశైవమతము హిందూమతములో నొక ముఖ్యశాఖ. వీరశైవులు హిందూమతములో నొక నూతన తేజమును గల్గించిన వారు. హిందూమతము బలహీనమై నానాదురాచారములకు లోనై క్షీణదశనొందుచుండిన కాలములో వీరశైవము విజృంభించి నూతనశక్తిని నావేశింపఁ జేసినట్టిది. సంఘసంస్కార మును బ్రచండముగాఁ జేసినట్టిది. హిందువులలోని మెతకతనమును హ్రస్వదృష్టిని

విభేదములను బరస్పరద్వేషబుద్ధులను బోనడంచి సర్వవ్యాపకమై జాతిభేదములను బాటింపక సర్వజనాదరణీయమై యొప్పినట్టిదీ వీరశైవము. ఈయలంపురీప్రాంతము లన్నియు నుమారు ౧౦౦౦ సం॥ల క్రిందట వీరశైవవ్యాప్తికి నాటపట్టులై యుండినట్టివి. బసవేశ్వరుఁడును బండితారాధ్యులును నీప్రాంతములందు సంచారము చేసినవారు. చెన్నబసవేశ్వరుఁ డీప్రాంతములందే నివసించిన వాఁడు. సంగమేశ్వరము అలంపురికి ౫-౬ మైళ్ల దూరమున నున్నది. ఇచ్చటనే చెన్నబసవేశ్వరుఁ డుండినట్లు శైవపురాణములు తెలుపుచున్నవి. సాధారణముగాఁ బ్రాచీనమందుఁ బురాణములు సంస్కృతమం దుండెడివి. కాని వీరశైవులవలన నాంధ్రవాఙ్మయము వృద్ధినొందినది. బసవపురాణము పండితారాధ్యచరిత్ర, చెన్నబసవపురాణము మున్నగు నుత్కృష్టగ్రంథము లాంధ్రవాఙ్మయమందుఁ బ్రథమస్థానము వహించినవై యున్నవి. అలంపురీమాహాత్మ్యము సంస్కృతమం దింతవర కెందును బ్రచురింపఁబడలేదు. శ్రీయుతదోమా వేంకటస్వామిగుప్తగారొక వ్రాతప్రతిని సంపాదించికొని దాని నాంధ్రీకరించి దానికి "బ్రహ్మేశ్వర పురాణ"మని నామ మిడినారు. మూలగ్రంథమందు అలంపురీమాహాత్మ్య మనియు, శ్రీశైలపశ్చిమద్వారమాహాత్మ్య మనియుఁ బేర్కొని యున్నారు. అలంపురీదేవస్థానములలో బాలబ్రహ్మేశ్వరదేవాలయప్రఖ్యాతి వహించినట్టిది. అందుచే మన కవిగారీ నూతననామకరణము చేసియుందురు. ఏది యెట్లున్నను నేను మూలమును, వీరు వ్రాసిన యాంధ్రమును సరిపోల్చి చూచినాఁడను. మూలగ్రంథములో నుండు విషయములఁ గ్రమపద్ధతిపై తమ ప్రబంధమందు బాగుగాఁ బరివర్తనము చేసియున్నారు. అచ్చటచ్చట వర్ణనాంశములందుఁ గొంత పెంచి తమభావనావైశద్యమును బ్రకటించి యున్నారు. అయిదవ యాశ్వాసములో విలసద్రాజుకథ యున్నది. అది మూలమందుఁ జాల కొలఁదిగా నున్నను దానిని వీరు విపులముగా నౌచిత్యభంగము గానట్లుగాఁ బెంచి శైలిమాధుర్యముచేత నేమి, వర్ణనావిషమముచేత నేమి, మనోహరతను సమకూర్చినారు. ఈ కథలోని రాజును, జింకయు నలంపూరులో స్తంభములపైఁ జిత్రింపఁబడినవి.

శ్రీయుత వేంకటస్వామిగుప్తగారి యీగ్రంథమందలి శైలిరమ్యముగను, బటుత్వముతోఁ గూడినదిగను, నున్నవి. తెనుఁగుపదములకన్న సంస్కృతపదములే యుంచుక హెచ్చుగాఁ బ్రయోగింపఁ బడినవని తలఁచుచున్నాను. ఇందలి శైలి పురాణరీతిగా నున్నది. అనగాఁ బ్రాచీనులు పురాణముల వ్రాయుటకేవిధమున శైలి నుపయోగించిరో యదే విధమున మన కవిగారును సులభసాధ్య మగు రీతిని విసిగింపని వర్ణనలతోఁగూర్చి కబ్బము నల్లినారు. ఈగ్రంథము వలన నాంధ్రలోకమునకు ముఖ్యముగా శైవులకును, చారిత్రిక పరిశోధకులకును, భక్తులకును జాల నుపయోగముగా నుండఁ గలదు. శ్రీదోమా వేంకటస్వామిగుప్త గారు సుప్రసిద్ధులు, అనేకసభలందుఁ దమపాండితీప్రకర్షము జాటిన వారు. శతావధానులు. సహజపాండితీ విరాజమానులు. ఈ యాంధ్రీకరణమువలన నాంధ్రులు చాల లాభముపొందఁ గలరనుటలో సందేహము లేదు. ఆంధ్రులు వీరిని సదా యిట్టి యుద్గ్రంథములను బ్రకటించి భాషాసేవఁ జేయుటకై ప్రోత్సహింతురు గాక.

Reddy Hostel
2nd August, 1931
Hyderabad Dt.

సురవరము. ప్రతాపరెడ్డి.

పీఠికారచయితలయెడఁ గృతజ్ఞత.

(1) బ్ర॥ కావ్యస్మృతితీర్థాభినవాంధ్రవాల్మీకివ్యాస—జనమంచి. శేషాద్రిశర్మగారు, పండితులు, మునిసిపల్ హైస్కూలు, కడప.

(2) సురవరము. ప్రతాపరెడ్డిగారు, బి. యె. బి. యల్. హైకోర్టువకీలు, హాయిదరాబాదు, దక్కన్.

మ. కరముం బ్రహ్మమహేశదివ్యకథ వీఁకం జేత నైనంత నే । ను రచింపం దగినట్టి
యీ కృతికి సన్నుత్యాదృతిం బీఠికల్ । పరమోదారత వ్రాసి యిచ్చిన సుధీ
వంద్యుండు శేషాద్రివి । ద్వరుఁడున్, మేటి ప్రతాపరెడ్డియును వంద్యుల్ శ్రీయుతుల్
మిక్కిలిన్. దో. వేం. గు.

శ్రీరామచంద్రాయనమః.

కృతజ్ఞత

నైజాం ఇలాకా కొడంగల్లువాస్తవ్యులును, శ్రీమంతులును, విద్యారసికులును, అయిన కీ॥ శే॥ కోట్రికె. పుల్లయ్యసెట్టిగారు కొన్నిసంవత్సరముల క్రింద సికింద్రాబాదులో నాకు నవ్యాజముగా దరిసెనం బొసంగి యత్యంతాదృతితో మాటలాడిరి. వారు స్వయము కవీశ్వరులును, గయోపాఖ్యానము మనోరంజన జావళ్లు మొ॥ గ్రంథముల రచించిన వారును, కనుక నాపైఁ బేర్మిఁ జెంది, నా పొత్తములలో నొకదానిని గృతి గైకొందు మని యుండిరి. కతిపయవర్షంబులకు ప్రమోద సం॥ ఫాల్గుణ బ ౧౦ తిథిని వారు దివంగతు లయిరి. అంతవఱకుఁ గృతిగ్రహణవిషయమై మాకుఁ గొన్నిజాబులు జరగి యాప్రస్తావన యాఁగి యుండెను. వారి స్వర్గమనానంతరము వారికొమరులు శ్రీ భిక్షయ్యసెట్టిగారు పరిపూర్ణమనస్సుతో నన్నుఁ దమ యూరు పిల్పించి, తమ తండ్రిగారి మనంబు ననుసరించి నాపొత్తంబులలో నొకటియు, శ్రీ స్కాందపురాణాంతర్గత శ్రీశైల ఖండభాగాంధ్రీకరణంబును, పుణ్యక్షేత్రరత్నంబును దక్షిణకాశీ విఖ్యాతంబును నగు అలంపూరి స్థలపురాణమును, శివభక్తి విలసితంబును, అయిన శ్రీబ్రహ్మేశ్వర పురాణము (ఈపొత్తము) నచ్చువేయించుటకుఁ దగు ద్రవ్యసాహాయ్యము గావించిరి. తండ్రిగారిబాబతు జమపద్దయినదోఁ దయారయి, ఖర్చుపద్దయినదో నాకుఁ దెలియదు పొమ్మనిపలుకు వారు విశేషముగాఁ గల యీనాళ్లలో తండ్రిగారి మనంబు ననుసరించి ద్రవ్యావిరాళం బొసంగు శ్రీభిక్షయ్యసెట్టిగారు స్తవనీయులు. అందులో ఇత్యాది కవిత్వసత్కారము. అదియు, ఆంధ్రకవిత్వాభిమానమునకు శ్రీమంతులమనంబులకును ఆమడల దూరంబు పెరిగి పోవుచున్న నేటి నాళ్లలో జరుగుట యింకను పొగడఁ దగినదియ కదా? శ్రీ కోట్రికవారిని గూర్చి యీసందర్భమున నేను రచించిన పద్యంబులును, ఒకటిరెండు ప్రాస్తావిక పద్యంబులును, ఇందు పొందుపఱుపఁ బడుచున్నవి.

శ్రీరామచంద్రాయనమః.

శ్రీకొడంగల్లు కోట్రికెవంశమువారితో నాకుఁ గల్గిన స్నేహపరికారము.

శా. శ్రీమద్వేంకటశైలనాథపదరాజీవభ్రమద్భంభర। ప్రామాణ్యాత్ముఁడు, వైదుషీయుతకళాప్రారంభసంరంభుఁ, డు। ద్దామస్థైర్యుఁడు, కోట్రికాన్వయుఁడు, శ్రీఘనుండు, పుల్లాఖ్యుఁ డీ। క్ష్మామాన్యోరుజవంశరత్నము కొడంగల్పూర్నివాసుం డొగిన్. మ. ఒకట న్నేను సికింద్రబాద కవధానోద్యోగినై యేఁగి, యం। దకలంకాత్మకులైన మిత్రులవధానాదుల్ వొనర్పించి, మ। చ్చికఁ జూపన్ రహినుంటి, నప్డు మన సుశ్రీయుక్తుఁ డౌ పుల్లనా। మకుఁ డవ్యాజహృదంబున న్ననుఁ గనన్ మర్యాదమై వచ్చినన్. మ. రసికుల్ విష్ణుపదారవిందములఁగా రాజిల్లు వైశ్యాళి నీ। యసమానాత్మనివంటి వారలు కరం బస్మాద్బుధుల్ సంతసం। బునసిం జెందు కతంబులం చెలరితిన్; బూర్ణాదృతిన్నాకృతిన్। వెస నొక్కండుసంబు మదీయ మచ్చు సలుపం బ్రేమోక్తి నిచ్చెం దగన్. ఉ. పుల్లనునాముఁ, డాతఁడు ప్రఫుల్లమనస్కుఁడు, దైవభక్తుఁ, డ। త్యుల్లసితప్రకారకవనోల్బణవైఖరి గల్గు వాఁడు, తా। నెల్ల హితుల్ నుతింప గయి నూర్జితగాథ మనఃప్రమోదిజా। వళ్లు రచించె, సత్కృతులు భవ్యుఁడు తాదృశుఁడొప్పు టొప్పదే?? చ. అవుల సికింద్రబాద విడి, యాదటఁ జెన్నపురంబుఁ జేరినాఁ। డ; విశదరీతి నాతఁడు కడంకను జాబులు కొన్ని వ్రాసె నా। కెలమిని; నందు మత్కృతి వరింపఁ డతండు; మ తౌలఁ గొన్ని నాళ్లు వెసఁ జనం జనెం త్రిదశలోకము నాతఁడు పుల్లయాఖ్యుఁడున్. శా. ఆతం డమ్మెయి నుర్వి వీడఁ, దదుదారాత్మాత్మజుం డైన సం। పూతాత్ముం డగు భిక్షయార్యుఁడు పితృస్నూర్జన్మహాభక్తివిస్ఫీతి న్నన్నును "గోడుగల్" పిలిచి, నే వేసందుఁ బోవంగ, నా। నాతాత్పర్యమదీయసత్కృతుల విన్నాణంబుగాఁ గాంచియున్. మ. అం దస్మజ్జనకాంకితంబు, మహనీయశ్రీక్షమాభృత్కథా। నందశ్రీచరమాధ్యదికృద్ధను నొయ్యం

దెల్పు బ్రహ్మేశ్వరా । స్పందాఖ్యానము నచ్చు వేయుటకు శ్రీసాహాయ్యముం జేల్పెఁ బ్ర । స్నం దాంబూలమనోజ్ఞ పుష్పబహుమానం బెంతయుం డంబుగన్. ఉ. త్సా॥ శ్రీకొడంగలాఖ్యనగరిఁ జెలఁగి యొప్పు కోట్రిక। శ్రీకకులపు రత్నగరిమఁ జెందు పుల్లయాఖ్యుఁ డ । స్తోకకీర్తి నంది, యల్ల సుకృతవంశ మెప్పుడున్। వీఁక సకలశుభము లెసఁగ వెలయుఁ గాత మిక్కిలిన్. మత్తకోకిల. భిక్షుయార్యుఁడు పుల్లయార్యుని బిడ్డఁ, డాదిమభిక్షుకుం । డక్షయం బగు పేర్మిఁ గాంచి, యుదారసంపద లెప్పుడున్ । లక్షలెచ్చఁగ నిచ్చి ప్రోఁచు విలాస సౌఖ్యము లెచ్చఁగా । నీక్షణంబుల నింపు నింప మహీస్థలిన్ రహి సంచరన్. మ. తెలుఁగుం బల్కు వెలంది కాభరణమై దీపించి, నా కై తలో । సలి మే లందము గాంచి, యీ పనికిఁదాఁ బ్రారంభ మై, నా కిటుల్ । సలిపెన్ గోట్రిక భిక్షయాభిధుఁడు సన్మానంబు, వైశ్యాళిలో । పల నైజామున నిట్టిఁ డుండుట కడుం బా గంచుఁ దోఁచన్ రహిన్. ఉ. ఎందఱు లక్ష లాది గల యీశ్వరులుండిరి వైశ్యసత్కులం । బందు ? నయాచితంబుగనె, యత్నమఁటన్నది లేక, సత్కవిం । డెందముతోడఁ బిల్చియుఁ, గడిందిగ నుండిన శక్తిలోన, నీ। చందముగాఁగ సత్కృతిని జేస్పిన వా రసదే కదా? కసన్??

ఏతద్విషయానుమోదకులు—శ్రీగంతల. మల్లపగారును,
శ్రీవకీలు గౌళప్పగారును, కొడంగల్లు.

ఉ. గంతల మల్లపాఖ్యుఁడును, గౌళపనామకవావమూకుఁ, డ । త్యంతముఁదంబుతోడ సముదారము బ్రహ్మనుహేశ్వరామలో । దంతము నాలకించి, తిరమై తగు రక్తి ఘటించి, చౌల ను । స్వాంతము భిక్షయార్యునకుఁ బర్వఁగఁ జేసిరి; వారి కిం పగున్.

గ్రంథముయొక్క సంస్కృతమూలము నొసంగినవారు,
బ్ర॥ టి. కృష్ణశర్మగారు, అలంపూరు.

ఉత్పా. ఎలమిఁ బురోహితోత్తముఁడు, కృష్ణసుధీమణి. పాణ్యమన్వయం । డల-
ఘుఁ, డలంపురాలయుఁ దుదారముదంబున బ్రహ్మకోంకర । స్థలకథ కాంధ్ర మేఁ
జేలుపు చేందము వీనుల నాలకించి, య । ప్పాలుపున కొద్దమున్న యల మూలపుఁ
బుస్తక మిచ్చె నా కొగిన్.

శా. ఆ మూలమ్మనుగాంచి, యందుకు వచోవ్యాపారరీతిం గరం । బామూలా-
గ్రముఁ దొల్లి వ్రాసితిఁ; బయిన్ బద్యాకృతిన్ వ్రాయుకో । ర్కె మై డెంద
మునం దెసంగినఁ, గదున్ హృద్యానవద్యంబు శ్రీ । రామానూనకృపన్ లిఖింప
నెసగెన్ బ్రహ్మేశ్వరాఖ్యానమున్.

శ్రీరామచంద్రాయనమః

శ్రీ కోట్రిక. పుల్లయార్యావతంస వంశావళ్యభివర్ణనము

క. శ్రీకలితుఁడు పుల్లసమా । ఖ్యాకునకుం జెందినట్టి యన్వయరీతిన్ । శ్రీకల్యాణగుణాఢ్యుఁడు । కాకుత్థ్సు కృపన్ రచింపఁ గడఁగెద నిందున్. (1) గీ. అంబుజాసనోరువునుండి తనరించి । వర్ణజాతమందు త్తరవర్ణ్యత మని । ధనదగౌరవముం గాంచుచు నిల వైశ్య । కుల మెసఁగు, బుధసంతతి వెలయునందు. లఘుటీక:—ఉత్తర—మిక్కిలి మంచి, ఉత్తరదిక్కు ; ధనద—కుబేరుఁడు, ధన మిచ్చువాఁడు ; బుధసంతతి—పెద్దల సమూహము—బుధుఁడు వైశ్యగ్రహము. (2)
గీ. విధివలె విధిహితవివేకనిధులు తనరి । హరిఁ బలె నమితసత్కృపాకరులు వానరి । హరుని బోలె నఖిలపాపహరులు మెఱసి । సురవరుని లీల వైభవస్ఫూతురిలాలసి. (3) గీ. చంద్రచంద్రికాసాంద్రయశంబు మించి । బలిజలదకర్ణదాన ప్రభావ మెసఁగి । కోట్రికాన్వయ మను మేలి కొలము గలదు. (4) గీ. విబుధ మోదకరం బయి నెలసి, యర్థి । కోటి కిష్టార్థముల నిచ్చు కూర్మి నెంది । సకల లోకపరివ్యాప్తశాఖ లెసఁగి । కోట్రికకులం బొనరుఁ గల్పకుజమువోలె. (లఘుటీక:—విబుధ-పెద్దలు, దేవతలు; సకల-సమస్త, విద్యతోఁ గూడిన;) (5)
మ. వరశ్రీవత్సపవిత్రగోత్రులు, శుభాపస్తంబసత్సూత్రులు । ర్వరలో మింతురు కోట్రికాన్వయులు తేచన్ వెంకటేశాంఘ్రిశో । బరజాతద్వయ కర్ణికాంతరగళ

న్మారందధారా నిరం । తరసంతోషితబంధరాయితమనస్తాత్పర్యు, లార్యామనో । హరవందారువు, లార్యమిత్రములు, నార్యశ్రేణికా రత్నముల్. (6) శా. ఆసద్వంశసుధా సముద్రమున ముక్తానీకరీతిం గదుర్ । భాసిల్లం గల యోగ్యులొప్పి, రిల నా ఘక్కిల్ మహాకీర్తిరేఖా సంయుక్తులతోడం దత్కులనుశాఖాబృందమం దొందు విశ్వాసశ్రీనిధి భాగ్యపూర్ణభవిని బెంపందుర్, గోడం గల్పురిల్. (7) ఉ. అల్ల కొడంగలాఖ్యనగరాంబురుహాక్షికి నిండుం గోత్రికా । ప్రోల్లసితార్యవైశ్యఘనపుణ్యానువంశమునందుం బుట్టు పుణ్యుల్లలి నాడు నేడు దగి యొప్పిరి మేనం జెలంగునట్టి హా । రోల్లసనంబుతోడ యశఊర్మివినిర్జిత మౌక్తికంబులై. (8) గీ. పోలం గలశాబ్ధిం జంద్రుండు వొడమినట్లు । జగతిం బొందెడు వాం డను సద్యశమున । నల్ల గోవిందుం డే యన నలరు నాండు పొనరెం బెద్ద గోవిందుండు ముదము నిడుచు. ల. టీ. అఖిలలోకానందుం । డగు చంద్రుండు...నృసింహపురా.; గోవిందుండు-భూమిని బొందు వాండు). (9) మ. చిన గోవిందుండు, తత్సహోదరుండు, నాసిల్ రాఘవుల్ లక్ష్మణాం । డొసరంగాం బదునాలు గేండులె నుభక్త్యుల్లాస మొప్పంగం గొల్చెను, నే నెప్పుడు గొల్తు." నం చే నెడు సల్లీలల్ గదుర్ మించి, భూ । మిని నుశ్లోకము వొందం బొల్చెం గదు నెమ్మిన్ వాగ్విలాసప్రభన్. (లక్ష్మణుండు - ఆదిశేషుని యవతారము - లక్ష్మణుండు సోదరభక్తికిం బ్రసిద్ధి, ఆదిశే. వాగ్విలాసమునకుం బ్రసిద్ధి.) (10) శా. వీనుల్ విందుగం గీర్తి నెందు పెదగోవిందాఖ్యు పుత్రుల్ శుభ । శ్రీ నల్వాబెదు యోగ్యు, లెంతయును వాసిల్ వన్నెం గన్నారు ల । క్ష్మీనారాయణ లింగయార్యు; లిందక నెమ్మిన్ లింగయార్యాత్మజుల్ । వే నిం పుం గనినారు వేంకయయు గోవిందాఖ్యుం డుర్వీస్థలిన్. (11) శా. పుల్లాంబామణి వేంకయాఖ్యు సతి యై, భూమి న్నృసింహాఖ్యు, ధా । కొల్లాసాభిధ, లింగయార్యులం గనెన్ బుత్రత్రయిన్, భవ్యధీ । వేల్లద్ధైర్య పరాక్రమక్రమ జగద్విఖ్యాత నీరంధ్రసం । పల్లాస్యంబునం బొల్చు వారి; నరసిం హుండందు నందంబు గన్. (12) శా. గౌరాంబాపతి యై కనెన్ సుతుల రంగప్రీతి, నెల్లాఖ్యు, నిం।

పారఁగ రామయవేంకయాభిధుల, నుద్యత్పార్థ ధర్మాత్మజం । భీరత్వామలవిక్ర మాధుర్యుల; నటఁగన్ వే శేషమా శేషమా । వారీభన్యలు, సాయమాంబ, క్రమతన్ దద్భార్యలై మించేఁగన్. (కుంతీపుత్రు లగు ధర్మభీమార్జునుల గుణముల యొక్క-క్రమము) (13) శా. ఆ పుత్రత్రయిలో నిరామయ యశోవ్యాపారపా రీణుఁ, డం । బాపత్యంచిత భక్తియుక్తుఁడు, జనవ్రాతామితానందదుం । డేఁపా రంగను రామయాఖ్యుఁ డల సీతేద్ధశ్వాయుక్తాత్మ, శే । షాపారామల నామ ధేయ యగు భార్యం గూడి, యింపుం గనెన్. (14) ఉ. "భూమిని బోల్చ కామినులు భూమిని బోలెనె యోర్పునెంతో యు । ద్దామముగాఁగఁ బూన వలెఁ దద్దయు" నందుచు పెద్ద ; లింక, శ్రీ । రామయభార్య భూమిని నిరంతర ముం ధరియించు శేషస । న్నామము పెంపుఁ జేసి తదనంతవుఁ దాల్మి తెలం గు నం చెడిన్. (15) శా. ఆ రామాంబిక గర్భవార్ధిఁ దగి, పుల్లాఖ్యుండు, పుల్లా బ్జనే । త్రారూఢామలమాననుండు, కవితావ్యాహారనీహారధా । రారంగ న్మతి, దీనమానవపరిత్రాణైకచారిత్రకుం । డా రాకాశశిబింబసామ్యమునఁ బుత్రాకార మొందెం దరన్. (16) సీ. కొమరుఁడై కొమరుగాఁ గొమరుసామిని బోలెఁ బ్రముఖకళలతోడఁ బటిమఁ గాంచె । నవయౌవనం బందిన వయఃప్రసక్తి మార ప్రతిస్పర్ధి నుప్రభను జెందె । సాయమాంబాభిధ సతి నొంది సాయమ సాయమై సిరి యానుపాయ మొందె । కనియెఁ బుత్రకుని భిక్షయను, సంపదఁ దన కిచ్చిన శివు మతి నెసఁగఁ జేయ । గీ. దానధర్మపరోపకృత్యాదిరీతు । లం దయాచిత కృతకృత్యుఁడై చెలంగెఁ । గననవాసిక్యమంమను గాంచె నింపు । నెల్లర మేటి ; పుల్లయ్య కెవరుసాటి ?? (ల. టీ:—కొమరుఁడు బాలుఁడు; ప్రముఖ కళలు—ముఖ్యవిద్యలు అని పుల్లయ్యాపర్యాయము:—ప్రముఖ—హెచ్చగు ముఖములు, కళలతో - విద్యలును (వీనితోడను), పటిమన్ - బలమును" అని కుమారస్వామి పర్యాయము; మారప్రతిస్పర్థి—మన్మథునిగేరు—శంకరుఁడు.) సాయమ - పేరు, స+ఆయమ - లాభముతోఁగూడినది - సాహాయ్యము; శివుఁడు సంపద నిచ్చుట శాస్త్రసమ్మతము;) (17) మ. ధనముం గల్గియు గర్వ

మొందెడు, సదా ధర్మంబు వేదాంతసా । ధనమైఁ గాలము పుచ్చు, భవ్యకవి తాతాత్పర్య మేపార న।ర్జునన్రశ్రీకృష్ణవినాదయుక్, గయకథల సొంపొంపఁగా వ్రాసి, పిన్నని నాఁడే ప్రకటించె; సౌమ్యసముఁ డెన్నారల్ గదుర్, నాయికా । ఘనభావంబులు, జావిళీల్, రసికహృత్కంజాతసంతోషమిం । పొనరల్ వ్రాసియు, నచ్చు సల్పిన కవీంద్రోత్తంసుఁ, డే వేళ స । జ్జనవాక్యామృతపూరచారికలహంసం; బల్లపుల్లాఖ్యుఁ డో । ప్పెను హంసీఘనసారచంద్రశివసద్విఖ్యాతియుక్తప్రభల్. (18)

కందగర్భిత చంపకమాలావృత్తము

చ. ధర సిరి గల్గు వాఁడు, కవితాదరణాంచితమానసుండు, త । త్పరతి మెయిన్ సుధీజనులఁ దద్దయు సంతసపెట్టు భవ్యుఁడున్ । మురహరపాదపంకరుహమోదరమాధ్యుఁడు, పుల్లయాఖ్యదా।నరతుఁ డనన్, జగంబున ననారతమున్ నుజనస్తుతుం డగున్. (19) గర్భితకందము॥ సిరి గల్గు వాఁడు, కవితా। దరణాంచిత మానసుండు, తత్పరతి మెయిన్ । హరపాదపంకరుహమో । దరమాధ్యుఁడు పుల్లయాఖ్యదానరతుఁడనన్. సీ. శ్రీకొడంగల్లుపురీ నామకామరనగరిని దనరి చెన్నారినాఁడు । శేషమాంబాగర్భచిదనంతకలశాబ్ధి సిరి తోడుగా జనించెందినాఁడు । సకలదిశావకాశగపరిమళ పారిజాతప్రసవసద్యశఃప్రభుండు । విబుధరత్నపటలీవిస్ఫురదాశావితతపూరణామలమతియుతుండు. గీ. ఇటులఁ గల్పవృక్షం బన నెసఁగు నీతఁ; డయిన, సద్దానికన్న నె చ్చా నితఁ డన । నెవరి సూచన లేక రహించు సత్కృతి।వితతిని మేటి; పుల్లయ్య కెవరు సాటి?? (20) క॰ భిక్షయ యాతని కొమరుం । డక్షయముగ హరుని పేరు సందేల్ నిరతం।బక్షయముగ భిక్షువితతి । కక్షీణముదంబు నిచ్చు ననఁగా ననరిన్. (21) మ. పొరి నా భిక్షయ్య లక్ష్మమాఖ్యవిలసత్పుణ్యాఢ్యఁ బెండ్లాడి, యీ।ధరణిన్ సర్వసుఖంబు లందుచును, సంతానంబు సంతానభా।సురహృత్పద్మలఁ బుత్రులం గనె నుదంశుల్ రంగనాథు, న్నృసిం।హు రమామానితుఁ, జంద్రశేఖరుని

నంహోదూరు, నీ మాగురర్. (22) చ. ఇటు లల పుల్లయార్యుఁడు రహించుఁ గొడంగలు నామపత్పురిర్ । బటుతరవైభవుం డయి, యనారతమానసభక్తి పూజ్యవేం।కటనరుఁ డై, కవిత్వరసికత్వవదాన్యత లొప్పి, యెట్టి సం।కటములు లేక, కీర్తినువికాస మఖండముగాఁ దగుర్ భువిర్. (23) గీ. విత్త ముండెడు వారలు వెలయుచుండ్రు । విద్య యుండెడు వారు దీపించుచుండ్రు । కవిత యుండెడు వారలు గ్రాలుచుండ్రు । దానగుణముండు వారలు తనరుచుండ్రు । శ్రీయు, విద్యయుఁ, గవిత, దాతృత్వము, నొగి । మనుఁ గొడంగలు పురి మను మహితనుగుణి । యయిన కోట్రిక. పుల్లయోదారు నింట. (24)

పండితాభిప్రాయములు.

---

1. చెన్నపురి ముత్యాలపేఁట హైస్కూలులో ప్రధానాంధ్ర పండితులయిన, శ్రీమదాశుకవి శిఖామణి, పోశల వేంకట నరసింహరావు నాయుఁడుగారి యభిప్రాయము.

శ్రీగురవేనమః.

పంచరత్నములు.

శా. శ్రీమద్దివ్య పురాణరాజములలోఁ జెన్నొందు బ్రహ్మేశ్వరా । ఖ్యామాల్యం బగు చిద్ది లోకమున విఖ్యాతంబుగాఁ జేసె శ్రీ । రామబ్రహ్మము ప్రార్థనాదిగను బో రానట్టి చుట్టంబుగా । దోమా. వేంకటసామి గుప్తకవి యెంతో ప్రీతి నాంధ్రంబునర్. చ. ఇదియుఁ బురాణ మిందుఁ గల యిద్ధ చరిత్రము లింపుతో వినర్ । సదమలభక్తితోఁ జదువ సద్గతి గల్గు నటంచు నార్యులిం । పొదవఁగఁ దెల్పినారు ముద మొప్పఁగ దీనఁ గలట్టి సంగతుల్ । విదితము పుణ్యభాజ్య మయి విశ్రుతి కెక్కుట ధారుణీస్థలిర్. క. ఈ యుద్గ్రంథము నందఱుఁ । బాయక పఠియింపఁ దగు శుభంబు లొసఁగి ను । శ్రీయుతులం జేయుచుఁ మో । క్షాయత్తులు గా నొనర్చుఁ జదివిన వినినర్. ఉ. శైలియుఁ బాకముర్ రసము చక్కన దై కఠినంబు గాక లో । కాళికి బంధు వై చెలఁగఁగా

రచియించిన గ్రంథరాజమ్ముఁ । జాలఁ బరీక్ష నేసి బుధసంఘము పాత్యముగాఁగ సత్కళా। శాలల నుంపఁగాఁ దగుఁ బ్రశస్తకవీంద్రుని నుత్సహింపుచున్. గీ. ఆంధ్రలోకంబునకు నిట్టి యభినవ మగు। సత్పురాణంబుఁ దెనిఁగించి సంత రించె । నార్యవైశ్యుండు దోమాకులాబ్ధిపూర్ణ । చంద్రుఁ డైనట్టి వేంకటస్వామి గుప్త. గీ. ఆకవిశిఖామణి యను నట్టి బిరుదు । గల్లు పోకలాన్వయుఁడఁ, వేంకట నృసింహ । నామధేయుండఁ బంచరత్నములతోడ । నా యభిప్రాయమును గూర్చినాడ (నిందు.)

(2) బ్ర॥ కావ్యస్మృతితీర్థ......జనమంచి. శేషాద్రిశర్మగారు ఈ పాత్తమును గుఱించి తెల్పిన యభిప్రాయము.

కడప 20-9-1931.

ఆర్యా !......తమ గ్రంథము సర్వతోభద్రము—ఇట్లు, మిత్రము.

జ॥ శేషాద్రి శర్మ.

శ్రీ శ్రీ శ్రీ.

(3) అస్మద్గురువరేణ్యులయిన బ్ర॥ కింకవీంద్రఘటాపంచానన, బాల సరస్వతీ, బాలకళానిధి, విద్వత్కవి, శతావధానులు, చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిలు గారు తెల్పిన యభిప్రాయము:—

క్షేమము—కడియము. తూ. గో. డి.

12-9-1931.

ఆశీర్వచభనోయకుశలోపరి. నీపంపిన శ్రీశైలపశ్చిమద్వారమాహాత్మ్యము నకు సంబంధించిన పాత్తమును బ్రత్యక్షరమును చేదివినాను. తెలుఁగుపద్యములు నిర్దుష్టములు. వ్యాసశ్లోకములలోఁ గొన్నిఁట సందేహము కలదు. అది ముద్రణ ప్రయుక్తమో యేమో ? కలిసికొన్నప్పుడుఁ గాని చెప్పఁ జాలను.

వేం. శా. శతావధాని.

(4) సంస్కృతాంధ్రభాషలయందును, కవిత్వవైద్యజ్యోతిషములయందును కృతపరిశ్రము లయిన మిత్రములు బ్ర॥ చేబ్రోలు. చంద్రశేఖరశర్మగారి యభిప్రాయము.

మ. పదలాలిత్యము, నర్థగౌరవము, భావప్రౌఢి, శయ్యారసా । స్పద మర్యాద, లనర్గళాములనువేగాడంబరస్ఫూర్తి, శా।రదకారుణ్యముఁజేసి పెంపలర శ్రీబ్రహ్మేశ్వరాఖ్యాన, మ । య్యదిరా! వేంకటస్వామిగుప్తకవి! వ్రాయంగంటి వీ వెంతయుఁన్. ఉ. మంగలి రంగనిం గుఱిచి, మాంసము వండుటఁ గూర్చి, యింక, నీ । రంగు చెలంగు పాపము తెఱంగు లెసంగెడి బళ్లయందు వే।దాంగవినుత్యవై భవమహానటసత్కథనంబు వొల్చ భా । వంగమ మైన నీదు కృతి పాఠ్యము గా దని యేఁడు పల్కెడిన్?? మ. ఒకచే దెబ్బను రెండు పక్షులను నీ యుర్విం బడంజేయు బో । యను దీవైతివి, వేంకయాఖ్యసుకవీ! సాంబోల్లసత్సత్కథా।నకమున్ వ్రాసితి వీవునుం, బళిర లన్నా! యైహికాముష్మిక । ప్రకటామోదపరంపరల్ గనెదు మార్గం బిట్లు సంధిల్లఁగన్.

ఇట్లు, విధేయుఁడు

చేఁబ్రోలు. చంద్రశేఖరశర్మ.

(5) బ్రహ్మశ్రీ. కావ్యపురాణతీర్థ, విద్వాన్. జనమంచి. వేంకటసుబ్రహ్మణ్యశర్మ, పండితులుగారు. కడపనుండి పంపిన యభిప్రాయము:—

ఆర్యమహాశయా !

తమరు దయతోఁ బంపిన శ్రీబ్రహ్మేశ్వరపురాణమును సాదరంబుగఁ గైకొంటిని. కథ యంతయు సావధానముగఁ జదివితిని. పద్యము లన్నియుఁ గడుంగడు హృద్యములై యలరారుచున్నయవి. సంస్కృతమునందలి భావంబులు నుంతయేని లోపంబు నొందకయుండునట్లు కావింపఁబడిన మీ తెలుఁగుకైత యెంతయు సంతసంబు గొల్పుచున్నయది. కవిత్వమును గుఱించి శతావధానులగు తమకుఁ దెలుపుట చర్వితచర్వణ మగును. శైలి యనర్గళమై ఝరీవేగంబు

ననుకరించుచు సలలితగతి మనోహరంబై సరళమై యున్నదని చెప్పుటకేను సాహసించుచున్నవాఁడను. కవిమ్మయచ్చువఁ దీసిన స్వర్ణతంత్రీవిధంబున హెచ్చు తగ్గులు లేక స్నిగ్ధమయి పాఠకులకు హృద్యమై యొసఁగు తమ శైలి యత్యుత్తమము. అందంద దచ్చతెనుంగు నుడుల కూర్పును, గీర్వాణవాణీపదఘటితసమాసంబులును మృదుమధురంబులై కనంబడుచున్నవి. పాఠకులకు నందు మిక్కిలి యాస్తికులగు వారికిఁ బఠనంబున కుపయోగింప ననువగునట్లు సంస్కృతభాషయందలి స్తోత్రములును, వాని యర్థంబుఁ జక్కఁగ దెలియునట్లా వెంటనే వ్రాయఁబడియుండు తెలుఁగురచనయుఁ గొనియాడఁ దగినవి యైయున్నవి.

తెలుఁగుదేశమునం దందును రాయలసీమయందుఁ గడు వాసి గాంచిన "అలంపురీక్షేత్రమాహాత్మ్యము" నుగమముగఁ దెలుఁగువారికిఁ దెలిపిన తమకృషి యంతయుఁ బొగడఁ దగినది. ఈ కార్యము తెలుంగుసీమవారికే కాక రాయల సీమవారికి పన్నె పెట్టునదిగా నున్నయది. ఇట్లే తమ రీ రాయల సీమయం దున్న క్షేత్రపురాణములఁ దెలుఁగుఁ గావించి కీర్తి సముపార్జింతురు గాక యని కోరుచున్నాను.

ఈ గ్రంథము పాఠశాలలయందలి విద్యార్థులకుఁ బఠనీయముగాఁ గావించిన రాయలసీమయందలి పుణ్యక్షేత్రమహిమాదికము తెలుఁగుట యొక్కటియే గాక భాషాభివృద్ధియుఁ దప్పక కలుఁగఁగలదను నమ్మకము నా కెక్కుడు గాఁ గలదు. భక్తిజ్ఞానవైరాగ్యముల నొసంగఁ జాలు నీ పుస్తకమును భావిభాగ్యాభిలాషులగు బాలురు విద్యార్థిగణము పఠించిన నుభయలోకశర్మము నందఁగలరు.

భాషాభిమానులు తెలుఁగుబాసను బఠనీయగ్రంథములుగా నిర్ణయించు విద్యాశాఖాధికారులు నీ గ్రంథరాజమును బాఠ్యగ్రంథముగా ననుమతించి యీ కవితల్లజునిఁ బ్రోత్సహింతురని మఱిమఱి ప్రార్థించుచున్నాను.

తమ రిట్లు నిరంతరము భాషాసేవ గావించుచు నిరతిశయ యశంబు సంపాదించి తెలుంగుదేశమునకు నలంకారముఁ గావింప నాయురారోగ్యైశ్వ

ర్యంబుల శ్రీజోగులాంబా బ్రహ్మేశ్వరులు ప్రసాదింతురు గాక యని వేడు చున్నాఁడను —

కడప 20-9-1931 } పండితపాదసేవకుఁడు
జనమంచి. వేంకటసుబ్రహ్మణ్యశర్మ.

(6) చెన్నపురి. శ్రీపచ్చయప్పకళాశాలాంధ్రోపన్యాసకు లయిన బ్ర॥ విద్వాన్, గంటి. జోగిసోమయాజులు యం. ఏ., యల్. టి. గారి యభిప్రాయము:—

శ్రీ శతావధాని దోమా వేంకటస్వామిగుప్తగారిచే నాంధ్రీకరింపఁబడిన బ్రహ్మేశ్వరపురాణమును స్థాలీపులాకన్యాయముగాఁ జదివితిని.

కవిత్వము ధారావాహికముగా నిర్గళగతిఁ బ్రవహించుచున్నది. భాష యు సలక్షణమై గ్రామ్యప్రయోగదూరమై యొప్పుచున్న దనుటకు సంతస మగుచున్నది. ఈ గ్రంథమును రచించుటచే వారికిఁ గల యాస్తికబుద్ధియును నీశ్వరభక్తియుఁ దేటతెల్లము లగుచున్నవి. ఇట్టి సత్కవిత్వమును వ్రాయఁగల గుప్తగారు మిక్కిలియుఁ బ్రశంసార్హులు.

గంటి. జోగి. సోమయాజి.

శ్రీరామచంద్రాయనమః.

(7) శ్రీదత్తమండలకళాశాలాఽఽంధ్రపండితు లయిన బ్ర॥ ప్రయాగ. వేంకటరామశాస్త్రులుగారు శ్రీ గుప్తగారి యవధానమును గూర్చి యొసంగిన యభిప్రాయము:—

క. శ్రీమానినీమనోహరుఁ । డోముతఁ గామితము లొసఁగి, యురుగుణ ఖని, శ్రీ । దోమాన్వయమణి, వేంకట।స్వామిసుధీమణిని సారెసారెకుఁ గరుణన్.
చ. సదమలశేముషీవిభవసంస్తవనీయఁ డతండు, సత్కలా । విదులు, సుధుల్, బుధుల్, కవులు, వేపు రెలర్పఁగ, దత్తభూకలా । సదనమునం దుదారనిజచాతురి పెంపెసలారఁగా, సభా । సదు లహహా! బళీ!" యనఁగ సల్పె వధానము సద్విధాన

మున్. ఉ. శ్లిష్టపదాశువర్ణనము, చిత్రతరార్థవిమర్శముల్, సమా । శ్లిష్టపదార్థవృత్తికృతి, శేషితవర్ణసమీహితోక్తి, నిర్దిష్టపురాణగోష్ఠి, బహుదేశవిశేష వినోదగోష్ఠియుం । శ్లిష్టసమస్యపూర్తి యవలీల నొనర్చె నతం డతంద్రుడై. క. కలరవధాను లెల్లెడ నఖండలసత్ప్రతిభావిశారదుల్ । కలరు కవీంద్రులున్, సరసకావ్యకళాచణు లెందఱో యిలం । బొలుపుగ నాశుధార రసపూరితమౌ మృదుశైలి నీతనిం । బలెఁ గయిసేఁ బొనర్పఁ గల వారరు దంచుఁ దలంతు నెమ్మదిన్. క. సురుచిరపదలసితము, రస । భరితము, గంభీరభావభాసురమును, మా । ధురికలిత మితని కవితా । ఝురి కవుల నలర్చుఁ బొరిఁ బ్రసాదయుతంబై.

అనంతపురము.
రుధిరోద్గారి—మహాశివరాత్రి.

ప్రయాగ. వేంకటరామశాస్త్రి.
దత్తమండలకళాశాలాంధ్రపండితుఁడు

(8) మదరాసు క్రిస్టియన్ కాలేజి దేశభాషాధ్యాపకాధ్యక్షులును, చెన్నపురాంధ్ర విశ్వవిద్యాలయ సభాసభ్యులును, పుస్తకపరీక్షాధికారులును, అనేకగ్రంథకర్తలును, పరిశోధకులును, అయిన మ॥ తేకుమల్ల. రాజగోపాలరావు, బి. యె., యల్. టి., యం. ఆర్. ఏ. యస్., పి. ఎచ్. డి. గారి యభిప్రాయము:—
గీ. సరసకవితావితానవిస్తారుఁ, డార్య । సమ్మతుం డగు వేంకటస్వామిగుప్త । యమల దోమాన్వయాంభోధి కుముదబాంధ । వుఁడు రచించు బ్రహ్మేశ్వర పుణ్యకథను । జదివి, కాంచితి నెంతేని ముదము నిపుడు. (1) గీ. పండితాదరణీయమై, పాఠశాల । లందుఁ బాఠ్యమై యీ కృతి యలరుఁ గాక । దేవదేవుని కృపను నీ ధీవిశాలుఁ । డింకను రచించుఁ గాత మెన్నేనిఁ గృతుల. (2) గీ. పోతనార్యుని, నల భిట్టుమూర్తి, నల్ల । సాని పెద్దనామాత్యు, ధూర్జటి, సకలకళా సనాథు శ్రీనాథుఁ దలఁప వచ్చుఁ । బద్యధోరణి నిటఁ గొన్ని పట్టులందు. (3) క. తన నైజ మైన కవితా । భినివేశత నితఁడు నవ్యవిభవ మెలర్పం । గను శ్రీగిరి పడమటి వై । పునఁ గల ద్వారంపుఁ గథను బొనరిచె నిందున్.

తే. రాజగోపాలరావు.

(9) బ్రహ్మశ్రీ కన్నూలు శ్రీకొండ, శంకరశాస్త్రిలు గారు దయచేసిన యభిప్రాయములోని పద్యములు:—

ఉ. ఈ క్షితి మోక్షదంబు లనియెన్నిక కెక్కిన క్షేత్రరాజిలో । దక్షిణ కాశి తాఁ బరఁగుఁ; దన్మహిమంబుఁ బురాణపక్కికన్ । దక్షత మీఱఁ జేసి తలిఁ దండ్రుల కంకిత మిచ్చి, యా విరూ । పాక్షకటాక్షవీక్షణకుఁ బాత్రుఁడ వైతివి గాదె ? సత్కవీ!! గీ. వ్యాసుఁ డాదిమభాషను భాసురముగఁ । దెల్పియున్న పురాణంబుఁ దెనుఁగునందు । మార్చి, భూతలమునఁ గడు మాన్యతఁ గనఁ । జేసితివి; దోమ, వేంకటస్వామిగుప్త!! సీ. ఒక్కచో నొప్పగు నుపమాద్యలంకార వితతిచే వీనుల విం దొనర్చు । నొక చోట నీ కైత యుజ్జ్వలసంస్కృతపదసమాసంబులన్ భాసుర మగు । సరుదుగా నొక్కచో నాంధ్రపదంబుల సర్వజనాహ్లాద సరణి మించు । వాసిగా నాంధ్రగీర్వాణంబు లొక్కచో మణికనకంబుల మాడ్కిఁ గ్రాలు । గీ. పటిమముగ నొక్కచో ననుప్రాస మొప్పుఁ । గానఁ, బూర్వకవీంద్రుల కవితఁ బోలి । లలితగతి మించె దోమ కులాబ్ధిచంద్ర! వేంకటస్వామినుకవీంద్ర! వినయసాంద్ర!!

శ్రీ

(10) బి. యం. స్కూలు, పత్తికొండ 22-10-31.

అయ్యా ! మీరు పంపిన బ్రహ్మేశ్వరపురాణము నామూలాగ్రముగాఁ జదివితిని. శైలి సరళముగా నున్నది. ఆస్తికుల కిది ముఖ్యపఠనీయము. ఇంకను నిందలి రేణుకాదేవీ శీలవతీ రసాసిద్ధుల చరిత్రములు పాఠశాలాబాలురకుఁ బఠన యోగ్యములుగాఁ గూడ నున్నవి. విద్యాశాఖవారు దీని ననుమతించి, పాఠ్య గ్రంథముగా నుండఁ గల రని తలంచెదను.

టి. రామశర్మ,
తెలుఁగు పండితుఁడు.

శ్రీ

విషయసూచిక.

విషయములు. పుట.

ప్రథమాశ్వాసము:—

ప్రార్థనాదికము	1
షష్ఠ్యంతములు	5
శ్రీమదలంపురీమాహాత్మ్యమ్—మొదలయిన పారాయణార్థశ్లోకములు వానికిఁ దెల్గింపులు	6
కథాప్రారంభము—శ్రీకృష్ణానది	12
శ్రీతుంగభద్రానది	14
శివపురవైభవము	15
అలంపురి	17
శ్రీ బ్రహ్మేశ్వర క్షేత్రము	18
హోమకుండము, శ్రీ బ్రహ్మేశ్వరావిర్భావము	19
అష్టాదశతీర్థరాజములు, అంతర్గంగ	20
కటకమాసపుఁ దుంగభద్రానది, శ్రీమణికర్ణికాతీర్థము ...	21
అష్టాదశ తీర్థాదులు...	22
శ్రీహాటకేశ్వరుఁడు, శ్రీ మార్కండేయై కాద్రమేశ్వరులు, దేవద్రోణీ తీర్థము	23
ఆశ్వాసాంతపద్యములు	24

ద్వితీయాశ్వాసము:—

భూదేవి చరిత్రము (రేణుకాదేవి కథ)	26
నృపదర్శనము	27
రేణుకామనశ్చాంచల్యఫలము	29
యావనుపశ్లతులాభారము	31

రేణుకాశిక్ష 33
పరశురామవరప్రదానము - ఎల్లమ్మదేవత 34
భూదేవి 35
పాపనాశనతీర్థ మహాత్మ్యకథనము 37
శీలవతీ చరిత్రము, మైత్రేయమహాముని శీలవతికిఁ బాపనాశన తత్త్వము జెప్పుట 39
ఆశ్వాసాంతపద్యములు 42

తృతీయాశ్వాసము:—

తీర్థసేవన పద్ధతులు, శనివారము - పాపనాశనతీర్థము 44, ఆదివారము - కలకలేశ్వరతీ - 45, సోమవారము - సోమసిద్ధేశ్వరతీ - 46, బుధవారము - భుజంగేశ్వరతీ, గురువారము - బ్రహ్మనారాయణతీ - 44, శుక్రవారము - శుక్రేశ్వరతీ, శనివారము - పాపనాశనతీ - 48, అష్టాదశ తీర్థములు - వాని పేర్లు - వివరణములు ప్రారం. 49, ఆశ్వాసాంతపద్యములు 58.

చతుర్థాశ్వాసము:—

శ్రీమద్బ్రహ్మేశ్వరలింగము 60
నవబ్రహ్మలింగములు - జోగుళాంబిక 61
వీరభద్రుఁడు - ఇతర దైవతములు 62
శ్రీ లక్ష్మీనారసింహులు 63
తుంగభద్రా మాహాత్మ్యము 64
తీర్థమాహాత్మ్యము 66
దుర్గాదేవి 67
శ్రీ జోగులాంబ 68
శ్రీ బ్రహ్మేశ్వరతీర్థ మాహాత్మ్యము ఆశ్వాసాంతపద్యములు ... 69

పంచమాశ్వాసము:—

రసాసిద్ధ చరిత్రము - 71, రసలబ్ధి - 78, దేవాలయనిర్మాణములు-ఆకాశవాణి - 79, విలసదాఖ్య నృపాలుని చరిత్రము - విలసన్నృపాల రసాసిద్ధుల యుద్ధము, ఆశ్వాసాంత పద్యములు - 94.

———

శోధనపత్త్రిము.

(ఈ పొత్తము ముద్రింపఁబడుచున్న సమయమున నాకు నితరములయిన యవపరకార్యము లుండుటంజేసి కొన్ని ముద్రణదోషము లిందు దొరలినవి. అయ్యవి వీ లయినంతవఱ కీ క్రిందఁ గనుఁపఱుపఁబడుచున్నవి. పాఠక మహాశయులు వాని ప్రకారముగా మున్ముందు పొత్తములో సవరణలు చేసికొని పొత్తముఁ జదివినచో ననుకూలతరముగా నుండు నని మనవి. మఱియు నేను జూడక మిగిలిన యచ్చుపొరపాటులును, వానికిఁ దోడు నాబుద్ధిపొరపాటులును ఉన్నచో వానిని సైరించి మన్నింప వలయునని యభిజ్ఞులను వేడు విధేయుఁడు, దో. వేం. గు.)

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	15	"ఓవిఘ్నేశ్వర !" యన్న, "నో" యనియు,	"ఓమాన్యాత్మక ! విఘ్నరాజ !"యన,
,,	18	బ్రోవని	బ్రోవకి
6	24	కుర్వతా	కుర్వన్
7	9	జోగులాయాస్థలే	జోగులాయాస్థ్సలే
8	2	శ్రుతజౌ	శ్రుతజా
,,	3	జోగుళా	జోగుళా
,,	,,	న్మాదావతీ	న్నాదావతీ
9	20	స్త్యద్భాస్కర	స్తద్భాస్కర
10	16	సంస్తువంతీం	సంస్తుతాంతాం
13	17	ప్రాయయర్	ప్రాయమున్
18	15	జహ్మత్వంబు	బ్రహ్మత్వంబు
,,	20	దాఁకతంబు	దవ్వంతంబు
22	7	మార్కండైకాప్రమేశ్వరులు	మార్కండేయైకామ్రేశ్వరులు

శోధన పత్రము

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
22	15	శ్రద్ధమ	శ్రద్ధను
24	5	కనుకృతంబు	నుకృతంబు
26	18	పుత్త్రు వెలలారి	పుత్త్రు లెసలారి
27	14	యుగనూనా	యుగనూనా
,,	20	తక్తతళత్తళ	తళతళత్తళ
28	11	గుంభంబు	గుంభంబుం
29	20	కారుణ్వానాగర	కారుణ్యాసాగర
31	14	నిని.మతి	నినిమతి
32	9	కాంతామణి	కాంతామణీ
,,	16	దాఁకెఱేఁగి	గానెఱేఁగి
33	18	ద్వితీయుఁడౌ	దృతీయుఁడౌ
37	3	మునిలాఁడిరి	మును లాఁడిరి
39	10	వింప	లింప
40	10	ద్యారము	ద్వారము
,,	13	బోరిౙ	బొరిౙ
41	15	యుంమటౙ	యుండుటౙ
43	8	న్నిటలాక్షానల	న్నిటలాలోకన
,,	9	గాఁపాడఁదీవింపుఁడీ	గాఁపాడదీవింపుఁడీ
48	6	కుక్రేశ్వర	షుక్రేశ్వర
48	23	విడిన	నిడిన
53	14	భక్తిమై నప్సర	భక్తియుక్తాప్సర
,,	15	స్త్రీ	స్త్రీని
54	7	నుర	నుర
63	5	నాది	నల్లయాది
63	7	నల్ల	సర్వ

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
79	24	వాలకింపఁగను	నాలకింపఁగను
82	17	సాపత్యంబునఁ	సాపత్న్యంబునఁ
86	15	వచినిచిన	వచించిన
89	19	సహాస్య	సహ్యా
92	9	పుడరాట్కాత్మజా	మపుడరాట్కాత్మజా
93	2	గెహం	గేహం
,,	8	నివేదదీ	నివేద
94	23	ప్రకారమూను	ప్రకారమును

———·——

శ్రీరామచంద్రాయ నమః.

శ్రీ జోగులాంబా బ్రహ్మేశ్వరాభ్యాం నమః.

శ్రీవాఙ్మయవినోదినీ
గ్రంథమాల.



ప్రథమపుష్పము.

శ్రీ బ్రహ్మేశ్వరపురాణము.

(శ్రీశైల పశ్చిమద్వారమాహాత్మ్యము)

ప్రథమాశ్వాసము.

ప్రార్థనాదికము

శ్రీరామ బ్రహ్మప్రార్థన.

శ్రీమంతంబు, మదిష్టదైవమును, గౌరీరాడ్వినుత్యంబు, శ్రీ
రామబ్రహ్మము, నాదు పాలి కిల శర్వాణీశ్వరాకారతన్
బ్రేమశ్రీఁ గనుపడ్డ కోటమను గోవిందార్యుఁ బ్రోద్యద్యశో ।
ధాముల్ గా నొనరించు మజ్జనకులన్ దజ్ఞుల్ ప్రశంసింపఁగన్.

విఘ్నేశ్వరస్తుతి.

శా. "ఓవిఘ్నేశ్వర!" యన్న, "నో!" యనియు "నేమోయీ? భవద్వాంఛ?" యన్
స్వామిన్ గొల్తు సమగ్రభక్తిమెయిఁ గావ్యారంభ సంరంభమం
దే మాత్రంబును విఘ్నముల్ గలుగన ట్లెంతే ననుం బ్రోవఁ ని
చ్ఛామాత్రామిత సౌఖ్యదున్, గరిముఖున్, సద్భక్తరాజీసఖున్. 2

శ్రీ వేంకటేశ్వర స్తుతి.

మ. ఇలువేల్పై వెలిఁగి, వేల్పుఁబెట్టుఁబలె నెంతే నిష్టలాభంబు సం
ధిలఁ జేయం దనరారి, సంపదను నిర్ణిద్రంబుగాఁ గూర్ప నా
వలనం జోతల నందు దైవము, కలిప్రాంచత్సుధీసంఘముం
గళదుగ్ వేంకట శైలనాయకుని వీఁకం భక్తిమై మ్రొక్కెదన్. 3

శ్రీ మహాలక్ష్మి స్తుతి.

మ. విరసుం డౌసరసుండు, నీచుఁడు గుణస్ఫీతాత్ముఁడౌ, దుర్యశో
భరితుండౌ ఘనకీర్తియుక్తుఁడు, మహాపాపాత్ముఁ డత్యంతపు
ణ్యారుచిం జెందు ముదంచితామల కృపాప్రాప్తిం; గరం బట్టి యిం
దిర, నా కా యరవిందమందిర యిడు న్నిర్నిద్ర సంపన్నతన్. 4

శంకరస్తుతి.

మ. తలపూవై యరచందురుం డలర, సంధ్యారాగ భాస్వజ్జటా
వలియందున్ మిసువాఁక వీఁక నెసఁగన్, వహ్నిస్ఫురన్నేత్రముం
దిలకంబై నొసటం జెలంగ, సురగాధీశోరుభూషావళీ
కలితాత్యద్భుత రూపుఁడైన యభవుం గౌరీశ్వరుం గొల్చెదన్. 5

శ్రీ జోగులాంబా స్తుతి.

చ. ఒడయఁడు దండకాటవుల నొప్పుగఁ బున్నెముఁ బెంప బ్రహ్మశం
భుఁ డన నలంపురీక్షితిని బొందఁగఁ, దానును జోగులాంబ యై
తడయక యయ్యెడం గనదుదారతరాఘుని దాసువారణం
బడర దయారసోల్లసదపాంగతఁ బొల్చు భవాని నెంచెదన్. 6

సరస్వతీస్తుతి.

మ. శరదంభోదవిభా విభాసి దరహాసంబుల్ విడంబించు మో
మరవిందారిని గేరఁగా నజముఖోద్యన్నాట్యరంగస్థలాం

తరమం దాడు నుడుంగులమ్మ రహి మించన్ స్వీయపాదాబ్జనూ
పురశింజానరఝుళంఝుళారవముతోఁ బోలించు నా కైతమున్.

వివిధదేవతా ప్రార్థనము.

శా. ఆయుర్దాయ, మరోగభావము, సమస్తైశ్వర్యధుర్యత్వ, మి
చ్ఛాయుక్తిం, గరమున్ రహిం గొలి పి రాజద్భోజదాస్థానరా
జీయోగ్యమ్ముగ నాకృతుల్ తనరఁగాఁ జేయింత్రు గాఢానుకం
పాయత్తమ్ముగ ధాతృ భాస్కర వనేజారాతికోటీరులున్. 8

శ్రీమదాంజనేయస్తుతి.

మ. పరమామ్నాయకలాకలాపగుణభాస్వన్మాన్యతం బొల్చి, శం
కరజూటాటవికాతటాంతరలు తద్గంగాస్రవంతీ నిరం
తరభంగోరు ఘుమంఘుమారవ లసత్కావ్యక్రియా దక్షతన్
బరఁగం జెందెదు పొందె నెంతు సుయశోవంతున్, హనూమంతునిన్. 9

మహాకవిస్తుతి.

శా. లోకంబం దతిలోకమోద మిడ, సుశ్లోకంబు దీపింప, న
స్తోక శ్లోకమహాకవిత్వవిలసచ్ఛంధద్యశం బంచు నా
ల్మీకి వ్యాస ముఖామరామలవచో లీలావతీలాలితుల్
ప్రాకట్యం బగు మానమస్యకు సమర్హత్వంబు గాఁ త్రెంతయున్. 10

ఉ. వారక రామసచ్చరిత భారత భాగవ తాది సత్కృతి
శ్రీరమణీయరీతి నధరీకృతసారసుధోరుధోరణీ
సారము నాంధ్రభూమికి నెసంగఁ బొనర్పు త్రిలింగసూరిరా
డ్వారము నెంచు వార మను వార మొగిన్ మను వారమై తగన్. 11

గురుస్తుతులు.

శ్రీ తిరుపతి వేంకటేశ్వర మహాకవులు.

మ. సరసానేక మహాప్రబంధపటలీ సారస్వతప్రక్రియా
భరితోదారకవిత్వతత్త్వవిజితప్రాంచత్సురాధీశ్వనాం

తరభర్మాంబుజ కర్ణికాప్రవిగళన్మాకంద ధారాయశో
భరులం దిక్పతివేఁక జేశకవులన్ భావింతు నశ్రాంతమున్. 12

శ్రీమదింద్రకంటి సుబ్రహ్మణ్యశాస్త్రిలు గారు.

సీ. నిగమాభిజ్ఞుఁ డై నెగడె నాతం డన - రహి నాతని సదాచరణము సాక్షి
వేదాంతమందును విజ్ఞుఁ డాతం డన - నతని నిస్స్పృహతయే యలరు సాక్షి
సంస్కృతాంధ్రములకు సాగరం బతఁ డన - నతఁడు సల్పిన గ్రంథతతులు సాక్షి
ఒజ్జేతికంబున నొప్పె నతం డన - నతని యంతేవాసివితతి సాక్షి.

గీ. కరము బ్రహ్మణ్యుఁ డతఁ డనగా, నతని య
జాతశత్రువిఖ్యాతి మించేఁ దగు సాక్షి
అట్టి యింద్రకంటికులార్ణ వామృతాంశుఁ
గొలుచు వాఁడ, సుబ్రహ్మణ్యగురుని నెలమి. 13

శ్రీమదనుముల విశ్వనాథ శాస్త్రిలుగారు.

శా. గంగం దాల్పని విశ్వనాథుఁ డయి, తద్గంగాధరోద్యజ్జటా
రంగద్గాంగఝరానుకారి కవితాప్రాంచన్మహా వైఖరీ
భంగీసంగతుఁ, డాంగలాంధ్రసురవాగ్వల్ల భ్యదీవ్యత్కవి
త్వాంగీకుర్వదశేషతజ్ఞుఁ డగు విశ్వాధీడ్గురుం గొల్చెదన్. 14

లోక విషయము.

ఉ. విద్దియఁగల్గనేమి ? మతి విత్తము గల్గిననేమి ? యింక దీ
వృద్ధత నొప్పు సత్కవిత హర్వు చెలంగిననేమి ? మేల్గొనం
బొద్దను లేని య క్కుజను నొద్దకుఁ బోరు, ఫణామణీవిరా
జద్దిగనీకముం దొరయఁ బోలుదు రే రల దందశూకముల్ ? ? 15

ఏతద్గ్రంథరచనోద్దేశ కారణాదికము.

మ. ఇటు శిష్టాచరణంబులం జరిపి, యెంతే మత్పురం బాచు, మి
క్కుటమా నా రహి కాస్పదంబుగ నెసంగుం గంద నొల్చెంత ను

త్కటను శ్రీఁ దగు మల్లికేశ్వర కుభృ ద్దా ట్పశ్చిమ ద్వారమా
పటుపుణ్యాంబు నలంపురిం బొగడు భావం బూనియు న్నెమ్మదిన్. 16

మ. భవరోగంబుల కౌషధంబు, శుభముల్ ప్రాపించు మార్గంబు, వై
భవముల్ గల్గఁగఁ జేయు సాధనము, పాపవ్రాతదూరంబు, శాం
భవసంబంధము నీప్రబంధమును జేల్పం బూను వాడం, బురా
భవ దుర్వారత రాఘు వారణముగా బ్రహ్మేశ్వరాఖ్యానమున్. 17

కృతిసమర్పణము.

ఉ. వ్రాసితి నెన్నియో కృతులు; వ్రాయఁగనుంటినిఁ కెన్నియో, దయా
భాసుర రామచంద్ర సదపార కృపాసర తంత్ర సత్కవి
త్వా సమధోరణీ విభవ మందముఁ జెందము నొందునట్లు; కా
నీ, సరిగా ధరం గనఁగ నెక్కొను వేల్పులు తల్లిదండ్రులై
వాసిని గాంత్రు; గావునఁ, బ్రబంధము దీనిని నంకితంబుగాఁ
జేసియు వారి, కిచ్చెదను జిత్తము బత్తిని హత్తి నిప్పుడున్. 18

శా. శ్రీగోవిందయకోటమాంబికల కీ శ్రీశైలపూర్వేతరా
శాగిర్యంచితత త్త్వవర్ణనకథా సద్గ్రంధ, మత్యంతదూ
రోగాకారమడాద్యజన్మదురఘార్తుల్ వమ్ముగా, లోకర
క్షాగుర్వగ్రసరుండు శంకరుని దా సంప్రీతిగా నిచ్చెదన్. 19

షష్ఠ్యంతములు.

క. ఆంగిరసగోత్రయుతులకు - నంగీకృత వేంకటేశ్వ రానమనులకున్
రంగత్కారుణ్యశుభా - పాంగాభంగుల, కపత్య వరద మతులకున్. 20

క. మంగళతర విగ్రహుల, క - నంగరిపుపవిత్రులకు, నుదారచరితభూ
రంగస్థలరంగత్కీ - ర్త్యంగీకృత చరితులకుఁ, బి తరు లమలులకున్. 21

క. కడు మంచి తలఁపు, లటులే కడు మంచివి మాట లమరి - కడుమంచివి యై
యడరెడి పనులను గల గా-ఢ్యుడుపతిధర సమజనముల-కురుభక్తి మెయిన్. 22

వ. సత్కీర్త్యభివృద్ధి వంశాభివృద్ధి పుణ్యాభివృద్ధి ముక్తిలాభాభివృద్ధులు గా నా వక్కాణింపం బూనిన శ్రీస్కాందపురాణాంతర్గతంబును, శ్రీశైలపశ్చిమద్వార మాహాత్మ్య వర్ణనంబును, శ్రీమదలంపురీమాహాత్మ్య నామాంతరంబును నగు శ్రీమద్బ్రహ్మేశ్వర పురాణంబునకుం గ్రమం బెట్లనిన, 23

క. శ్రీమద్బ్రహ్మేశ్వర కరు - ణామంద మరందబిందు - హార్ష యుతమిళిం దామేయాశయులారా! నామవ్వంపు జననీజ-నక మణులారా !! 24

వ. అవధరింపుఁ డత్యంతకరుణా తరంగితాంతరంగంబున, మీపిల్లఁడు నుడువు నుడుంగులను; సమస్తకలికల్మషాపనోదన పటుతరప్రఖ్యా విజృంభమాణ శ్రీమ దుమామహేశ్వర కథానకవితానంబులం జెన్నొందు శ్రీమానితంబు శ్రీస్కాందపురాణ కథాబృందంబు, నందు నందంబునఁబొందు శిఖరమాత్రా లోక నాదగ్ధకిల్బిషజాలంబగు శ్రీశైలంబు గొప్పతనంబుఁ దెల్పు డం దిం పొందుం; దాని పడమటి దెస కవాటంపు వాటంపుఁ బాపాటవీకుఠారాయిత చరిత్రంబు డంబొరయుం; దానికిఁ దెలుంగు సేయం బూనిన నా కెసంగి, తత్పూర్వము తదుద్దేశజనకం బయిన తన్మహాపుణ్యక్షేత్ర సందర్శనం బాచ రించిన సమయంబున నే నందలి యయ్యర్యోడలం దరిసించి కొన్ని పద్దెంబులఁ జెప్పితి, వాని నిందుఁ దొల్దొల్తం జొప్పింతుఁ, బిదపఁ గతం జెప్పుదు. 25

శ్రీ రామచంద్రాయ నమః.

శ్రీ జోగులాంబా బ్రహ్మేశ్వరాభ్యాం నమః

శ్రీమదలంపురీ మాహాత్మ్యమ్.

పారాయణార్హములు.

శ్లో. బ్రహ్మ బ్రహ్మత్వకరై ర్దివ్యై స్తుత్వా దివ్య యుగే పురా
తపః కుర్వతా సుఘోరంచ - బ్రహ్మత్వం ప్రాప్తవా నసౌ. 1

శ్లో. బ్రహ్మేశ్వర మహాలింగం - జ్యోతిర్జ్వాలా మయం శుభం
పశ్యంతి తాపసా స్సిద్ధా - నపశ్యం తీతరేజనాః. 2

శ్లో. యః పూర్వం పరమేష్ఠినా శ్రుతివిదా సాంగంతపఃకుర్వతా
స్తోత్రై రాకలితైః ప్రసన్నవదన, స్సాంబ, స్స్వయం శంకరః
సాక్షా దావిరభూ దశేషజగతా మాద్యః, పురారిః, శ్రీగిరి
ద్వారే, పశ్చిమదిఙ్ముఖే, సదయాదృగ్బ్రహ్మేశ్వరః పాతుః. 3

శ్లో. శ్రీకృష్ణాశ్రుతిసంభవోభయనదీమధ్యే, మహాపట్టణే
శ్రీశైలస్యజలాధినాథహరితి, శ్రీజోగులాయాస్థలే
వేదానాదవతీపరిష్కృతల పదే, బ్రహ్మేశదేవాలయే
యే ధన్యా నివసంతి పుణ్యపురుషా, స్తేభ్యో నమ స్సర్వదా. 4

పయిని శ్లోకంబులకు ఛాయగాఁ దెల్గు.

గీ. బ్రహ్మ దివ్యమా బ్రహ్మేత్షరములతోడఁ
బూర్వయుగమునందున స్తోత్రముం బొనర్చి
ఘోరతరతపం బొనరించి, కూర్మిఁ దత్పు
రారి కృపను బ్రహ్మత్వంబు నంది మించె. 1

గీ. కరము శుభము, జ్యోతిర్జ్వాలికా మయంబు,
నయిన బ్రహ్మేశలింగంబు నరయుటకును
ననువు పడుఁ దపస్సిద్ధుల, కన్య్య లయిన
జనుల కారీతిఁగాంచేఁగ శక్యపడదు. 2

ఉ. ఆగమవేది, బ్రహ్మ, తొలి సాంగతపం బొనరించి, సన్నుతుల్
బాగుగఁ జేయఁగా, రహి చెలంగఁగ దర్శన మిడ్డ శూలి, లో
కాగణితాకరాధ్యుఁడు, స్వయంబుగ సాంబుఁడు, శ్రీగిరిప్రతీ
చీగృహామార్గవర్తి మముఁ జెల్వగ బ్రహ్మమహేశుఁ డేలుతన్. 3

శా. శ్రీకృష్ణాశ్రుతజాప్రమన్యధరణిన్, శ్రీశైలపుం బడ్మృటం
ప్రాకట్యంబగు జోగుళా స్థలమున, న్నామృదావతీ వేదలున్
శ్రీకృ చ్ఛోభ నెసంగు చోఁ, దగు పురిన్ జెల్వారు బ్రహ్మేశ్వర
శ్రీకళ్యాణ గృహంబునం దగు ఘనశ్రేణిన్ సదా మ్రొక్కెదన్. 4

ఇంకను గొన్నిశ్లోకములు పారాయణ యోగ్యములు:—

నవబ్రహ్మ స్థలములు.

శ్లో. బాలబ్రహ్మ కుమా రోఽర్క - వీరో విశ్వ శ్చ తారకః
గరుడ స్వర్గః పద్మశ్చ - నవబ్రహ్మ ప్రకీర్తితాః. 1

శ్లో. బ్రహ్మేశోఽయం స విశ్వేశః - సా కాశీతి హ్యాలంపురీ
సా గంగా తుంగభద్రేయం - సత్యమేత న్న సంశయః. 2

శ్లో. కేదారే జలపాన, మార్య! మరణం వారాణసీ పట్టణే
రాహుగ్రస్త దివాకరే కురుమహాక్షేత్రే చ దానం మహత్
శ్రీశైలే శిఖరావలోకన మిదం సంసారిణాం దుర్లభం
లోకేఽస్మి న్నవలింగ దివ్య భవనే వాసో మహాదుర్లభః. 3

శ్రీజోగుళాంబాస్తుతి.

శ్లో. లక్ష్మీ స్వరూపాఽఖిల పుణ్యదాత్రీ - పుత్రప్రదాత్రీ, శుభదృష్టియుక్తా
కరాళవక్త్రా, కరుణాలవాలా - నమామి తాం జోగుళనామధేయాం. 4

పయిని శ్లోకములకు తెల్గింపు.

గీ. బాలబ్రహ్మ, కుమారుండు, పరఁగ నర్కుఁ
డిఁకను వీరుఁడు, విశ్వతారకులు, గరుఁడుఁ
డింక స్వర్గుండుఁ, బద్మండు నేఁమి, నిటు ల
లంపురిని నవబ్రహ్మలు సొంపు గాంత్రు. 1

గీ. పొనర నల కాశి యీ యలంపురియు, నందు
నెసఁగు విశ్వేశ్వరుండె బ్రహ్మేశుఁ డితఁడు,
తొడరి యల్ల జాహ్నవియె యీ తుంగభద్ర
సత్య మిది, యిందు లే దెట్టి సందియంబు. 2

ఉ. గౌరిరో! కాశియందు మృతి గాంచుటయున్, గురుభూమి దానముల్
సారస బాంధవగ్రహణసత్సమయంబునఁ జేయు, టింకఁగే
దారమునందు నీరమును ద్రావుట, శ్రీగిరిశృంగదర్శనో
దారమహంబు, లింగనవకాలయ వాసము, దుర్లభం బిలన్.

శ్రీజోగుళాంబాస్తుతి.

గీ. శ్రీస్వరూపిణిఁ, బుణ్యదాత్రీమతల్లిఁ
బుత్రసందాయినిఁ, గరాళముఖిఁ, గృపాల
వాల, శుభదృష్టి యుక్త, నంబను నమస్క
రింతు జోగుళాంబికనె దనెసంగుభక్తి. 4

భాస్కరక్షేత్ర లక్షణము.

(శ్రీగోకర్ణ మాహాత్మ్యములో 38 వ. అధ్యా.)

శ్లో. పశ్చిమాంబుధి తీరస్థమ్ - గోకర్ణం క్షేత్ర ముత్తమమ్
రుద్రే ణాధిష్ఠితం పుణ్యమ్ - భాస్కరక్షేత్ర ముచ్యతే. 1

శ్లో. పర్వతాగ్రే నదీతీరే - బ్రహ్మ విష్ణు శివైశ్శ్రితే
దుర్గాది బాహులే యాద్యై - స్త్యద్భాస్కర మి తీర్యతే. 2

శ్లో. కాశీ పుష్పగిరిః కాంచీ - నివృత్త్యాఖ్యా హ్యలంపురీ
శ్రీశైల శ్శ్రీనిరూపాక్ష - స్సేతుః కేదార ఏవచ
గోకర్ణం చ శైతాని భాస్కరా ణ్యాహు రుత్తమాః. 3

శ్రీజోగుళాం బాష్టకమ్.

శ్లో. మహాయోగపీఠ స్థలే తుంగభద్రా-తటే సూక్ష్మకాశ్యాం సదా సంవసంతీం
మహాయోగి బ్రహ్మేశవామాంకసంస్థామ్ - శరచ్చంద్రబింబాం భజే జోగు
లాంబామ్. 1

శ్లో. జ్వలద్రత్న వైడూర్య ముక్తాప్రవాళ - ప్రవిన్యస్త గాంగేయ కోటీరశోభాం
సుకాశ్మీరరేఖాప్రభాభాం స్వఫాలే - శరచ్చంద్ర. 2

శ్లో. స్వసౌందర్యమంద స్మితా మిందు వక్త్రాం-లసత్కజ్జలాలిప్త పద్మాభ నేత్రాం
పరాం పార్వతీం విద్యుదాభాస గాత్రాం - శరచ్చంద్ర. 3

శ్లో. ఘనశ్యామ లాపాదసంలోల వేణీం - మనశ్శంకరామోదపీయూషవాణీం
శుకాశ్లిష్ట సుశ్లాఘ్య పద్మాభపాణీం - శరచ్చంద్ర. 4

శ్లో. సుధాపూర్ణ గాంగేయకుంభ స్తనాఢ్యాం - లస త్పీతకౌశేయ వస్త్రాం స్వ
కట్యాం। గళేరత్నముక్తావళీ పుష్పహారాం - శరచ్చంద్ర 5

శ్లో. శివాం శాంకరీం సర్వకల్యాణశీలాం - భవానీం భవాంభోనిధేర్దివ్యనౌకాం
కుమారీం కులోత్తారిణీ మాది విద్యాం - శరచ్చంద్ర. 6

శ్లో. చలత్కింకిణీనూపురా పాదపద్మాం - సురేంద్రైర్నగేంద్రై ర్మహాయోగి
సదాసంస్తువంతీం పరంవేద విద్భిః - శరచ్చంద్ర. [బృందైః

శ్లో. మహేశస్యదరీం హవ్యవాహ స్వరూపాం-ప్రసన్నాం ప్రపన్నార్తి హంత్రీం
ప్రసిద్ధాం। - మహాసిద్ధి బుద్ధ్యాది వంద్యాం పరేశీం - శరచ్చంద్ర. 8

శ్లో. ఇదం జోగుళాం బాష్టకం యః పఠేద్వా
ప్రభాతే నిశార్ధేఽథవా చిత్తశుద్ధిః
పృథివ్యాం పరం సర్వభోగాంశ్చ భుక్త్వా
శ్రియం ముక్తి మాప్నోతి దివ్యాం ప్రసిద్ధః. 9

ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శంకరాచార్య విరచితమ్ శ్రీ
జోగుళాం బాష్టకమ్ సంపూర్ణమ్. 10

పయిని శ్రీజోగుళాంబాష్టకమునకు తెలుఁగు.

గీ. తుంగభద్రాతటమున నెసంగు సూక్ష్మ - కాశి బ్రహ్మేశ వామాంక [కలితయై మ
హత్త్వయుత యోగపీఠస్థ యైన జోగు - ళాంబ, దేవి శరచ్చంద్ర బింబఁ [గొల్తు.

గీ. గణ్యరత్న వైడూర్య ముక్తా ప్రవాళ- ఖచిత గాంగేయ కోటీర కాంతికలిత
ఫాల, కాశ్మీర లేఖాప్రభాఢ్య, జోగు - ళాంబ, దేవి శరచ్చంద్ర. 2

గీ. సుందరత్వ మందస్మిత శోభిచంద్ర - వదనఁ, గజ్జలాంచిత నేత్రఁ, బరను, విద్యు
దతులశోభాయుతాంగిఁ, బార్వతిని, జోగు - ళాంబ, దేవి. 3

గీ. నిజపదాలోల నీరద నీలవేణి - సభవ హృదయ ప్రమోదకృదమృతవాణి
వరశుకీయుక్తఁ, బద్మాభపాణి, జోగు - ళాంబ, దేవి. 4

గీ. అమృతపూర్ణ సువర్ణ కుంభాభకుచను - పీతకౌశేయవస్త్రను విలసితకటి
లలిత మణిమౌక్తికావళీగళను, జోగు-ళాంబ, దేవి. 5

గీ. సర్వకల్యాణశీలయు, శాంకరి, శివ, భవమహాబ్ధి సన్నౌక: భవాని, యాది,
విద్యయు గుమారి కులకరి విమల జోగు - ళాంబ, దేవి. 6

గీ. చలితకింకిణీ నూపుర చరణపద్మ - వేదవేత్తృ సురేంద్ర నగాధినాథ
మానినాయక ప్రస్తూయమాన, జోగు - ళాంబ, దేవి. 7

గీ. హరికిసోదరి, హవ్యవాహనసురూప - అతిప్రసిద్ధ, ప్రపన్నార్తిహంత్రి, సుప్ర
సన్న, సిద్ధి బుద్ధినత,' యీశ్వరియు, జోగు - ళాంబ, దేవి. 8

గీ. ఇద్ది జోగుళాంబాష్టక, మెవఁడు పగలొ ?
నడికిరేయో? మనశ్శుద్ధి తోడఁ జదువు
వాని కిల సర్వభోగముల్ పరఁగియును, ప్ర
సిద్ధుఁడై శ్రీలఁ దగి, ముక్తిఁ జెందుఁ దుదిని. 9

ఇది శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శంకరాచార్య విరచిత జోగు లాంబాష్టకమును, దానికి శ్రీకవిభూషణ శతావధాని దోమా వేంకటస్వామి గుప్త సలిపిన తెలిఁగింపును—సంపూర్ణములు.

కథా ప్రారంభము.

శా. పుణ్యక్షేత్రము నైమిశాఖ్యవనికాప్రోద్య న్మునీంద్రాశ్రమా
గ్రణ్యస్థానమునందు సూతముని రాడ్గణ్యుం డిలన్ దండకా
రణ్య క్షేత్రవరేణ్యమై, శిఖరమాత్రాలోకము క్తిప్రదా
గణ్య శ్రీయుతమైన శ్రీగిరిశుభాఖ్యానంబు వాక్రుచ్చుచున్. 1

క. తెలిపెన్ శ్రీగిరివారణ - విలసద్దిగ్ద్వారమహిమ విషయము, దేవా
వళివినుతనయముఁ, బరిహృత - ఖలపాపానయము, సాధుగణ్యాభయమున్. 2

శ్రీకృష్ణానది

శా. అం దందంబునఁ బొందు వార్లహరికాప్రాంచన్మనోజ్ఞత్వ మిం
పొందం జొలిన వాహినీమణి, యతీవోదార పాపాటవీ
సందోహాంతక, మంతకాంతికహరస్ఫారప్రకారంబు, ము
క్తీందూద్యన్ముఖిఁ జేర్చు దూతి యయి శ్రీకృష్ణాసమాఖ్యన్ దగన్. 3

సీ. జలజాక్షిరయి, చక్రలలితస్తనియునై, మహాసైకతశ్రోణిరయి, సారిదిని
జక్రాంగగమనయై, జలమయవసనయై, మందానిలశ్వాసమానితయయి,
డిండీరమాలికాదివ్యహారయయి, యావర్తనాభియుఁ, గచ్ఛపముఖనీర
జంతుకాంచీ విలసత్కటిరయి, నీరఖగరవాలాపరయి, కరము సార

గీ. సోత్పలాదిక సౌరభయుతతనువయి - జేడిస తళుకుబెళుకులన్ వెలసి, నైక
శోభనంబులఁ బొల్చియు, పరఁగఁగన్నె-మిన్న పగిదిఁ గృష్ణానది చెన్నుమీఱు.

వ. మఱియు సత్యద్భుతవికాసయుక్త గాత్రంబులును, ద్విజ సమాకర్ణనంబులును నానా కుజాత్యాకుల భావంబును, బుష్పాళ్ల పసపుంబూఁతయును దంతి

దంతాఽఽఽకుట్టిత తటయుగిసాబంగును జెలంగి యొక పుణ్యాంగన వదువు
నను దక్కృష్ణాస్రవంతి దైవారెడిని. 5

ఉ. కందళదర్జునావనిజ కైరవజాత కదంబకేతకీ
బృంద రసాలసాల తతి విస్తృత పుష్పఫలప్రమోదితేం
దిందిరఝుంక్రియాలపన దివ్యమహావిభవాభిరామమై
పొందెడి నమ్మహానది సుపుణ్య మగణ్యతఁ గొల్పు సంపదన్. 6

సీ. హరి ద్విజాకర్ణన పుష్పరజోలేప - నమునఁ బుణ్యాంగన నలువు గాంచు,
నైకాగశృంగ నిర్యద్వారిప్రవాహశో-భను జంద్రరేఖికాప్రభను దనరు,
గందరాబృందవేగక్రియా మందమం-దగతి రతిక్రాంత సొగసు నొందు
వాసుకికన్యకావాస యౌ యే శ్మైలి,కల నడందగు నాగకన్యరీతి.

గీ. దేవదేవుండు శ్రీకృష్ణు దివ్యమతిని - బోడమి భారత దక్షిణభువిని సకల
తీర్థరాజ విరాజమానార్థ మెసఁగు - సాగరపుఁ గొమ్మ యైన కృష్ణాస్రవంతి. 7

శా. ఆ కృష్ణానది కృష్ణవేణి యను నన్యంబైన పేరొందు; నం
దా కృష్ణాఖ్య హరిస్వరూపమును, వేణ్యాఖ్యాక తత్పార్వతీ
శాకారం, బల రెంటి సంగమ మహాస్థానం బనూనాఘరే
ఖాకీలాలకముక్, విముక్తిపదవీ ఘంటాపథ ప్రాయయన్. 8

శా. యోగీశానులు, నూర్ధ్వరేతులుఁ, దపఃప్రోల్లాసులే ముక్తిస
ద్భోగంబుం గను వార, లాపదవినిం బొందం దగుం జూచె? కృ
ష్ణాగణ్యాపగ పుణ్యతీరముల వాసం బ్రాక్రిముల్, కీటకాల్
డేఁగల్, కుక్కలు ; మాట లేల? సకలోర్వీజంతు సంతానముల్? 9

క. ఆకృష్ణవేణీకాలహ - రీకలితజలేచరముల రీతి ననఁ బనే
మీ? కృష్ణానిలవితతుల్ - సోఁకిన జంతులకె ముక్తి చొప్పడుచేండన్. 10

శ్రీ తుంగభద్రానది.

క. ఆకృష్ణవేణియామ్య - ప్రాకటదిశయందుఁ దనరి పాగొందెడు న
స్తోకగతిఁ దుంగభద్రా-శ్రీకళ్యాణద నదీవరేణ్యం బొనరన్. 11

క. అందుం దానం బాడిన - డిందుం ఘోరాఘ తతి, కడిందిం ద్వరఁ బొ
ల్పొందుర్ మోక్షనివాసా-నందం బందము శ్రితుల మనంబుల నొందన్. 12

గీ. అఖిలభూతంబుల, కల పుణ్యాపగ సక
లప్రమోదముల్ గూర్పఁ, గైలాసపదవి
కరతలామలకంబుగాఁ గ్రాలఁ జేయఁ,
దనరు; నిం దెందు సంధియం బొనరఁ బోదు. 13

గీ. అందుఁ దుంగయుఁ భద్రయు నలమికొనియు
దుంగభద్ర నా నేకమై తోడరు, నటను
దుంగహరిరూపు, భద్ర యిందుధరు రూపు;
నగును; రెంటి సంగమము మోక్షాకరంబు. 14

శా. "గంగాస్నానముఁ దుంగఁబాన" మని వాక్యం బొప్పు విజ్ఞాళిలో
నం; గళ్యాణద తుంగభద్ర యల కృష్ణావాహినిం బోలుచుర్
రంగారుం; గర మా నదీద్వయము నారం గొల్చువా ర్యజ్ఞముల్
సాంగంబై తగ సర్వముల్ సలుపు మే లందం గగుం దక్షతన్. 15

గీ. మోక్షసామ్రాజ్య పదవినే పొందఁ జేయు
సేవఁజేయు వారి కల నుశ్రీతరంగి
ణు లన, వాజపేయాశ్వమేధల సమాన
ఫలము లవి కూర్చు నని పల్కు వలయునొక్కొ?? 16

శా. ఆ రెండేరుల సంగమస్థలిని దైవాంగ నా సంగమే
శారూఢాభిధశంకరుం గొలుచు పుణ్యాత్ముల్ సమస్తోనయా

గారంభంబులఁ జేయు పున్నెములఁ బొల్పారంగనై, సర్వభో
గారూఢిం గని, రుద్రగౌరవము నంత్యంబందుఁ గాంచెంతయున్. 17

గీ. ఇంక, నల తుంగభద్రాఖ్య కృష్ణవేణి
సంగమించువో సంగమేశ్వరుని గొల్వఁ
బుత్రపౌత్రాభివృద్ధి పెంపొందుఁ దనకుఁ,
దన హితుల్ బందుగుల్ ధన్యతను గడింత్రు. 18

క. ఈ విధిఁ దెల్పెం గిరిజా-దేవికి శంభుం; డటులనె తెల్పెన్ సూతుం
డా విమలధీ సమేతుం - డా వనమున నైమిశమున నలమానులకున్. 19

శివపుర వైభవము.

క. అవల, శివపుర మ్మనఁగా-భువిఁదగు శ్రీశైలపు రహి భూధరనుతకున్
శివుఁ డవిరళకృపఁ దెలిపెన్-భువిని జనులు పుణ్యమార్గముం దెలియంగన్. 20

శా. ఆశైవోరుపురాఽపరాఽఽశ నరుణుం డత్యంతవిక్రాంతిమైఁ
బాళం బూనియుఁ బ్రోఁచుచుండు, మఱి సర్వస్వర్ణమై యొప్పి యా
శ్రీశైలాపరదిక్కుగోపురము వాసిం బొల్చు దివ్య ప్రభా
లేశాత్యద్భుతమగ్నశౌరిముఖబర్హిర్వక్త్రసంఘాతమై. 21

ఉ. భూతము లెల్లఁ గొల్వ, నల పుణ్యగణాకర మైన గోపురం
బాతతసూర్యమండలము నంటుచు, సూర్యవిభావిభావళీ
ద్యోతితమై, యధూమశిఖియో యనఁగాఁ దపనీయపూర్ణమై
భాతి చెలంగు శ్రీగిరికి వారుణ దిక్కున మానివంద్యమై. 22

ఉ. ఆ వరగోపురామల విభావళి దేవతలున్ మునీంద్ర సి
ద్ధావళులే కనుంగొనఁగ నర్హులు, ప్రాకృతమానవాళి కా
శ్రీవిధికానరా; దొగి విరించి సురేంద్ర సురోరగావళుల్
భావ మెసంగు భక్తిఁ గొలువం జేసుదెంతురు నిత్యమయ్యెడన్. 23

ఉ. ఏనుతలల్, సహస్రఫణ, లేఁబదిశీర్షములన్, జెలంగు నా
నానిలభుఙ్నికాయము కనద్భయదం బగుఁ గాలకూట ఘో
రానలసామ్యదుర్విష విరాజితమై, సముదీర్ణ దృష్టి మా
త్రాన విసంబు గొల్పుచుఁ దెలింగు లెసంగి యనేకరీతులన్. 24

ఉ. పన్నగపాళి శ్రీకుధరపశ్చిమని క్ప్రితిహారమందునన్
పన్నగ శేషుఁడున్, వినుపావకులున్, ధృతరాష్ట్రికోపకుల్
మున్నగఁ జేరియున్, వరుణు పొంతనె, యంద్రలచోటిచుట్టు మూఁ
డెన్నఁగయోజనాల్ దనుక, నెందఱొ దేవతలుందు రిమ్మగన్. 25

గీ. ఇట్టి మహిమాన్వితమ్మగు నట్టి తీర్థ - రాజమందు నే పుణ్యకార్యంబయేని
చేయఁబడు నేని నది సహస్రీభవత్ఫ-లప్రదంబగు; నిజము; పర్వతకుమారి!! 26

శా. ఓ కల్యాణీ! నగేంద్ర నందినిరో! యం దొప్పారు తీర్థావళుల్
ప్రాకట్యంబుగ నాజవంజవ మహాపాపాటవీ కీలికీ
లాకారంబులు, మోక్షదాయకము, లద్యల్లోక యుగ్మోరు ల
క్ష్మీకల్యాణకరంబు, లల్ల మహిమల్ చెల్వార నాలింపుమా!! 27

సీ. మెఱిగిఁ బాపనాశిని, మోక్షేశ్వరమ్మ, వేదావతీతుంగ భద్రాసమాగ
మము, స్వర్భవనకవాటము, బ్రహ్మతీర్థమ్ము, గణికాంగనాసిద్ధిగణ్యతలము,
తనరంగ రుద్రపాదము, బ్రహ్మనారాయణమును, జనార్దనేశమును, నార
దేశ్వరమ్మ, మలత్ష యేశ్వరమ్మను, దక్షిణేశ్వర, మ్మిఁకను రామేశ్వరమ్మ,

ఆ-వె. పయిఁ దెలిపినయెడల పాటవం బెంతయు - నొప్పు నందు రాఘవోరుధారు
ణీంద్ర నిర్మితమయి నెగడి రామేశ్వర - క్షేత్రమెప్పు ముక్తి చెలఁగ నిడఁగ.

సీ. లక్ష్మణేశ్వరనుతీర్థము, వారణేశ్వరము, నిఁక నంత గ్గంగ పొందుఁ బాటు,
లోకత్రయాఘముల్ పోఁగొట్టును, బ్రయాగమాధవంబును, శుభమహితమయిన
సప్తకోటీశంబును, సరగను రాజరాజేశంబు, నింద్రసిద్ధేశ్వరములు
కంఠేశ్వరమ్మ, వాఙ్నాగేశ్వరంబులు, భోగేశ నాదావతీసుణనిక

గీ. రాపగాస్థలములును, సో-మాఖ్య మిక్క - కలకలేశ్వరమును, నవ-శంజగర్భ
తలము, పంచరామేశ్వర-స్థలము, సోమ - సిద్ధశివము, దేవద్రోణి-కేద్ధతలము.

వ. మఱియు, నగ్నీశ్వరంబు, శుక్లేశ్వరంబు, త్రిజటేశ్వరంబు, జలలింగేశ్వరంబు,
కపాలేశ్వరంబు, ప్రథమబ్రహ్మేశ్వరంబు, మల్లికార్జునంబు, చండికేశమహా
తీర్థంబు, సాక్షేశ్వరంబు, ఆదిదుర్గా మహాతీర్థంబు, మయూరేశ్వరంబు, మాధ
వ సిద్ధేశ్వరంబు, త్రిపురాంతకంబు, దైవతంబు, లోనయిన మోక్షలక్ష్మీ
సంధాయకంబు లయిన యక్షిణ పుణ్యతీర్థంబు లక్షయంబుగాఁ గలవు.
మఱియు, నోశుభాంగీ! శర్వాణిరో! తత్తత్ఫల మహత్త్వంబుల నిదె
నీకు వక్కాణింతు నాలకింపు" మని సెలవొసంగె; నట్లు నైమిశకాంతారంబు
నందు సూతపౌరాణికుండును శౌనకాదిమునీంద్రులకు వాక్రుచ్చుచు. 30

అలంపురి.

గీ. పొనర నల కాశి యా యలం-పురియు, నందు
నెసఁగు విశ్వేశ్వరుండె బ్ర-హ్మేశుఁ డితఁడు,
తొడరి యల్ల జాహ్నవియె యీ-తుంగభద్ర,
సత్య మిది, యిందులే దెట్టి - సందియంబు. 31

ఉ. ఆగమవేది బ్రహ్మ తొలి సాంగతపం బొనరించి సన్నుతుల్
బాగుగఁ జేయ, మోదము చెలంగఁగ దర్శన మిడ్డ శూలి, లో
కాగణితాకరాధ్యుఁడు, స్వయంబుగ సాంబుఁడు, శ్రీగిరిప్రతీ
చీగృహమార్గవర్తి మముఁ జెల్వుగ బ్రహ్మమహేశుఁ డోముతన్. 32

క. ఘనభక్తి ని మ్మహత్వము - వినువా, ర్వఠియించువారు, వెసను సకలపా
పనిబర్హణమును గని, ము - క్తినిగాంతురు; తుదిని దీనికిన్ లేవెమ్మెల్. 33

(ఇక్కడికి సంస్కృతగ్రంథమునందలి మొదటి యధ్యాయము ముగిసినది.)

వ. తదనంతరంబు. 34

శ్రీబ్రహ్మేశ్వర క్షేత్రము.

శా. కింకుర్వాణపురందరాదికమహా గీర్వాణుఁ, డా శంకరుం
డంకం బొందని పేర్మిఁ బల్కె హిమశైలాపత్యముం గాంచి:—యో
పంకేజాక్షిరో! దేవమానిగణసంభావ్యంబు, సప్తర్షి శో
భాంకస్థానము వోల్చు భూస్థలి నొగిన్ బ్రహ్మేశ్వర క్షేత్రమున్. 35

వ. అయ్యది ముల్లోకంబున నస్తోకంబుగా వాసిం గన్నదియు, నెల్ల పాపంబులను
బాఁపునదియు, ననుఁడుఁ, బార్వతీదేవి పరమేశ్వరుని గాంచి రచితాంజలి
బంధంబుతో, 36

గీ. ఓ మహేశ్వర! విశ్వేశ! యుర్వి నల్ల - తీర్థమునకు బ్రహ్మేశ్వర-తీర్థ మనెడి
పేరు గల్గిన వితమును వినఁగ నాకు-వేఁడుకగు దెల్పఁగాఁ; మిమ్ము-వేఁడుదాన.

వ. అనవుఁడు సర్వలోకవశంకరుం డయిన శంకరుండు శాంకరితో నిట్లు పల్కె.

గీ. బ్రహ్మ దివ్యమా బ్రహ్మోత్క-రములచేతఁ
బూర్వయుగమునందున స్తోత్ర-మున్ బొనర్చి
ఘోరతరతపం బొనరించి-కూర్మిఁ దత్పు
రారికృపను బ్రహ్మత్వంబు-నంది మించె. 39

గీ. కనుక నిత్తీర్థ మా కంజ-గర్భు పేరఁ
బరఁగె బ్రహ్మేశ్వరమనఁగ; - భక్తితోడ
నిటఁ జెలంగు బ్రహ్మేశు ర-హిన్ సతంబు
పూజ సేయ, సర్వార్థముల్ - పొందు; నిజము. 40

శా. ఆ దివ్యస్థలిచుట్టు యోజనము దాఁ కంతంబు నే జంతువేన్
బ్రోదిం గాంచిన, దాని కోటి తరముల్ పొల్పొంద వంశంబు, బ్ర
హ్మోద్దారస్థల మొందె, యవ్వాలఁ, గదున్ బ్రోల్లాస మేఁపార నా
నాదేవేశ్యత సప్తసప్తకుల ధన్యాత్ముల్ తనుం జుట్టఁగన్. 41

శా. చాలం గోటిరవిప్రభాయుతము లై, సర్వత్రసంచారణో
ద్వేలచ్ఛ్రీఁ దగి దేవతాంబుజముఖీ దేదీప్యమానంబు లై,
భూలోకాతిగ పుష్పశోభఁ గని, సొంపున్ వేణువీణావినో
దాళిం జెందు విమానయానములతో నందున్ శివాఽఽలోకమున్. 42

హోమ కుండము.

శా. ప్రోదిన్ దత్సుఖ మంది, జంతు వది భూలోకంబునం, బుట్టి నా
నాదిఙ్మండలమండితక్షితి నొగిన్ బాలించు; బ్రహ్మేశ్వర
శ్రీదక్షేత్రమహత్త్వ మిద్ది; యచటం జెన్నారి బ్రహ్మేశు నెం
తోఁ దాఁపించియుఁ దూర్పునం దొకటి పొందున్ హోమకుండం బొగిన్. 43

శ్రీ బ్రహ్మేశ్వరావిర్భావము.

శా. ఆ కుండంబున, హోమకాలమున, ము న్నావిర్భవం బందె లిం
గాకారంబున బ్రహ్మశంకరుఁడు; దివ్యంబైన తల్లింగ మ
స్తోకజ్యోతిరనూనభాస్కరణతేజోవంతమై కన్పడున్;
వీక్షన్ మానుల కట్లు, ప్రాకృతుల కెంతేఁ గాన రా దిద్దియున్. 44

వ. మఱియు, నాబ్రహ్మేశ్వరు నాశ్రయించి యనేకులు సిద్ధి నందుటం జేసి
యీక్షేత్రంబు సిద్ధేశ్వరంబనం బరఁగెడిని. 45

గీ. త్రిపురసుందరీ! పార్వతీ-దేవి! యిఁకను
దేనిఁగూర్చి యడిగెదో? యర్థి-నవచింతు
నుడు, శంభుని గాంచియు-నగజ వల్కె
మందమందమృదూక్తుల-నంద మెసఁగ. 46

క. దేవా! యచ్చేట బహుతీ, ర్థావళి గల దంచు నాకు నానతి యిడినా,
రా విమలతీర్థ మాహా, త్మ్యావళి విన వలతు డెంద మందం బొందన్. 47

ఉ. అందుల కానతిచ్చె హరుఁ, "డంగన! నాదవతీసమాఖ్య సొం
పొందెడి, వేదయుం దనరు, నల్లధునీద్వయంబు మ
ధ్యం దగు దేశమెల్లను శివావని నాఁగఁ జెలంగు; నందుఁ బెం
పందెడి జంతుపక్షికృము లందెడు నా భవు సన్నిధిం దుదిన్. 48

అష్టాదశ తీర్థ రాజములు.

మ. అటఁ దీర్థంబులయందునుం దగుఁ గరం బష్టాదశక్షేత్రముల్
పటునైర్మల్యముతోడ మోక్షపదవీ ద్వారాకృతిం బొల్చు; యు
త్కటపుణ్యం బల సేవనక్రమము వక్కాణింతు, నాలింపు వి
స్ఫుటనుశ్రద్ధమెయిన్ మనోఽంబుజము సంపూర్ణ ప్రమోదంబుగన్. 49

ఉ. ఆ పదునెన్మి దైన సుకృతాంచితతీర్థము లెల్ల నే నరుం
డోపిక భార్యతోడ రహి నొక్కదినంబునఁ గొల్చి, యాల దు
ష్పాపహరు న్నృసింహుఁ, బిదపన్ రహి బ్రహ్మశివున్, మ హాల భూ
మీపటు దేవినిం గొలువ మేకొను నేనియు భక్తిమీఱఁగన్. 50

ఉ. వానికి సంపదల్ దనరు, వానికిఁ గల్గెడు నెల్లకోర్కులున్,
వానికి నెల్లచో విజయ వైభవమొప్పును, వాని కెప్పుడున్
మానితశైవలోక బహుమానము గల్గును, శంభుమన్నవల్
వానికిఁ జెందు, నింక నలవానికిఁ వాఁడె సమానుఁ డారయన్. 51

అంతర్గంగ

మ. తొలిఁ గంజాసనుఁ డంత రిక్షమున నెంతో ఘోర మౌ మేల్ తప
మ్మొలయం జేయఁగ, వాతనిం దరిసి దేవోత్తంసులిట్లాడి; "రో
నలువా! భూతలమందు మంగళ మిడం బొల్పొందు తీర్థంబు సం
ధిలఁగాఁ జేయవె ?" యంచు వేవితముల్ వేఁడంగ వాగీశుఁడున్. 52

గీ. ఆల్ల దేవతల్ కోరిన-యట్టు లాతఁ, డచేటఁ దీర్థంబు నిర్మించె ;-నటనుదనను,
చుండునట్టి యంతర్గంగ-సారిడిఁదాన,మాడువారు చెందుదురు స-ర్వార్థములను.

గీ. పొందుగ నల యంతర్గంగ - యందు(గ్రుంకు
నరుఁడు గో బ్రాహ్మణ వధాది - దురితములును
మాతృపితృవధపాపముల్ - మాసి, మరలఁ
బుట్టు వొందని కైలాస - మును గడించు. 54

కటకమాసపుఁ దుంగభద్రానది.

గీ. పరఁగఁగటకపు నెల దుంగ-భద్రకరము,
తనరు భాగీరథినిగూడి ; పొనర నద్ది
యెసఁగెడిఁ బునరావృత్తిర-హితవిముక్తి,
కిర మగుచు నష్ట సకలార్థ - కరము నగుచు. 55

శ్రీమణికర్ణికా తీర్థరాజము.

మ. అగపుత్రీ ! మణికర్ణికాఖ్య గొన బౌనా తీర్థరాజంబునం
దగ భాగీరథి నేరినప్పు డెలమిం దానంబు లాడంగ నా
నుగమశ్రీకు లెవారు గాని సతముల్ బొల్పొందు మేల్ యావనా
నఁ గరం బొప్పి, జరామృతుల్ విడి, యొగిన్ వజ్రాంగముల్ గాం త్రిలన్. 56

చ. అల మణికర్ణికం జలక మాడు జనుల్ మఱి నెన్నియేని రీ
తుల రహిఁ గాంత్రు భాస్కరునితోఁ దులఁదూఁగెడిమేని తేజుతో,
విలసిలు మంచి ముత్తెముల పేరులతో; నట గోవుమున్నుగా
నొలసెడి దానముల్ జరపు యోగ్యులు గాంతురు దేవతాప్రథన్. 57

ఉ. అక్కడ యాత్రికుండు బహుళామలమానసుఁ డై చెలంగి, బల్
మక్కువ శంకరుం గొలిచి, బ్రాఁతిని గాసియపుదాన మిచ్చియున్
బెక్కువ నెల్లధర్మముల వేడ్కను జేసియు, నిల్లు నేరి, యా
యిక్కను విప్రభుక్తు లొనరింపఁగఁ జేసిన ముక్తి నొందెడిన్. 58

వ. మగఁడును గొడుకులు గల పడఁతి యటను బాయసదానంబు గావించి
దేవత్వం బొందును. 59

గీ. దాని మహిమంబు సంతాన-దంబు ; కాంత !
సంతులేని యింతి శుచిగా-స్నాన మాడి
గౌరిఁ గొల్చి, ముత్తైదువం-గడఁగి యర్చ
సల్పి వాయన మిచ్చినఁ-సంతు గల్గు. 60

క. అని సంక్షేపతఁ జెల్పిన, విని పార్వతి హరునిగాంచి, - వినయంబున వం
దన మొనరించియు "దేవా ! వినిపింపుము మఱొక తీర్థ-విమలత" ననుచున్. 61

వ. అందులకు శంకరుం డిట్లను. 62

చ. ప్రియతమరో! వినం గదవె? పృథ్విని బుత్రు లెసంగునట్టి దో
షయుతజనాళికిన్ రహిని జేల్పెడి కోసము తీర్థమందు ము
న్న యొగిని జేత సెప్పఁబడుఁ గాదొకో ? నే నిపు డా విధాన మెం
తయుఁ గడుఁ దేటతెల్లముగఁ దార్కొనఁ దెల్పెద నాలకింపుమా!! 63

ఉ. సం తెసలారనట్టి యల సారసనేత్రలు భక్తి మీఱఁగన్
గాంతులఁ గూడి, మంగళవికాసముతోఁ దగు వస్త్రభూషలన్
మంతుగఁ దాల్చియున్, నది నమందపు శ్రద్ధమ దాన మాడి య
త్యంతనుభక్తి సాంధ్యకృతి యా వెనుకన్ హరుఁ గొల్వఁగా వలెన్. 64

అష్టాదశతీర్థాదులు.

సీ. అవుల నీ సత్కథ యాలించి యష్టాద-శము లైన భవ్యతీర్థముల కథల
నాలింపఁ గా వలె, నవలదానములు ధ-ర్మములు లో నా నుకర్మములు సల్పి
పురవైరినరసింహపూజల నొనరించి - కుంభినీదేవిని గొల్చి, పిదప
అభవచిదాకార మగు వైద్యనాథలిం-గముఁ జూచి, తాఁకి, చెన్నారు బత్తిఁ

గీ. గొల్వ వలెఁ ద్ర్యంబకత్రిశూ-లలలితుని ను
మాధినాథు సాక్షేశ్వరు - మహితభక్తి,
నవులఁ బూజింప వలెఁ, దదనంతరంబు
సలుపఁ దగు రీతి వినఁగదే? - సన్నుతాంగి. 65

శ్రీహాటకేశ్వరుఁడు.

చ. అలరెడి మంచి ముత్తెముల హారములం దగు ముక్తిశంకరుం
గొలిచి, త్రిశుద్ధిమై రజతకుధ్రవరు న్నగజామనోహరున్
విలసితశూలపాణి శుభవేషు జటామకుటాభిశోభితున్
గొలువఁగఁ జెల్లుఁ బాపహృతికోవిదుడై తగు హాటకేశ్వరున్. 67

శ్రీమార్కండై కామ్రేశ్వరులు.

మ. అటకుం దూరుపుదిక్కునందునఁ గరం బందంబుఁ జెందంబు పి
క్కటమై పొల్పెడి ముక్తిదాయకుని మార్కండేశ్వరుం గొల్చి, య
య్యట నాజ్ఞం గొని, భక్తలోకనతుఁ డేకామ్రేశుఁ బూజించి, యో
నిటలాక్షా! వృషభధ్వజా! యనుచు నెంతే భక్తిమై మ్రొక్కియున్. 68

గీ. ఇల్లు సేరి భక్తుల భుక్తు - లెసఁగఁ జేసి,
తాము భుజియించునెడ, నల వ్యోమకేశు
దయను, బుత్రలబ్ధి చెలఁగుఁ - దప్పకుండ
మఱియు నైశ్వర్యమును ముక్తి - పరఁగు నిజము. 69

గీ. ఇది పరమదుర్లభం బయి-యెనయు క్షేత్ర, మహిమవర్ణన; మిద్దాని-మహితభక్తి
వినినఁ,జదివిన, దేవతా-వినుత మయిన, శంభులోకసంప్రాప్తి గాం-చెంగఁగల్గు.

శా. ఓ కాంతామణి! శ్రీమహాగిరి కపూర్వోదారదేశంబునం
దాకల్పప్రభ నొప్పుక్షేత్రము లిఁకన్ హర్వ్యాండెడిన్, వాని య
స్తోకశ్రీకతఁ గొంత తెల్పెద, మహాశుంభత్స్వకాఘముల్
చీకాకై పరుగెత్తు వేగ నల సుక్షేత్రప్రభావంబునన్. 71

దేవ ద్రోణీ తీర్థము.

మ. నిఖిలాజాండకటాహవర్తినురమానిర్వాత గంధర్వబృం
ద ఖగానీక ఫణీంద్రవారనతమై, తానంబు లాడంగనై
న ఖలగ్రామణికేని ముక్తివనితం దార్చున్ సమస్తోరుపా
పఖరత్వాపహమంత్రరాజ మయి, దేవద్రోణికాతీర్థమున్. 72

చ. ఒక పరి నెప్పుడేని నల యుత్తమతీర్థము నాడు మానవుం
డకలుషశంభులోకపద మందెడి, నాశ్వికవాజపేయనా
మకమఖకోటిసామ్యఫలమాన్యత నొందెడి, సర్వతీర్థరా
జకకనుకృతంబు నల్ల ఘనసన్మహిమంపు లవంబుఁ బోలునే?? 73

శా. దేవద్రోణికి సాటి యై తనరు సత్తీర్థంబు తా నెందు లే;
దే వాఁ డందునఁ దాన మాడి యభవున్ హృద్యప్రకారంబుగా
సేవించుం, దగ వానికిన్ శివపదశ్రీస్థాన మేఁపొంది, వాఁ
డే వేళం జననంబుఁ గల్పములకే నేదేని గాంచం డిలన్. 74

ఉ. దేవతలేని దాని సుగతి న్నుతియింపఁగ శక్తులౌకొ? నా
నావిమలప్రకారకకనస్మహిమం బగు నీసుతీర్థస
ద్భావ మెసంగ వాకొనెడివారు, పఠించెడి వా, ర్లిఖించు వా
రే విషమత్వ మొప్పని యహీనవిముక్తిపదంబు గాం త్రొగిన్. 75

క. దేవద్రోణీతీర్థము, దేవశ్రేణీనత మయి - దీపించుటచే
నా విఖ్యాతిని జెందెను, భూవలయంబందు నతుల-పుణ్యప్రదమై. 76

శా. శ్రీకృష్ణాశ్రుతజాప్రమధ్యధరణిన్, శ్రీశైలపుం బస్మటన్ ,
ప్రాకట్యం బగు జోగుళాస్థలమునన్, నాదాపతీవేదలున్
శ్రీకృచ్ఛోభ నెసంగు చోఁ, దగు పురిం జెన్నారు బ్రహ్మేశ్వర
శ్రీకల్యాణగృహంబునం దగు ఘనశ్రేణిన్ సదా మ్రొక్కెదన్. 77

క. ఇది స్కాందపురాణంబునఁ, బొదలెడి శ్రీగిర్యపూర్వ-పుంద్వారపు మే
లొదవు కతన్ రెండవ దై, పొదలున్ బాల్ తీర్థనుతిగఁ-బొరి సురభాషన్.

క. అని గిరిజకు శంకరుఁ డను, ననువున సూతుఁ డన, శౌన-కాదిమహర్షుల్
ఘను లాతనితో నీ కం, భిని మహిమన్ వినెడి కోర్కె-వేఁ దెల్పి రటన్.

ఆశ్వాసాంతపద్యములు

ఉ. ఓ జననాధికారణము! లుర్విని నాకును గోరఁదగ్గ వే
వే జతనంబు గావు; పరమేశ్వరు ప్రీతిగఁగొన్ని గ్రంథముల్

భ్రాజితరాఘవేశ్వరకృపన్ బొడఁగాంచిన కైత సొంపుచే
నోజను వ్రాయువాఁడ ; దయ నొయ్యఁ గనుం , డిదె మీకు మ్రొక్కెదన్.

ఉ. మీ పదయుగ్మ మాన, నిజ మే వచియించెదఁ ; గష్టకోటి తం
డోపరి తండమై, శ్రమమహోదధి మున్కలఁ గొల్పుచుండె ; న
న్నోఁచిన పేర్మిఁ గాంచే రెవ రుర్విని ; నింక మనంగ నాకు నే
దే పని కాన రా ; దిది యొకింత ప్రయత్నము ముక్తికోసమై. 81

శా. శ్రీరాముండు మదిష్టదైవతము, లక్ష్మీ వేంకటేశుండు క
ల్యారంభాంతకుఁ డింటి వేల్పు, గిరిజాబ్రహ్మేశ్వరుం డీ కథా
ధారుం డెంతయుఁ గుంగు నా దయిన హృత్కంజాతముం జేర్చి వి
స్తారానందము నొందఁ జేసి, నను గాంచేం జేయుతన్ మోక్షమున్. 82

గద్యము.

ఇది శ్రీతుంగభద్రానదీతీర విరాజమాన కందనవోల్నగరమందిరుండును, శ్రీమ
ద్వేంకటేశ్వర కరుణాకటాక్ష వీక్షణానందిత హృదయారవిం దార్య వైశ్య
రత్న దోమా న్వయ పయః పారావార రాకాసుధాకర-గోవిందార్య
తత్సహధర్మచారిణీ కోటాంబికామణీ నందనాగ్రజుండును, శ్రీ
రామచంద్ర పాదారవింద మరందపానేందిందిరాయమాన
మానసుండును, సరసకవితా రచనాభిప్రాయుండును,
సకలసుధీజన విధేయుండును, నానా దేశ బుధానీక
ప్రదత్త శ్రీమదాంధ్ర విద్యావాచస్పతి, సాహిత్య
సరస్వతీ, విద్యావినోద, కవిభూషణాది
బిరుదాదృతుండును, నగు వేంకట
స్వామిగుప్తచే రచింపఁబడిన
శ్రీమద్బ్రహ్మేశ్వరపురా
ణంబునందుఁ బ్రథమా
శ్వాసంబు సంపూర్ణము.

శ్రీరామచంద్రాయనమః

శ్రీజోగులాంబా బ్రహ్మేశ్వరాభ్యాన్నమః.

శ్రీ బ్రహ్మేశ్వర పురాణము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీజోగుళాంబికాకృత, రాజోపచరణవిధాన - రంజితమతివి
భ్రాజితభక్తులారా !, యో జననీజనకులార ! యురుమతులారా ! 1

వ. అవధరింపుఁ డనంతర కథాక్రమంబు ; 2

భూదేవిచరిత్రము (అనఁగా రేణుకాదేవి కథ).

మ. అపు డా సూతుఁడు, ధీసమేతుఁ, డతివిఖ్యాతుండు, పూతుండు ని
క్కపు మేల్పేర్మిని శౌనకాదులకు వక్కాణించెఁ, గైలాసమం
దపవర్గాధిపుఁ డైన శంకరుఁడు లోకాంబన్ శివం గాంచి, "యో
చపలాక్షీ ! వినుమా ! యఁటంచుఁ దెలిపెన్ క్ష్మాదేవి మాహాత్మ్యమున్. 3

చ. అమలమునీశ్వరుండు జమదగ్ని సతీమణి రేణుకాఖ్య, ని
త్యముఁ బతిపాదసేవన విధానమునం దనరారు యోగ్యురా,
లమితశుచివ్రతంబున నిబాధిపు సేవల నాచరించు శ్ర
ద్ధమెయిమహా మహత్వమునఁ, దన్ను జగం బఖిలంబు నెన్నఁగన్. 4

ఉ. ఆమె కనేక పుత్త్రి వెసలారి, రటన్ శరచాపకోవిద
గ్రామణి, ధీరుఁ డౌ పరశురాముఁడు కట్టకడం జనించె ; న
క్కామిని వారితో ముద మఖండము గాఁ దనరారుచున్, సతం
బాముని వర్యుఁ డైన పతి కాచరణం బొనరించు సేవలన్. 5

ఉ. ఆమె సతంబుఁ బ్రొద్దుటనె యాపగకుం జేని, స్వీయమహా మహ
త్త్వామలరీతిఁ జేసి, సికతామయకుంభ మొకండుఁ జేల్చి, నీ
రా మెయి నందుఁ గైకొని, గృహంబునకుం జేనుదెంచు, నల్ల ప్రో
ద్దామమహత్త్వ మెల్లెడలఁ దజ్జులు సన్నుతులం బొనర్పఁగన్. 6

శా. ఆ కాంతామణి యొక్క నాఁ, డుదయ, మత్యంతంబు శ్రద్ధాగతిన్
వీఁకన్ వాహిని కేఁగి, క్షుంకులిడియున్ నీరంబుఁ దేరంగ వే
వే కుంభం బిసుకం ఘటింపుచుఁ, దటోర్వీసుందరశ్రీదిదృ
క్షాకౌతూహల మూని, యట్టునిటు గాంచెంగాఁ గదున్ వింతగన్. 7

నృపదర్శనము

మ. మృగయాలాలసమానసంబున సతీమిత్రాప్త సర్వాంగసై
న్యగణంబుల్ తనుఁ జేరి కొల్వ, నల కాంతారప్రదేశంబునం
దగుపట్టైక్ రవివంశమండనుఁడు, ప్రోద్యద్రత్నభూషావళీ
యుగనానానామల సుందరాంగుఁ డగు సుద్యుమ్నుండు తత్కాలమున్.

ఉ. ఆ యమలాంగి యా నృపుని, నాతనివైభవ, మల్ల వాని య
త్యాయతసైన్య, మాతని నవాంబురుహాంబకలం గనంగ, నెం
తో యెదయందు నద్భుతము నొందియుఁ, దన్నృపరూపవైభవ
శ్రీయుతరీతిఁ జూచియుఁ బొరిం గనె నంగజబాణవేదనన్. 9

వ. అపు డా పడతి యెడందం దలంచి. 10

సీ. తత్తతత్తళకాంతు - లొలయు నాయుధములం
జేలిపించు చతురంగసైన్యములును,
లవమానపవమాన జవమానయుగనూన
యానమానిత తురంగాకరములు,
నేల కేతెంచిన నీలాంబుదాళి నాఁ
బోలెడి మత్తపుం డాలములును

శంపాలతాపాళి యింపు దింపు నిలింప
సతులట్టి శుద్ధాంత సతుల గమియుఁ

గీ. గల్గు వైభవంబును గల్గి, - కాలకంఠ
కంఠభయదహుంకారంబు - గాంచేనట్టి
కంతు రూ పొందు నీ ధరా-కాంతుఁ గాంతుఁ
గాఁగఁ గల కాంతయే భాగ్య - గణ్యరాలు. 11

రేణుకా మనశ్చాంచల్యఫలము.

మ. అని చెల్లాచెద రైన డెందమున న య్యంభోజపత్త్రాక్షి తా
దినముం దెచ్చెడి భంగిఁ గుంభ మినుకం దీర్పం బ్రయత్నింప, నె
మ్మనపుం దార్ఢ్యము లేమి, నయ్యినుకఁ గుంభంబు బొనర్పంగ రా
మిని నాలస్య మెసంగె, నా మె మతి తాల్మిం గోల్పోడి యల్లాడఁగన్. 12

సీ. అక్కటా! దినదినం బనువుగా నినుకతో
గుంభంబుఁ జేయఁగాఁ గుదురుచుండె;
నీ దినం బేటికో యింతగా యత్నించి
కూడఁ గుంభము సేయఁ గుదుర దయ్యె;
నిత్యనై మిత్తికనియమకృత్యంబు లీ
నాడు నాలస్యాన నలువు చెడవె?
చండశాసనుఁడు నాథుండు నా యీ కండ
కావరంబున కెంత గనలునొక్కొ?

గీ. జీవితేశ్వరద్రోహంబుఁ - జేసినానొ?
తలఁపు లేవి పాపంబుగాఁ - దలఁచినానొ?
కుండ యినుకతోఁ జేలుపంగఁ - గుదరదయ్యె"
నంచు నా మె పశ్చాత్తాప - మాత్మ నంది. 13

గీ. స్నాన మొనరించి, శుచి యయి, - సైకతమునఁ
గుంభమును జేయ నయ్యది - కుదురు టయ్యె
అంత నది ముంచికొని యామె - యరిగె నిక్క,
కట మునియు నాగ్రహోదగ్రుఁ - డగుచు నుండె. 14

గీ. ఉండి, యామె యే తెరఁగా - నొనరు లోన
మాని యామె యాలస్యంపు - మాట కయిన
కారణము యోగదృష్టిమైఁ - గాంచి, యామె
వచ్చినంత, నత్యంతకో-పంబుతోడ. 15

గీ. చండమార్తాండు పగిదిని - మండి పడియు
"ఏమి ? భాగ్యశాలిని ! యాల-సించినావు ?
కారణముఁ జెప్పు" మనఁ, గడ - గడ వడఁకుచుఁ
గాంత కాంతుఁ గాంచియు భయ-భ్రాంతిఁ బలికె. 16

గీ. "ప్రాణపతి ! మీ కడను బొంకు - పనికి రాదు;
స్త్రీ సహజచంచలతఁ జేసి - చిత్త మేటి
కడను గాంచిన భూపాలుఁ - గనుగొనంగఁ
జెదరెఁ, గుండ నేయఁగ నాల-సింపు గల్గె. 17

గీ. మూర్ఖురాల, నో మునినాథ ! - ప్రోవ వలయు
తప్పుఁ జేసితి ; క్షమియించు - ధన్యచరిత !
సరస కారుణ్యాసాగర ! శాంతమూర్తి !
యీవు కోపింప నా కింక - నేది దిక్కు ? ? " 18

గీ. అంచు దీనాతిదీనత - నా నెలంత
తపసి పాదారవిందంబు-లఁ బయిఁ దలను
నుంచి వేఁడ, న వ్వేడికో - లుజ్జ్వలదన
లోపమర్షి కోపముఁ బెంచె - నొగి ఘృత మయి. 19

జమదగ్ని తపశ్శక్తి నిరూపణము.

గీ. కడఁగి జమదగ్ని క్కాగ్రహా - గ్రహ మటులను
సోఁకి యాతఁ డస్తోకభ - యాకరముగ
నార్చి "మూర్ఖురాలా! నాదు - నంతికమునఁ
గలుగు సంపద నీ కింత - తెలియ దొక్కొ??" 20

గీ. అని యొక యప్రమాణ మా - నంత పయిఁడి
గొనియు నామెచే నిడియు, "నో - కుందరదన !
యీవు కాంచిన నృపు కడ - కేఁగి యీ య
పరిమాణసువర్ణంబు - భరము గాఁగ. 21

గీ. పుత్తడిం దెమ్ము! పొ!" మ్మని - పుచ్చె; నంత
నల్లమునికాంత యల్లరా-జాంతికంబుఁ
జేరి నంత సమర్పసు-శ్రీకరముగ
రాజవర్యుఁ డామెకును గౌ-రవము సల్పి. 22

ఉ. "తల్లిరో! నీవు వచ్చిన కతమ్ముకను దెల్పెద వేని, నేను నీ
యుల్లముఁ గోర్కెఁ దీర్తు" నని యుర్వివరుండు వచించినంత, న
ప్పల్లవపాణి చేఁ గల సువర్ణము తన్నరనేత కిచ్చి, యో
సల్లలితస్వభావ ! యల స్వర్ణము పాటి సువర్ణ మీయవే ?? 23

మ. ఇది నా నాథుని యాజ్ఞ; యంతె యగు నా యిష్టంబు; నీ వద్ది యి
చ్చెదవేనిక్ భవదీయ మై తనరు నుశ్రీ నెల్ల నా కిచ్చిన
ట్లెద సంతోషము నంది వెళ్లెదను; భూమీశాన!"యం చామె ప
ల్కెఁ, దదుక్తుల్ విని, యుత్తరంబిడె ధరాకాంతుండు తత్కాంతకున్. 24

శా. "అమ్మా! బాగుగ నాన తిచ్చితి ; 'వెదే నాలింపఁగాఁ జేయు మి
ష్టం, బిమ్మే నిత్తు' ననంగ, నీవు కరిణీసార్థంబొ ? యశ్వప్రతా

నమ్మో? స్యందనబృందమో? పురములో? నవ్యాంబుజాక్షీని కా
యమ్మో? కాక, యవప్రమాణతపనీయం బడ్గఁగాఁ బాడియే?? 25

ఉ. నాదు యశంబు నిత్యమయి నల్వు చెలంగఁగ, మీకు నెంతయున్
ప్రోదిగఁ బుత్రపౌత్రతరముల్ సుక మొప్పఁగ, నొప్పునట్టి ను
శ్రీఁ దగు కోర్కె నీరలు వచింపఁ దగున్; మఱి నే నిడం దగున్
బాదుగ;నెట్టి పాటి గనఁ బర్వని కోర్కెని గోరఁ నేఁటికిన్?? 26

ఉ. నా దగు మాన్యతాగతికి నల్వగు కోర్కెని గోరుకొమ్మ! కొ
మ్మా దయమానమానస ముదారము గాఁ దగఁ దీర్చు వాఁడ; న
శ్వాది గజాది భర్మవసనాది గృహాది మణీగణాది గా
నే దగు కోర్కెయేని వచియింపు; మొసంగెద నిచ్చె మెచ్చఁగన్." 27

చ. అనియు వచించినంత, నల యబ్జదళాక్షి ధరాధినేతతో
ననె; "మనుజేంద్ర! నే నడిగినట్టే సువర్ణభరంబు గాక, దే
నిని మఱిఁ గోరఁ జాల; నది నీకును సమ్మతియే నొసంగు; లే
దను మటు గానిచో" ననిన, నందుకు భూపతి సమ్మతించియున్. 28

యవసువర్ణతులాభారము.

చ. ఒక తులఁ దేఱఁ జేసి, యట నొక్కఁడు ప్రక్కను దద్యవప్రమా
ణక మగు భర్మ ముంచియు, మ ఱొక్కఁడు ప్రక్కను గొంత పైఁడి నుం
చి కనుఁగొనంగ, మానితపనీయమె క్రిందకు వ్రాలె ; నంత రా
జిఁక నొక యంత బంగరముఁ జెచ్చెరఁ జేరఁగఁ జేసి యుంపఁగన్. 29

చ. అదియును దగ్గె; నల్ల మనుజాధిపుఁ డంతట జాతరూప మిం
కఁ దులను నుంప, నద్దియు నొ కంతగఁ దగ్గె, నిఁ కింత బంగ రం
దదుకఁగ, నద్దియుం గొఱఁత నందె; మఱా నృపుఁ డాత్మసన్నిధిం
బొదలెడి సొమ్ము లేమి? మణిపుంజము లేమి? తులం దెమల్చియున్. 30

ఉ. తూఁచిన,నల్ల మానియవ తూనిక పైఁడియె వ్రాలుచేండె; దో
బూచిని దీని గాంచి, యల భూపతి నివ్వెఱఁ గంది, యాసతిన్
జూచియు, "నమ్మ! నా కడను జొప్పడు సొమ్ముల నెల్ల నుంచియున్
నీ చినగింజె తూనికను నెక్కఁనదయ్యెను; జూచితే కదా?? 31

మ. అనఘుం డా జమదగ్ని నీ పతి, సుదీవ్యద్యోగమాహాత్మ్య స
ద్ఘనుఁ; డాతం డిడు నీసువర్ణకణికిన్ దత్ప్రాభవం బెంతయున్
దనరారుం; గనుకన్, ననుం బలె నిలం దైవారు వా రెన్ని యి
చ్చిన, నిద్దానికి సాటి రాఁ గలవె వాసిన్? మానికాంతామణీ!! 32

చ. అతులతపఃప్రభావుఁ డగు నా జమదగ్నిమహర్షి యేడ? దు
ర్మతి నగు నొక్క భూరమణమాత్రుఁడ నే నిది యేడ? యో ప్రభా
వతి! జనయిత్రి! నా యెడఁ గృపారతంత్రహృదంతరాఢ్య వై
నతులను నావి గైకొని, చేనం గద వమ్మరో! నీదు నిక్కమున్". 33

చ. అని వచియింప, రేణుక హృదబ్జమునం గడుఁ దేఁట తెల్లమై
తనర మహామహుం డయిన తాపసనాథుఁడు భర్తయొక్క స
ద్ఘనతను గొంత దాఁ గెఱిఁగి, తా నొనరించిన యెగ్గు నెంచి, "యా
ముని యెటు కోపగించునొకో పో!" యని చాలఁగ భీతి నందుచున్. 34

ఉ. ఆ యెడనుండియుం దిరిగి యాశ్రమభూమికి నేఁగు చెల్ల ప
ద్మాయతనేత్ర స్వప్నమునయందు మృగేంద్రునిఁ గన్న లేఁడియ
ట్లే యెదయందు భీఁ గొని, యశేష తనువల్లిక యల్లలాడఁగా
నే యటు లా మునీంద్రుకడ కే తటికేనియువచ్చె వచ్చియున్. 35

ఉ. ఆతని సన్నిధానమున నాతతభీతివినీతమూర్తి యై
భీతకురంగనేత్ర యయి, పెం పగు కంపముఁజేసి యెంతయుం
జేతము క్రుంగి నిల్వఁగ, విశేషరుషాతికషాయితాత్ముఁ డై
యా తరుణీమణిం గనియు, నా జమదగ్ని వచించె నిమ్మెయిన్. 36

రేణుకా శిక్ష.

ఉ. "ఓ యమలాంగిరో! చేనితివో జనపాలుని చెంత? కడ్గినా
వా యతనిన్ యనాయతసువర్ణ? మతం డిడెనా? యటేనిఁ దె
మ్మా! యెది? చూత"మం చేనుడు, నా సతి గద్గదికావరుద్ధవా
గాయత యై "పసిండి యవ యంత నృపుం డిడ లే; దధీశ్వరా!!" 37

చ. అని పలుకన్ మహామునీ రుషానలకీలలఁ గ్రాఁగుచున్న నె
మ్మనమునఁ గామినిం గని, యమాంతము గ్రింగెడు వాఁడ పోలె, "నో
వనితరో! యిన్ని నాళ్లుఁగను భార్యవు నాకయి యుండి కూడ, నా
ఘనత నెఱుంగ లేక యిటు కాని పనిం బొనరించినావు గా?? 38

ఉ. సారసనాళసన్నిధిని జోలఁగ వేల కొలంది యేండ్లు పెం
పారిన కప్పు యల్ల జలజాతసుగంధ మెఱుంగఁ జాల; దా
తీఱున నా కడం దనరి, తేఁకున నా దగు తీఱు నింత యే
నారయ లేని దాన నయినా విదె; నీ బ్రతు కేల? కాల్పనే??" 39

మ. అనియుం, బెద్ద కుమారుఁ బిల్చియుఁ, "కుమారా! యొక్క దుష్కార్యముం
బొనరించెన్ భవదీయ మాత; కనుకన్ బొ మ్మి మ్మ సతిం గొం, చేటం
జేని ఖండింపుము దీని మస్తక" మనన్, దత్పుత్రకుం "డక్కటా!"
యని మూర్ఛిల్లియుఁ, దెప్పిటిల్లి యవులన్ "హా! చేయ లే నే"నన్నెన్. 40

ఉ. ఆ నుడి యాలకించి జమదగ్ని ద్వితీయకుమారుఁ బిల్చి, య
వ్వానికి నల్ల యాజ్ఞ నిడె; వాఁడును "గా"దనినన్ ద్వితీయుఁ డా
వానిని రాఁగ జేసి, యల వానికి న మ్మదలన్ వచించినన్
బూనఁగ లేదు వాఁ; డటులఁ బుత్రుల నాతఁడు పిల్చి యాదటన్. 41

చ. తెలుపఁగ సాఁగె నాజ్ఞ ; నల తీఱును నొక్కొకఁ డాలకించి, నేఁ
జేలుపఁగ లే నఁటంచుఁ జెనసాఁగిన, దానికి నల్ల మాని క

ట్టలుకను జెంది, తుట్టతుది యాత్మజు రాముని బిల్చి, 'తల్లి దౌ
తలయును భ్రాతృశీర్షములు ధాత్రికిఁ ద్రెళ్లఁగఁ జేయుమా'! యనన్. 42

చ. రహి నలమాట కా పరశురాముఁడు భీకరమౌ పరశ్వథం
బు పావణిలం గరంబునను బూని, కరుక్కునఁ దల్లి కంఠమున్
మహిఁ బడఁ జేసి, సోదరుల మస్తము లట్టులె సల్పె ; దాన, మా
ని హృదిని సంతసించియుఁ, గనిష్ఠకుమారుని జీరి, యిట్లనున్. 43

పరశురామ వరప్రదానము.

ఉ. రామ! కుమారరత్నమ! కరం బగు బత్తిని నాదు నాజ్ఞ నీ
వీ మెయిఁ జెల్పినందులకు నెంతయు సంతస మయ్యెఁ; గోరుమా!
యే మయినన్ వరం ; బనఁగ, నిద్ధతరం బగు బత్తితోడఁ ద
ద్ధీమహితుండు తండ్రికి నతిం బొనరించియుఁ బల్కెనిట్లయిన్. 44

క. "జనకా! ఘనకారుణ్యం, బున నాకున్ వరముగ, నిదె - పొలియించిన నా
జననీభ్రాతల ప్రాణముల, లనొసంగుము, వలదు మఱొక-లా గెది నాకున్.

వ. అనవుడు. 46

ఉ. అందుల కోంకృతిన్ మునిమహామహుఁ డాచరణంబుఁ జెల్పి, య
స్పందకృపాతిరేకమున బాలుని గాంచి, కమండలూదకం
బుం దగఁ దచ్ఛరీరములఁ బొల్పుగఁ జల్లు మనంగ, నంత, న
న్నందనుఁ డాతఁ డట్టులఁ బొనర్పఁగఁ దేటిరి పుత్రు లందఱున్. 47

ఎల్లమ్మదేవత.

గీ. కాని, రేణుకాదేవికిఁ - గల్గ లేదు
ప్రాణ! "మల్ల కతము గాన - రా" దఁటంచుఁ
బరశురాముండు తండ్రితోఁ - బల్కె నతఁడు
తనయుఁ గని రేణుకనుగూర్చి - యనియె నిటుల. 48

ఉ. "తావక మా మహాపరశుధారల సోదరమాత్య శీర్షముల్
తీవిఁ గరుక్కునం దెగి వడిం బడెఁ ద్రుళ్ళియు నేల దూరమై;
యా విధి మాతృమస్త మొక యంత్యజవాటిని బడ్డ దాటచే
నీవు కమండలూదకము నెక్కొలుపం బ్రదు కొంద దాపెయున్. 49

వ. అయినను. 50

చ. హరియనుకంపచేత నల యంగనమస్తక మంత్యజాళి వా
టి రహిని జోల మాన్యతఁ గడించెడి, నద్ది దేవతాఽఽ
కరముల కింపునింపు, మఱిఁ గల్గఁగఁ జేయు ముదంబు నాకు, మే
ల్పరఁగఁ బడెన్మి దా కులములం గొను నర్చన "ఎల్ల" మాఖ్యతోన్. 51

చ. కొలిచిన వారి వై పరఁగు కోర్కుల నెల్ల నొసంగఁ బొల్చి, వా
రలకును బుత్త్రిపౌత్త్రిక కళత్రధనాదివిభూతిబృంద మిం
పలరుపఁ జేయుచుండు భవదంబ శిరం బని నా వరంబు పెం
పాలసెడి; సందియంబు వల దోయి! కుమారక! యింపుకన్ మదిన్!!" 52

భూ దే వి.

చ. రహి నటు దండ్రి వల్కఁగఁ బరశ్వధరాముఁడు నాలకించి, భ
క్తి హృది నెసంగఁ దండ్రికినతిం బొనరించి, "మహాత్మ! తల్లి దా
చు హరువు గన్న శీర్ష మెటు శోభను భూస్థలి నించునో? కరం
బు హవణిలన్ వచించితిరి; పొల్పుగ నుండెడు రీతి యెట్టులో?? 53

చ. తెలుపఁ గదే!" యనం,గరుణ దీప్తివహింప మునీశ్వరుం డొగిం
బలికెను "వత్స! యుండె మిది *భాస్కరనుస్థలజాలమందునం
బొలిచియు భూమిదేవి" యనఁ, బోల సుతాప్తికిఁ బూజ లొంది, మ
ర్మలననీతలేహననుమాననపాళి కొసంగుఁ బుత్త్రిలన్. 54

*భాస్కరక్షేత్రలక్షణము కథాప్రారంభాత్పూర్వము చెప్పఁబడినది.

చ. ఇటు జమదగ్ని పుత్రులకు నిచ్చెఁ జెలంగు వరా ల్లాసంగె న
ప్పుట, నది యాది న త్తనువు భాస్కరభూముల భూమిదేవి నాఁ
బటుగతిఁబొల్చుచేండు, నల భార్గవరాము యశంబు సర్వది
క్తటముల నద్దిదొట్టి యనుదారెకి దేవమునీంద్రవంద్యమై. 55

శా. భూదేవీ మహనీయతత్త్వ మిది, శంభుస్వామి శైలేంద్రపు
త్రీదేవీమణితోఁ దొలిం బలికె; నిద్దీనిన్ వినం బొల్చు వా
గ్రాపదుర్యాభవిభూతి, మోక్షపద, పుత్త్రి, శ్రీ, యశః, పుణ్యా, భూ
మ్యాదిస్ఫారమహానుభావముల వే నందంబుగాఁ గాం త్రోగిన్. 56

మ. అని భూదుర్లభ మా రహస్య మిది కంజారాతికోటీరుఁ డ
త్యనుకంపామతి శైలపుత్రికిని మున్నాలింపఁ గావించిన
ట్లును సూతుం, డతిధీసమేతుఁడు, సుధీలోకాతిపూతుఁడు తె
ల్పె నొగిన్ శౌనకముఖ్యవర్యానితతి కర్థి వైన్నైమిశాఖ్యాటవిన్. 57

ఉ. గౌరికో! కాశియందు మృతి గాంచుటయున్, గురుభూమి దానముల్
సారసబాంధవగ్రహణసత్సమయంబునఁ జేయు, టింక గో
దారమునందు నీరమును ద్రావుట, శ్రీగిరిశృంగదర్శనో
దారమహంబు, లింగనవకాలయవాసము దుర్లభం బగున్. 58

వ. అని, 59

క. స్కందపురాణంబున గిరి, నందిని కభవుం డను శివ-నగపశ్చిమది
క్కుందరపదతత్త్వకథల్; పొందున్ బాల్ మూఁడవదిది-"భూమినుకథ"గన్.

వ. అంత, 61

మ. అపు డాసూతుఁడు శౌనకాదులకు, "నయ్యా! యాలకింపుఁడు! ని
ద్దపుఁ జెం పండెడి పాపనాశనసుతీర్థశ్రీమహత్త్వంబు పా
పపు రూ పంతయు మాఁపుఁ, బాతకములన్ భంగంబు నొందించు, మో
క్షపుఁ బొందుం గలిగించు, నొక్కట నటన్ స్నానంబు గావించినన్. 62

పాపనాశనతీర్థమాహాత్మ్యకథనము.

చ. అనుడును సూతుఁ గాంచి ముని లాఁడిరి; "సూత ! గుణప్రపూత ! యే
యనుపమపుణ్యముం జేలిపి, యాదట మానవపాళి పుత్రల
బ్ధిని గనఁ జెల్లుఁ? దెల్పు," మన, ధీయుతుఁ డాతఁడు సూతుఁ డెంతయున్
మనమునయందు నందము నమందముగాఁ గని వారి కిట్లనున్. 63

మ. మునులారా ! ఘనులార ! మీ రడుగు సత్పుణ్యప్రకారంబు చే
లను బాగై నది, యొక్క వర్షము జనుల్ భాగీరథీసేవఁ జే
ల్పిన బల్పుణ్యము పాపనాశమును దర్శింపంగ నై నంతమా
త్రన లాభించును; గానఁ, దద్ఘనమహత్త్వం బౌ నె వర్ణింపఁగన్ ?? 64

ఉత్పలమాలిక.

నాలుగు వర్షముల్ తపము నర్మద యొడ్డునఁ జేసినట్టి యు
ద్వేలఫలంబు, తుంగనది తీరమునందలి తీర్థమందుఁ బెం
పౌ లలి నొక్కటం జలకమాఁడు నెడం దగు; నూర్జలో నుషః
కాలము తుంగభద్ర మెలుఁగారెడు పాపవినాశమందునన్
మేలుగఁ దాన మాఁడునెడ, నిర్మలతం గడియించియు, న్నరుం
డోలిని గోటి యూతరము లొయ్యఁ గులంబు సముద్ధరించి, శై
వాఁలఘులోకమందును సురాధిపముఖ్యనుతప్రకారుఁ డై. 65

శాదూర్లము—పంచపాది.

ముల్లోకంబులు నేని పాదజలజంబు ల్గొల్చు సద్భక్తి సం
పల్లాలిత్యముతోడఁ, దద్భవునిసంభావించు నాతండు శ్రీ
సల్లీలాకము, శంభులోకమును గాంచెం జొల్లి, శై వాతిమా
యోల్లాసంబుల కంద రాక, శివుతో నొప్పొందియున్, ముక్తియో
షిల్లీలానువినోదపాత్రుఁ డయి, వాసిం దెల్విసిం గాంచెడిన్. 66

సీ. కలియుగంబునయందుఁ గాంచేఁగా నరులకు-మంచి సంతతి జనియించు టరుదు,
సంతులేని మనుజుఁ డెంతయు నిహపర-సౌఖ్యదూరుం డయి శ్రమలఁ జెందు,

వాఁడు వ్యర్థుఁడు, వాని వంశంబు నశియించు, పితృదేవమునిఋణయు
తుఁడు వాఁడు,
కొమరుమోమును గనఁగొన్న, వానికిఁ బయిమూఁడు ఋణములు పోలియు
నిజము,

గీ. పుణ్యులకు మంచి సంతతి పొసరు ద్వరను,
పాపకర్మల్, పరద్రవ్యవారకు లగు
వారు భార్యాసుతవ్రాతదూరు లగుచు
నిరతదుఃఖంబు గాంతురు ధరణియందు. 67

శీలవతీ చరిత్రము.

మ. ఇపుఁ డిం దొక్క యుదాహృతిం బలుకఁగా నేఁపారుఁ; గంజారివం
శపు రాజేంద్రుఁడు తొల్లి నేలె ధరణిన్ "భద్రాశ్వుఁ"డన్ వాఁడు; త
చ్చపలాక్షీమణి, యోగ్య, శీలవతి, కాంతప్రీతిసంయుక్త, భా
గ్యపుఁ గాణాచి, పతివ్రతామణి, జితానంగాంగనారూపయున్. 68

చ. అయినను దొంటిపుట్టువునయందలి కర్మఫలంబు గాఁగ, నొం
డయిన నపత్యముం గనక, యాపె యదే మదిఁ జింత గాఁగ, నెం
తయుఁ గడు వంది కుందుచుఁ, 'దనన్ గర మట్టి వసంట నేర నె
ద్దియొ కత' మంచు లోఁ దలఁచి, తేఁటగ నద్ది యెఱుంగఁ గోరియున్. 69

మ. చేనియున్ శీలవతీసతీమణి, నమస్కారంబుగావించె, నె
మ్మనమం దొప్పిన భక్తి చొప్పడఁ, దపోమాద్యన్మహీజానికిన్,
ఘనసుజ్ఞానికి, వారితాఖిలఘనాఘగ్లానికిన్, శంభుస
న్మననానూనతరావధానికిని, దన్మైత్రేయసన్మానికిన్. 70

ఉ. ఆయమ వచ్చి, జోత నిడినంత, మునీంద్రనియంత యామె న
త్యాయతమైన పేర్మి దనరారఁగఁ గాంచియు, 'నేమి కారణం

బో! యట వచ్చినందు?' కని యెయ్యనఁ బ్రశ్న మొనర్ప, మౌనిరా
ణ్ణాయకుతోడ ని ట్లనియె, న ల్వగుభక్తిని నామె యప్పుడున్. 71

మ. "మునిచూడామణి! మీ కృపారసమునన్ భూపుండు నా భర్త నే
నును సంతోషముగాఁ జెలంగెదము; సన్నుత్యప్రకారోరురీ
తిని దైవారెద, నెల్ల దేశముల పృథ్వీనాథు లస్మచ్చమా
ధనసంపద్విభవాతిరేకముల నత్యంతంబు నగ్గింపఁగన్. 72

వ. కాని, 73

ఉ. సంపద లెన్నియేనియును జాల నెసంగును గాక; భవ్యమై
వింపవరేణ్యమై భవనము లీల చెలంగును గాక; సైన్యపా
రంపరి యుండుఁ గాకఁ; గడు రవ్యవిభూషలు వొల్చుఁ గాక; జీ
వింపున కింపు నింపునె భువిన్ సతికిన్ సుతపాళి లేనిచోన్. 74

ఉ. దానము లెన్నో సల్పితిమి; ధర్మము లెన్నియొ సల్పినాము; సు
జ్ఞానులకున్ సపర్యలను జేల్పితి మెంతయు శ్రద్ధతోడఁ; గా
నీ; యిలు సంత బిడ్డఁడు జనింపఁగ లే; దకటా! యిదే కడున్
మానసకంజమందుఁ బలు మ్రాదులఁ గుందు హిమాద్రిఁ బోలెడున్. 75

ఉ. పాప మ దేది తొల్లిటి భవంబున భూవరుఁ డాచరించెనో?
యీ పగిదిన్ సదా సుకృత మే పొనరించియుఁ గూడ, సంతునన్
లోపముఁ జెందెఁ బ్రాక్తనజనుర్వృజినంబు కతంబు దాని కే
దో? పలుకం గదే? మునికులోదధిచంద్రమ! నీకు మ్రొక్కెదన్. 76

మైత్రేయమహాముని శీలవతికిఁ బాపనాశన తత్త్వంబుఁ జెప్పుట.

మ. అన, మైత్రేయుఁడు యోగదృష్టి విషయం బాలోచనం జేల్పి, యి
ట్లనె సమ్మానినిని; "కమ్మరో! తొలి భవంబం దీ వసూయన్ సప
త్నిని దుర్మాలికఁ జంపి, దాని తనయున్ నిర్మాతృకుం జేసి; తా
ఘనపాపంబున నిప్డు వంధ్య వయితో కాంతామణీ! నీ విటున్. 77

ఉ. పాప మి దెండిపోవుటకుఁ, బాపవినాశనతీర్థమందు నీ
వోఁపిక భర్తతో జలక మున్నతభక్తిని జేల్పుదేనియుం,
బాపము లెల్లఁ బాసియును, బాపలు నీకును గల్గువారు, ని
ష్పాపచరిత్రులై, కరము వంశసముద్ధరణైకపాత్రులై." 78

చ. అని వచియింప, శీలవతి యా మునినాథునితో వచించె; "నో
మునివర! పాపనాశ"మని పొల్పగుతీర్థవరేణ్య మెందునం
దనరును? దెల్పు!" మన్న, నల తాపసపుంగవుఁ డామె కిట్లనున్
"వనజదళాక్షిరో! వినుము! పాపవినాశనతీర్థ తత్త్వమున్. 79

ఉ. శ్రీగిరి పశ్చిమాశను బొరిం దగు ద్వారము వారుణాలయం
బై కరిపుర్ వహించు మహితావని యద్ది యలంపురాఖ్యతో
భోగిసురానురేంద్రమునిముఖ్య నుతం బయి పొల్చు, నమ్మ! యా
శ్రీగిరిఁ బోలు తీర్థముఁ బొరిం గన సాధ్యమె యుజ్జగంబులన్ ?? 80

శా. శ్రీకల్యాణద, మాశ్రితావనము, గౌరీనాయకావాస, ము
ర్వీకైలాసము శ్రీధరాధరముతోఁ బెంపందు నం బోల, ము
ల్లోకంబందును దీర్థరాజ మెది పొల్చున్? దానికిం దీటదే;
యాక్రమస్థలమందుఁ దీర్థములు పొల్పారున్ ఘనప్రఖ్యమై. 81

శా. ఆ తీర్థంబులు భూతకోటికి శరణ్యంబుల్, సమస్తాఘదు
ర్భీతిప్రాభవహారకంబు; లటులన్ వెల్గొందు తీర్థాళిలోఁ
ఖ్యాతిం జెందినయు, శ్రేష్ఠమై, లదసవర్గాంభోజపత్త్రేక్షణా
ప్రీతిం గూర్చును బాపనాశము జగజ్జేగీయమానంబుగన్. 82

ఉ. దంపతు లేకవస్త్రమును దాల్చి, మెయిం దిలకల్కమున్ శరీ
రంపు నలుంగు వెట్టికొని, బ్రహ్మశివాద్యుపాశ్రితపాళియాజ్ఞ దా
పెంపునఁ దానమాడి, విధి పేర్మిని దైవతతృప్తి సల్పి, వై
లింపనటుల్, మారున్ జలకలీలలఁ బూజలఁ జేల్పఁగా వలెన్. 83

గీ. ఆవేట లోకోపకారార్థ-మై సుమంగ,ళుల కెలిమిని మంగళవస్తు-వుల నొసంగి,
పార్వతీదేవి దరిఁ జేరి, భక్తి మీఱ-వందన మ్మిడి, పల్కెఁ-బ్రార్థనంబు. 84

శా. "తల్లీ ! యాశ్రితకల్పవల్లిరో ! భవత్పాదాబ్జముల్ భక్తిసం
సల్లీలాగతి డెంద మొంద భజియింపం బూనితిన్ ; నా శ్రమల్
దుల్లంజేసితివా, నాకుఁ బాపముల చేటుం బాపి, మే ల్పేర్మి రం
జిల్ల న్నాకును మంచి సంతతిఁ గటాక్షింపం గదే? శాంకరీ!! " 85

ఉ. అంచును బ్రార్థనం జేలిపి, యవ్వల, గోవును, భూమి, పైఁడి, నే,
యంచుల వస్త్రముల్, గుడము, సాదగ దానము లొప్పఁ జేల్ప, లా
భించును సంతు ; సం తోదవు పిమ్మట, నేయి, తిలల్, ప్రవాళముల్
కొంచెక యీ వలెన్ బయిఁడి, గుమ్మడికాయయు, భాండముం దగన్. 86

ఉ. బంగర మిన్ని చోటులను బల్కఁగఁబడ్డది ; యెల్ల చోటులన్
బంగరు దాన మిచ్చునెడ బంగరుకొండయె పోలి రాదు ; కా
నం గడు రాగిడబ్బు లిడినం గడుఁ గూర్చును బైఁడి దాన మీ
యం గర మొప్పు పున్నెమును, నందున బంగరు వొల్చియుంమటన్. 87

ఆ. వె. కంబలంబు నింకఁ - గార్పాసవస్త్రంబు,
మఱియు నొగిని ముద్గ - మాషచణక
ములను, బాపనాశ - మున దాన మిదు వేళ
ద్రోణపరిమితి నిడఁ - దొఱరు ఫలము. 88

శా. పైసం జెల్పిన రీతి, శక్తికొలఁదిన్ బాపాంతకం బన్న తీ
ర్థానం దానము లాఁడు దంపతులు మే ల్సంతానముం గాంచెద,
ర్గాన, స్నీవును, నీ మనోహరుఁడు, నీ రాణం బొనర్పంగ, సం
తానంబుం గను వారు సర్వజగదంచత్పాత్రులన్ బుత్రులన్. 89

గీ. అనియు మైత్రేయముని పల్కు-నాలకించి,
శీలవతి భర్త భద్రాప్వు-తో లలి నన,

నతఁడు భార్యతోఁ జేరి పా-పాంతకాఖ్య
తీర్థమునఁ దాన మాడె భ-క్తి లగ మదిని. 90

గీ. దేవుఁ బూజించి, పార్వతీ-దేవిఁ గొల్చి,
దానధర్మంబు లిడియు, ను-ద్దామసుకృత
ఘనులఁ, బుత్రులఁ గనె వంశ-కరుల, శూర
వరులఁ, గీర్తిభరుల, భూత-పాపదరుల. 91

క. అని వారుఁ డద్రికుమారిక, కను నసువున సూతుఁ డపేట-ననియు మునులతో
ననియె "నల పాపనాశన, ఘనతీర్థముఁ గొల్వ వలయుఁ-గా! మన!" మనుచున్.

క. ఈ పాపవినాశనతీ, ర్థాపారశ్రీకథ నోగి - నాలించిన వా,
ర్వ్రేపఠియించిన వా, రిఁక, నోఁపిక లిఖియించు వారు-నొందుదు రిష్టల్. 93

ఉ. పాపవినాశనాఖ్యఘనపావన తీర్థకథానకంబు నే
రోఁపికమైఁ బఠింత్రో? యిఁక నొప్పఁగ విందురో? సంస్మరింత్రో? వా
ర్పాపము లెల్లఁ బాసియు, నభంగురభూతలసౌఖ్యజాలముల్
ప్రాపుగ నంది యాలఁ గొను వారలు ముక్తిచిరంటికామణిన్. 94

అశ్వాసాంతపద్యములు.

సీ. చెలఁగి మీ కడుపున జ్యేష్ఠుండ వై పుట్టి,
జ్యేష్ఠాఽఽదృతిని జోల నెనసినాఁడ;
అఁదందు గురుల పాదారవిందంబులఁ
గొలిచి, యించుక తెల్వి నొలసినాఁడ;
అవధానసత్కవిత్వానూనతం బూని
దేశదేశంబులఁ దిరిగినాఁడ;
రాజరాజులకన్న రహి మించు గౌరవ
భోగవైభవములఁ బొందినాఁడ;

గీ. కామినీసంగతిని గాయ - గాచె మేను;
తనయుఁడును బుట్టె; నిఁకఁ గోరఁ - దగిన దేది
పొనరఁ గొటుఁబవసతియుఁ - ముక్తిదప్పఁ?
దనర నివి యిం! డహో తల్లి-దండ్రులార!! 95

మ. పటిమన్ ముక్తిసతీమణీ శుభపదప్రాప్తిన్ వినీతాళికిన్
ఘటనం జేల్పెడి మేలి దైవము, సమగ్రశ్రీకరం, బుజ్జ్వల
న్నిటలాక్షానలదగ్ధమార, మగపుత్రీభాగ్యసందోహ, మె
క్కటి, న న్నాయజళంభులింగ మెలమిం గాఁపాడఁ దీవింపుఁడీ!! 96

మాలిని. కలితసుగుణులారా! కంధిగంభీరులారా!
లలితకరుణులారా! శ్లాఘనీయాత్ములారా!
దళదమలినకంజా-తాక్షసద్భక్తులారా!
విలసితయశులారా! విస్ఫురన్మూర్తులారా!! 97

గద్యము.

ఇది శ్రీ... వేంకటస్వామి గుప్తచే విరచింపఁబడిన
శ్రీమద్భస్మేశ్వర పురాణంబునందు ద్వితీయాశ్వాసము
సంపూర్ణము.

—————

శ్రీరామచంద్రాయనమః.

శ్రీజోగులాంబా బ్రహ్మేశ్వరాభ్యాన్నమః.

శ్రీ బ్రహ్మేశ్వర పురాణము.

తృతీయాశ్వాసము.

క. శ్రీమజ్జోగులనామాం, బామానసనాథ బ్రహ్మ-భవభవహరప
త్త్వామరసాఽఽశ్రితులారా! యో మాతరపితరులార! - యురుగుణులారా!

వ. పేర్మితో వినుం; డనంతరంబు సమస్తలోకవశంకరుండు, సర్వశుభంకరుండు శంకరుం డాశ్రితాభయకరి, పాలితకింకరి యగు శాంకరి కానతి యొసంగిన భంగిని భవాఽటవీకుఠారం బగు నైమిశకాంతారంబునందు నిఖిల పురాణ వ్యాఖ్యానవైఖరీసమేతుం డయిన సూతుండు శౌనకాదిమునిపుంగవసంఘం బున కి ట్లెఱుంగున నెఱింగించె. 2

తీర్థసేవనపద్ధతులు.

శనివారము - పాపనాశనతీర్థము

సీ. అకలంకులార! కంజాక్షుండు కటకల-గ్న మున నుండఁగఁ గొల్వఁగ నగు వార
తీర్థంబులను గూర్చి తెల్పెద; వినుఁ డయ్య! మునులార! మీరలు పూన్కి మీఱ
శనివాసరమునాఁడు సరగఁ బాపవినాశ - తీర్థంపు సేవతో నర్థి మొదలు
గావిం, పసఁగ నల కంజాక్షసుశదిన-మున నరుం డుదయమందునను లేచి

గీ. కాలకృత్యనిర్వహణము-గడచు పిదప, బంధుమిత్త్రులతోఁ గూడి, పాపనాశ
తీర్థమున కేఁగి, సంకల్ప-దివ్యగతిని,స్నాన మొనరింప,నఘముల్ దీ-రాన సమయు.

గీ. స్నాన మనుడు, సంధ్యావంద-నంబుఁ జేల్పి, విధివెయిని బిత్రుయజ్ఞంబు - వెలయఁజేసి
యఖిలసంపద లిడఁ గల-యల్ల పాప, హరణతీర్థమహాత్మ్యంబు-నాలకించి. 3

గీ. పిదప, వేదవేత్త, కుటుంబి, విజ్ఞతముఁడు,
నయిన బ్రాహ్మణోత్తమునకు, నాప్తులోను
గాఁగ దానముల్ శక్తిని - గల తెఱఁగున
నిడియుఁ, నింటికి నేతెంచి, యాశభక్త
వితతికిం భుక్తు లొసఁగియుఁ, బిదప దంప
తులు భుజించి, యా రోజు నం-దునె మన నగు. 4

ఆదివారము—కలకలేశ్వరతీర్థము.

గీ. భానువాసరంబందును, భక్తి మెఱయఁ
గలకలేశ్వరతీర్థంబు - కడకు వెసలి
లసర నట స్నానముం జేల్పి, తన్మహాత్త్వ
కథ వినియుఁ, బితృతర్పణ - కం బొనర్చి. 5

గీ. శక్తికొలఁదిని దానముల్ - సల్పి, కలక
లేశ్వరాఖ్యశంకరుని బూ-జించి, యింటి
కరుగుదెంచి, దంపతిపూజ - జేరపు నెడలఁ
బుత్రపౌత్రసర్వార్థముల్ - బొనరు; నిజము. 6

క. అల కలకలేశమునకు సురలు, జేక్కులుఁ, గిన్నరులుఁబ-రఁగఁ దమ కాంతా
తిలకంబులతో రాఁ, ద త్కాలకలశుతి దానికి నల - గణ్యాత గలిగెఁ. 7

గీ. అచేట జలకంబు లాఁడి, యా-హరుని గొల్వ
నఖిలపాపాల్ పటాపంచ-లగు, శుభములె
సఁగును, గోర్కుల్ ఫలించును, సంతతియును
దప్పకొప్పును సజ్జన-తతులు వొగడ. 8

గీ. పరివ్రాతకురారవుం డగు-భైరవుండు
తగ వినిర్మించె నీ మహా-స్థలముఁ దొల్లి;
నిచట రుద్రాభిషేకంబు, నిఁకను దుర్గ
పూజఁ జేల్ప, సర్వార్థముల్-ముక్తి గల్గు. 9

శా. "కాలాకారుఁడు, భస్మదేహుఁడు, జటాగ్రాగామొల్లసన్మస్తుఁడు
ద్వేలాభీలతరాఘహర్త, యఖిలోర్వీదేశికుండుర్, కపా
లాలంకారలసత్కరుండు, నుదయోదారుండు, దిగ్వస్త్రుఁడౌ
ధీఁలిత్యమనన్కుభైరవుని భక్తిం గొల్తు నత్రాంతముర్." 10

శా. ఈ లీల న్నుతిఁ జేల్పి, భైరవుని సేవింపంగ నా వారి కా
భీలాఘౌఘపరంపరల్ దొలఁగి, యుర్విం బ్రాజ్యరాజ్యాదికో
ద్వేలశ్రీసుఖముల్ దలిర్చి, యవులర్ బేర్మిర్ విముక్త్యంగనా
శీలం బెల్లను గొల్లలాఁడ నెసఁగుర్, శిష్టాళు లగ్గింపఁగర్. 11

ఉ. భైరవు నంతికంబునఁ, బ్రవాళము, ముత్తెము, రత్న, మింక, బం
గారము, వస్త్రముల్ మొదలుగా నగు వానిని భక్తకోటికిర్
శ్రీరహిమీఱునట్టి శుభశీలురకుం దగ నీయ నౌను; మా
న్యోరుతరప్రదానమును నొయ్యనఁ జేయుఁగఁ బోలు నియ్యెడర్. 12

క. ఇది కలకలే శమహిమము, మదవతిరో! విన్న వారు, మఱిఁ జదివిన వా
రొప్పదలఁగ వ్రాసిన వారును, సదమలశుభము క్తులందఁ-బోలుదు రెలమిర్. 13

సోమవారము - సోమసిద్ధేశ్వరతీర్థము.

గీ. సోమవారమునాఁడు వి-శుద్ధమతిని, దుంగభద్రానది ం గడుర్-రంగుమీఱు
సోమసిద్ధేశతీర్థాన-సారిదిఁ దాన, మాడి, బ్రహ్మయజ్ఞముఁబిత్రు-యజ్ఞ మొగిని.

గీ. జేరిపి వేదవేత్త, కుటుంబి, సద్గుణుండు, నయిన భక్తునకుం బ్రష్థ-మన్ని విద్యా
మంబరంబుతో నొసఁగి, ఫా-లాక్షుఁగొల్చి, పిదప నాపాసనము సల్ప, వెలయు
నంతు. 15

మంగళవారము - అగ్నీశ్వరతీర్థము.

గీ. కుజదినంబున నెంతయుఁ-గూర్మి మీఱఁ
జేనియు, నగ్నీశతీర్థాన-స్నానసంధ్య
లాచరించి, కందుల ద్రోణ-మన్ని దాన
మిడియు, నటఁ బొల్చు శివుని బూ-జించి, భక్త
భక్తులను గొల్పి, యాల, గీ-మునకు వచ్చి. 16

గీ. దంపతులభోజనంబులం - దనరఁ గొల్పి
వారియాజ్ఞపై భుజియింప-వలయు ; నటులఁ
గ్రమముగాఁ జల్పు వార ల-ఖండమయిన,
స్వర్గలోకసౌఖ్యము గాంత్రు-సత్య మిదియు. 17

బుధవారము - భుజంగేశ్వరతీర్థము.

గీ. నరుఁడు బుధవాసరము దివా-కరుఁడు వొడము
టకు మునుపుగా భుజంగేశ్వ-ర మను తీర్థ
మున కరిగి, స్నానమును దాన-ములను బత్తిఁ
బొనరిచియుఁ, దీర్థమహిమంబు - వినియు, నలభు
జంగమేశ్వరుఁ బూజించి, శర్వభక్త
భక్తులనుగొల్ప, నిష్టార్థ - ములు ఘటిల్లు. 18

గురువారము - బ్రహ్మనారాయణతీర్థము.

గీ. దేవగురుదిన, మేకాగ్ర-భావ మొలయ, బ్రహ్మనారాయణాఖ్యతీ-ర్థమ్మునందు
దాన మాడి, తీర్థముకథల-నరగ వినియు, వచ్చి, బుధుల భుజింపఁజ-ల్ప, సిరు
[లెసఁగు.

మ. వెలయుం దేవనికాయమాన్య మయి పృథ్విన్ బ్రహ్మనారాయణ
స్థల ; మం దందముఁ జేంద మొంద వనికాసంఘాతరమ్యావనిన్

దొలి వాగీశ్వరుఁ డీశలింగమును సన్నుత్యంబుగా నిల్పె, న
ద్ది లలిం బాపలతాలవిత్ర మయి, ముక్తిం గొల్పు భక్తాళికిన్. 20

ఆ. వె. తాన మిందుఁ జేసి, దానంబులను భక్త, తతికిఁ జేసెడి జన-తతికి సుకృత
మతితరంబుగాఁగ-నతుకు, శైవపదవి-కలుగు, నిలనుసంపదలును జెలఁగు. 21

శుక్రవారము - శుక్రేశ్వరతీర్థము.

గీ. శుక్రదినము శుక్లేశ్వర-శుంభదముల
తీర్థమునఁ దాన మాఁడియుఁ, దీర్చి జపము
శివశివాశ్రితపూజలఁ - జేసి, దాన
ము లిడి, తీర్థకథను విని, బు - ధులకు భుక్తి
లొలయఁ జేయ, శుక్లేశ్వరుఁ - డొసఁగు ముక్తి. 22

శనివారము - పాపనాశనతీర్థము.

గీ. మందవారంబునందున్ - మరలఁ బాప
నాశమున భార్యతోడను - స్నానమాడి,
ఫలముఁగోరి,యుం దుండు న-భవునిగొల్చి
యోగ్యుఁడును, బ్రహ్మవేత్తయగా - నొకని దాన
తృప్తుఁజేసి, తీర్థకథ నా-లించి, బుధుల
కన్నవస్త్రదానముల మ-ర్యాదఁ జేల్పి,
యొక్క సద్భక్తునకు భృతి - ముందుపాత్ర
గుప్తముగ ఫలదక్షిణల్ - గూర్చి యిడిన,
బుత్రపౌత్రభాగ్యము గల్గుఁ; బొసర నిఁకను
భక్తులకు బీఁదలకు వెండి-బంగరముల,
నంబరంబు, నావులఁ, గంబ-లంబు విడిన,
నీ సుతీర్థపు శక్తిమై నెసఁగు ముక్తి. 23

గీ. ఇదియె వారతీర్థవిధాన; మింతిమిన్న!
అర్కుఁడు కటక మెనసిన-యపుడు సేయఁ,
బుత్రపౌత్రాది సర్వార్థ-ములు ఘటించు;
వ్యాధు లాధులు నెన్నని-నంతరించు;
శంభుసాయుజ్యమును గల్గు-సత్యమిదియు;
మఱియు, ని ద్వారతీర్థస-న్మహిమ శ్రద్ధ
మీఱ విను వారు, వినిపించు-వారు, వ్రాయు
వారు గాంతురు శివలోక-పదవి నెలమి. 24

క. స్కందపురాణమునందునఁ, బొందెడి శ్రీ శైలఖండ-మున, నపరద్వా
ర్మందేశరకథ, వారా, నందదతీర్థ మహిమకథ-న ల్వాగు నిదియున్. 25

మ. అపుడుర్వ్ శంభుఁ డదంభగుంభన సముద్యద్వాగ్విజృంభిక్రియల్
విపులాభీలతరాజవంజవమహాఽఽవేగప్రతీకారిగాఁ
జపలాక్షీమణి, కద్రిజాతకును, శ్రీశైలాపరాశాచరి
త్రపటుశ్రావణమందుఁ దెల్పె, నల తీర్థశ్రేణికతం బిమ్మటన్. 26

శా. ప్రాలేయాచలకన్యకా! వినఁగదే? బ్రహ్మేశలింగంబు శ్రీ
శైలశ్రేష్ఠపుఁ బశ్చిమాశ దగు ప్రాంచద్ద్వారమందుర్వ్ సము
ద్వేలశ్రీకరమై, త్రిలోచనమునై, తేజోమయంబై, కదుర్వ్
గ్రాలున్ మౌక్తికరత్నకోటి కనకప్రాకార మధ్యంబునన్. 27

అష్టాదశతీర్థములు:—

గీ. అల్ల పడమటిద్వారంబు-నాశ్రయించి
తీర్థరాజంబు లెన్నని-నర్థిఁ జెలఁగు
నవ్వి యఱువదినాలు,గిఁ-కందురొయొగ్య
మయినదష్టాదశనుతీర్థ-చయముమిగుల. 28

గీ. ఆలకింపుము, పార్వతీ! యల్లవాని
మహిమఁ దెల్పెద "ననుడు, న - మ హరుఁ గాంచి
"సరియె" యని, భక్తిమైఁ బల్కె, శంకరుండు
శాంకరిం గాంచి పలికె" శ్రీశైలమునకు. 29

(1) అంతర్గంగ.

గీ. అపరదిగ్ద్వారము నలంపు-రాఖ్య నొందె
నా యలంపురికిం దక్షి-ణాశఁ గ్రోను
దవ్వునం ద్రిలోకఖ్యాత-తత్త్వ మెనసి,
యొప్పుచుండు నంతర్గంగ-యురుమహిమను. 30

గీ. అద్రి పాతాళమునుండి-యవనిఁ గాంచె
వచ్చినట్టి దా శ్రీభోగ-వతియ ; కాని,
వేఱు కాదు సుమి! యది కా-న్పించి నంత
నే పటాపంచలై విచ్చు-వృజిన వితతి. 31

గీ. పొనర నని గన్న వారికి - ముక్తిగల్గు;
నందుఁ దాన మాడిన వారి - యఘము లణఁగు ;
నందు మునుకల నిడి, యట-నలరు బంగ
రంపు రంగు చెలంగు పు-రహరుఁ గొల్చి. 32

గీ. అవులఁ బితృతర్పణోర్వీసు-రార్చనములఁ
బొనరుచు జనము లైహికా-ముష్మిక సుఖ
ములను గాంతురు; తత్తీర్థ-కలితకథను
వినియు, నటఁ బొల్చు హరునకుఁ - బేర్మిఁ బూజ
సల్పి, శివభక్తవితతిపూ-జను బొనరుచు
నెడను సంతాన హాని రా, దిఁకను ముక్తి
కరతలామలకం బయి - క్రాలు; నిజము;
తీ రెసఁగు నిదంతర్గంగ-తీర్థమహిమ. 33

(౨) పావనాశనతీర్థము.

ఉ. దానికిఁ దూర్పునందు నరుదారెడిఁ బాపవినాశనంబు నా
జోను సెలంగు తీర్థము, విశంకటసంకటదాయకాతిఘో
రానలసామ్యపాపహర, మాశ్రితమానసికాంతకాంతికా౽
న్యానభయాపహం బగుచు, నొప్పుగ నాయువు శ్రేయ మీయఁగన్. 34

చ. పరమమునీంద్రసేవితము, పాపవినాశనతీర్థరాజ ; మ
బ్బురముగ గొడ్డురాండ్రు, మఱిఁ బొల్పుగ ద్వాదశవర్షవంధ్యలున్
మఱియును, నష్టపుత్రికలు, మానినిసంతులె కల్గు కాంతలున్
బొరిగను గొల్వ, వారలకుఁ బుత్రకు లొప్పఁగఁ జేయు నోలిగన్. 35

మ. తిలకల్కంబును మేనఁ బూసికొనియున్, దివ్యద్వినూత్నాంబరం
బులనుం దాల్చి, శివా౽౽శ్రితాజ్ఞ గొని, యింపు న్నెమ్మనం గొల్పి, గం
గ లలిం దానము లాడినట్లు మునుకల్ గావించి, శ్రీకంఠుఁ గొ
ల్చి, లసన్మానసభక్తియుక్తి చెలఁగన్ శ్రీనారసింహస్థలిన్. 36

శా. చేరం బోయి, విధిప్రకార, మల లక్ష్మీనాథునిం గొల్చియున్,
సారానందదుఁ, డాశ్రితావనుఁడు, తుంగాఖ్యాపగోదగ్దిశా౽
గారుం, డెంతయు నాకు నిష్టుఁ డగు నక్కంజాక్షుఁ డంచన్మనో
హారీష్టంబునుదీర్చుఁ గాత"మను నొప్పా మంత్రముం బల్కియున్. 37

(౩) దుర్గామాతృకాసన్నిధులు.

చ. అని యిటు జోత సల్పి, జలజాక్షుని వేఁడియు, నాల, దుర్గనుం
గనియు, విధిప్రకార మెసఁగంగను గొల్చియు, నాల, మాతృకా
ర్చనమును జేసి, పైనఁ బది చేడ్పుల దానములం బొనర్చి, వా
యనముల నిచ్చి, భక్తులకు హాయ్వగ భుక్తులఁ బెట్టఁగా వలెన్. 38

మ. అగరాట్పుత్రిక ! యిట్లొనర్చునెడ, సత్యం బౌ గతిన్ సంతతిన్
దగఁ గాంక్షింతియ కాక, కీర్తియు, సమస్తైశ్వర్యసుర్యత్వముల్

నుగముల్ గల్గెడు; నెల్ల పాపములు దుల్లుం బంచబంగాళ మై;
యగు శ్రీపాపవినాశనాఖ్యఘనతీర్థాంచన్మహాంబిద్ధియున్. 39

(4) ప్రథమబ్రహ్మతీర్థము.

శా. ఓ కాంతామణి! యల్ల పాపహరతీర్థోపాంతమం దొప్పు స
త్ప్రాకట్యం బగు తేజుతోడఁ బ్రథమబ్రహ్మస్థలం; బందు బ్ర
హ్మాకారం బగు లింగ ముండు; నది ము న్నంభోజగర్భుండు లో
కై కశ్రీకముగాఁ బ్రతిష్ఠ నిడె దేవానీక మగ్గింపఁగన్. 40

ఉ. అక్కడ స్నానదానముల నాచరణం బొనరించి, వేదస
వ్యక్కమనీయమానసము హార్వగు భక్తున కేని కేనియున్
మక్కువ దానముల్ సలుపు మానవు లెల్లనఘుంబు లేఁగియుం
బెక్కువ నెల్ల కోర్కులను వేక్కను గాంచి విముక్తి గాం త్రోగిన్. 41

(5) ఛాయామల్లికార్జునతీర్థము.

మ. అనఘుంబై, తదుదీచియందునను ఛాయాపూర్వ మా మల్లికా
ర్జునసత్తీర్థ మెసంగు, నందుఁ దనరున్ బ్రోద్యద్విచిత్రస్ఫుర
ద్ఘనవర్ణం బగు లింగ మెుం; డెవఁడు తద్భవ్యైకలింగంబు నో
య్యనఁ బూజించునో, వాఁడు శ్రీగిరిని దైవాలింగ నా లింగ మొ
య్యన సేవించుఫలంబు నొందు; నట ఛాయామల్లికాపూర్వ కా
ర్జునతీర్థంబునఁ దాన మాడి పూను, నచ్చోఁ బొల్చు శ్రీమల్లికా
ర్జును బూజించిన, నెల్లపాపములు దుల్లుం బంచబంగాళ మై. 42

శా. "సాలగ్రామము, నేయి, ముత్యములు" నా పేనొందు దానంబు లా
మే లౌ చోటనుజేయు వారు కడు నెమ్మిన్ బుత్రసౌభాగ్య ము
ద్వేలశ్రీగతిఁ గాంతు; రింకఁ దుది ముక్తిం గాంత్రు; నిక్కంబుగా;
వాలాపాతిగ మీనుతీర్థనుణి మాహాత్మ్యంబు చింతింపఁగన్. 43

(6) వేదాసంగమేశ్వరతీర్థము.

మ. తదుదీచీదిశయందు నందముగ వేదాతుంగభద్రామహా
నదు లొండొంటిని జేరుచోఁ దనరు లింగం బొండు, శ్రీసంగమా
ఖ్యదురుద్యద్వృజినాంతకంబు, వరదం, బత్యంత తేజోయుతం ;
బుదితం బా మతి నందు మున్క లిడి యుర్వన్, బ్రోద్యన్మహాభక్తిమైఁ
విదపన్ సంగమశంకరుం గొలిచి, పృథ్వీదేవతాదానముల్
పొదలం జేసినచోఁ గృతాఘములు దింపుం జెంది, నైలింప భ
వ్యదశాలాభము లంది, ముక్తిసతితో నైక్యంబుగాంచెం దగున్. 44

ఉ. ఈ విధిఁ గాంత లా శివుని నింకను నందు నెసంగు శాంకరీ
భావ మెలర్పఁ బూజలను బర్వఁగఁ దన్ప, సుమంగలీత్వముం
జీవము లుండు దాఁకఁ గని, చెల్వుగఁ బుత్త్రి లెసంగి, సంపదల్
నావిశి గాఁ దలిర్చెదు, రవారితమోక్షపదాఽతిరొగ్యతన్. 45

(7) గణికాసిద్ధేశ్వరతీర్థము.

శా. వేదాసంగమతీర్థసన్మహిమ దేవీ ! వింటి ; వింకం, దదీ
యోదీచిం బది సిండ్లదవ్వునను నెంతో భక్తిమై నప్సర
స్త్రీదివ్యత్కృతిమై నెలర్చుగణికాసిద్ధేశ్వరక్షేత్ర మీ
లోకస్తోమశుభాకరం బగుచుఁ బొల్చున్ సన్మహత్త్వంబుతోన్. 46

మ. తగ గంధర్వసతీవతంసము లటన్ దానంబు లాడంగ నొ
ప్పుఁ గడిచుం గర ; ముందు నుండెడి శివున్ బూజించి, యిం కందు డా
లగు లోకాంబికయా కుమారికిని వస్త్రాలంక్రియాదిక్యపూ
జఁ గడిందిం బొనరించి, యోగ్యుల కొగిన్ సత్కారముల్ సల్పినన్,
దగు న వ్వారల కెల్ల సౌఖ్యము, లిఁకన్, శైవావనీవాసమున్. 47

మ. గణికాసిద్ధినుతీర్థసన్మహిమవక్కాణింతు ; నాలింపు ; మం
దణుమాత్రంబు దొసం గెసంగని జలంబం దొయ్య నానాప్సరో

మణు లెంతేనియుఁ దానమాడి, ఫలసమ్యగ్వాసనాపుష్పముల్
మణిభర్మాదుల నం దెసంగు నుడురాణ్మాద్యజ్జటామండలున్
ఫణిమాలాయుతు, సాంబశంకరు నమస్కారార్పణంగొల్చి, ప
న్మణిమంజీరఝుళంఝుళారవముమై నాట్యంబులం జేల్చి, ని
ర్గుణుఁ డాదేవునకున్ ముదం బిడఁగఁ, దద్గోరాట్తురంగాదృతిన్
మణి యా తీర్థములందు నిద్ది ; సురవామాక్షుల్ తదీశాను కా
రుణికత్వంబున మేల్వరంబు గొని, యార్తుల్ వో మనంగాఁ దగెన్. 48

గీ. అగజరో ! యేరు తగ శాంతు-లై, జితేంద్రి
యు లయి, యీ తీర్థమందున - నోలి నేఁడు
రాత్రు లుపవాసముం జాగ-రములు సలిపి
భక్తిఁ బంచామృతాదులన్ - భవునకుం ది
వముల రాత్రులం బూజలఁ - బరఁగఁ జేతు,
రల్ల వారికి సిద్ధి చే-న్నారుఁ ; గాన
నలరెడి గణికాసిద్ధేశ - మనఁగ దీర్థ
రాజ మియ్యది ; విను ; ముదు-రాజవదన ! ! 49

క. స్నానము, దానము, శివస,న్మానము, జపముం, దపోవి-ధానము, నట న
త్యానందదమ్ములున్, మో,క్షానల్పఫలప్రదములు ; నంభోజముఖి ! ! 50

ఉ. స్కాందపురాణమందు, శివశైలపు ఖండమునందుఁ “బడ్మటం
బొందెడి క్రోవ గొప్ప”యని పొల్చెడిభాగమునందుఁదీర్థస
ద్బృందమహాత్త్వవర్ణనఁ బొరిం దగు నాఱవ కక్షి యిద్ది, దై
నందినమానవార్తివృజినప్రకరప్రమదాపహం బగున్. 51

(8) మోక్షేశ్వరతీర్థము.

మ. గణికాసిద్ధతలోత్తరంపుఁ బదియా కాండంబు లౌ దవ్వునం
గణనీయప్రభ మై, సుతీర్థనికరాగ్రణ్యంబు నై, దేవతా

ప్రణతంబై, యపవర్గదాయకనుతీర్థం బొప్పు మోక్షేశ్వర
ప్రణుతిం బొంది, సమస్తపాపవనదావజ్వాలికాకారతన్. 52

మ. అటఁ దానం బొనరించి, శుద్ధి గని, చంద్రాలంకృతుం గొల్చి, యు
త్కటతత్తీర్థమహత్త్వమున్ వినినచో, గాథాఘజాలంబులున్
మటుమాయంబగు ; ముక్తికామినియు "రమ్మా" యంచు బల్ పేర్మిఁ బి
ల్చటకుం బూనుఁ, ద్రిలోకియం దిది కదున్ సొంపారు నిక్కంబుగన్. 53

(9) భుజంగతీర్థము.

మ. తదువీచీదిశ నాదిశేషనియతస్థానం, బహిక్షేత్ర, మిం
పెదకుం గూర్చు నెసంగు, నందును భుజంగేశానలింగంబు, స
ర్వదివౌకస్తతిమూల మై, సదపవర్గశ్రీకరం బై, శుభ
వ్రజమై, వజ్రమయంబు నై, వరద మై, వ్యాళోరుమాలావిరా
జదనూనప్రభ మై చెలంగు రహి మించెం దుంగభద్రాతటిన్. 54

గీ. ఈ భుజంగేశ్వరు నోగి సేవించి, యీను
తీర్థమునఁ దగు తానతిని నొసంగి
భక్తులను గొల్వ, నిష్టలాభమును, బుత్ర
పౌత్రలాభమున్, ముక్తిలాభమును బరఁగు. 55

గీ. అట్టి దాత లావృత్త్యపేతాపవర్గ,
పదము గాంతురు, శేషాహి - భవ్యకృతిని,
బరఁగు శ్రీభుజంగేశ్వర-పదము మహిమ,
దీని వినిచితి ; నింక, నే-దేని విందొ ?
తెలుపు "మని పార్వతిని మహా - దేవుఁ డడిగె." 56

ఉ. అందులకున్ నగేంద్రతనయామణి శంకరుతో ననున్:—"ప్రభూ !
పొందుగ నింకనొక్కడయి పొల్చెడి తీర్థపు సన్మహత్త్వముం
గ్రందుగఁ దెల్పుమా ! "యనుడుఁ గాలగళుండు వచించె నవ్వు, డో
సుందరి ! చాల సొం పయిన చోటును దెల్పెద, నాల కింపుమా !!" 57

(10) బ్రహ్మనారాయణక్షేత్రము.

(11) మణికర్ణికాతీర్థము.

(12) ప్రయాగతీర్థము.

గీ. బ్రహ్మనారాయణక్షేత్ర-వరముఁ గూర్చి
మఱియు మణికర్ణికను గూర్చి, మగువమిన్న!
మున్ను తెల్పితి, నెంతయు మిన్న లంచు
ఇఁకఁ బ్రయాగతీర్థము నాల-కింపు; మగజ!! 58

చ. అట నరిశంఖపంకజగదాఽఽఢ్యకరుండును, వైజయంతికౌ
త్కటమణీయుక్కిరీట కనకాంబరయుక్తగళ స్థలీశికః
కటియుతుఁ, డానమద్వరదగణ్యాశుభాభయదుండు వొల్చు స
త్పటుతఁ బ్రయాగమాధవుఁ డుదారతరాఘునిదాఘు మాఁగఁగన్. 59

ఉ. అల్ల ప్రయాగలో జలక మాఁడి, రమాధవుఁ గొల్చి, పాపపుం
దల్లడ మీఁగ, నాలఁ, బితృతర్పణముం బొనరించి, ప్రస్థమా
త్రోల్లసితప్రమాణ మయి యొప్పెడు సెన్గలు, గోవు, నొక్కభ
క్త్యుల్లసితాత్ముఁ గొల్చి యిడ, నొందును వారికి మోక్షసంపదల్. 60

శా. ముల్లోకంబులలోఁ బ్రయాగము యశఃప్రోల్లాసముం జెందు, భా
స్వల్లీలాప్తిఁ జెలంగుఁ దుంగ యిట, నా సద్వాహినిర్ మున్గియుర్
బెల్లావైభవ మొప్ప శ్రీహరిని సేవింపంగ నా వారికిం
దుల్లుం బాపపరంపరల్ సుజనకోటుల్ 'మేలు మే'లం చేసన్. 61

(13) దేవద్రోణీతీర్థము.

శా. దేవద్రోణిని గూర్చి వింటి మును; హో దేవీ! తదీయోత్తరా
శావిశ్రాంతిని నగ్నినాథ మనఁగా సల్లింగ మొప్పొందుఁ; ద
ద్భావంగమ్యత నాలకిం-చితివి; స్కందప్రోక్త శ్రీశైల స
ద్భావేంద్రేతరదిక్కథం బొలుపు వొందన్ సప్తమం బిద్దియా. 62

(14) శుక్లేశ్వరక్షేత్రము

గీ. వింటి శుక్లేశ్వరక్షేత్ర-వితతమహిమ ; మెట్టితీర్థంబు లద్దాని - కేటి సాటి ?
యజ్ఞఫలముల మించెడు-నట్టి ఫలము, నిచ్చుఁ గాశికాపురితోడ-నెనయు నద్ది.

(15) నాగభోగేశ్వరతీర్థము.

గీ. దాని కుత్తరంబందునఁ - దనరుచుండు, నాగభోగేశ్వర మని ను-శ్రీ గణించు
తీర్థరాజ మాశ్రితుల కి-ష్టార్థములను, గరతలామలకము సల్పుఁ - గలది గరము.

శా. అం దందంబునఁ బొందు నీల మయి, రమ్యంబై, ప్రశాంతంబునై,
చందచ్చందనశీతలం బయి, జలేజాతారిచూడామణీ
సంసేవ్యంబు, ఫణీంద్రభూషణ సమంచల్లింగ, ముల్లోలపా
ప్రాంథత్వాపహసూర్యబింబతుల నోదారత్వవిస్తారమై. 65

మ. ఆట స్నానం బొనరించి, నాగవలయున్ హ ర్షొప్ప నర్చించియున్,
నిటలాక్షాశ్రితపాళి మేలుపాదలన్ సేవించినన్, సంతతో
త్కటసంపన్నతయున్, ప్రజావితతియున్ దైవాజి, యంతంబునం
బటు వొప్పేర్మిని ముక్తికాంతయు పరింపం బొల్చు నిక్కంబుగన్. 66

వ. మఱియుం బ్రస్థము గోధుమలను సెనగలను వస్త్రంబుతోడ సజ్జనునకు నర్యోప నొసంగుట శివానుగ్రహఫలంబును బెంపొందించును, సంతానం బును, సర్వార్థంబులను సమకూర్చు, నీ మేలి చోటి కత సదివినను వినినను దొసంగులం దొలంగింమను, బుత్తిముత్తులం గూర్చు, నిత్యాది నాగభోగేశ్వర తీర్థ మాహాత్మ్యంబుఁ గత వినిపించినాఁడ. 67

(16) సోమసిద్ధేశ్వరతీర్థము.

గీ. సోమసిద్ధేశతీర్థ వి-స్ఫురితమహిమఁ
దెల్పినాఁడ ; నింతీ ! యయ్యా-ది రహి మించు
నాగభోగేశమున కుదీ-చీగతిగను
సకల పాపహరణము, కామ్య-దయకరమ్ము. 68

(17) ప్రవాళలింగము.

చ. నలువుగ దానికుత్తరమునందు న నాదవతీ తటంబునన్
బొలుచుఁ బ్రవాళలింగము, సమున్నతభక్తి యజించు వారికిం
జెలఁగెడు కామితంబులను జేర్చియు, ముక్తిసతీమణీకరం
బెలమిని గూర్చు సంగమమహేశ్వరనామక మై తలిర్చుచున్. 69

(18) నాదావతీ తుంగభద్రా సంగమక్షేత్రము.

శా. ఆ నాదావతి తుంగభద్రయును సాంగత్యంబునుం గాంచువో
స్నానంబుం బొనరించి, సంగమశివున్ సంపూజనం జేల్పినన్
నానాపాపవిమోచనంబును, సమంచత్కామితావాప్తియున్
మానొందం దగు, ముక్తికామినియు సన్మానించు నవ్వారలన్. 70

చ. పరమరహస్య మిద్ది యగుఁ; బార్వతిరో! వినిపించినాఁడ; నీ
పరమశివస్థలంబునను భక్తులకుం ధరణీప్రదానముం,
గరవున బీఁదవారలకు నల్వగ నన్నపు దానముం, బొరిం
జేరపిన, నెల్లపాపములు జేరున జారును మాడి వీఁడియున్. 71

మ. ఇది యాలించినఁ బున్నె మబ్బు; నిటపై, నీ రీతి నింతీ! వినం
గదె? నాదావతి తుంగభద్ర యటు సాంగత్యం బగున్ చోటి కీ
శదిశన్ బొల్చు శుభస్థితిం గలక లేశఖ్యాతతీర్థం; బటన్
బొడలున్ లింగము శుభ్ర, వృభగ, మెఱిగిం బ్రోద్యన్మహాజ్వాలికా
స్ఫుదతేజోయుత, మిష్టకామ్యఫలదంబున్, ధూతపాపౌఘమున్. 72

శా. స్కాందంబందున, శ్రీగిరీంద్రమహిమం జొనొంద నా వారణా
శం దైవాలు కవాటపుం బెరిమ నెంచేం బొల్చు రీతిన్, రహిం
బొం దౌ సప్తమభాగ మిద్ది; మతి నింపుం జేసి యష్టాదశా
స్పందోదారసుతీర్థరాజముల సన్యత్వంబు తెల్పంబడెన్. 73.

ఆశ్వాసాంతపద్యములు.

మ. ఇది బ్రహ్మేశపురాణ నామకముగా, నే వేంకటాఖ్యుండఁ జే
ల్పుఁదగున్ సత్కృతియందు, మూఁడవది యాశ్వాసంబు; నాతల్లిఁదం

డ్రి దివంబందున దీని కారణమున న్నిత్యంబు దైవాఱఁగా,
సదయుం డా వారుఁ డొప్ప, వ్రాసితి రసజ్ఞశ్రీకృపాలబ్ధికై. 74

మ. పరమేశానమనైకమానసులు! దివ్యల్లోకికాముష్మిక
స్ఫురణానూనను ధర్మకర్మరతులు! నుశ్లోకంబు మీ రొంద, నా
చరితం బెంతయు ధన్యతం బొరయఁగా, స్వాతంబునం దెంచి, యి
త్తెఱఁ గేపార రచించినాఁడఁ గృతి మాతృశ్రీ పితృశ్రీయుతుల్. 75

శా. "ఆయుష్యంబు కరంబు నల్పము కలిన్; బ్రాంచద్గతిం జన్మముం
గేయం బై పొలుపొందఁ జేయుటకు భక్తిం బార్వతీశార్చనం
జేయంగాఁ దగు" నంచు మీ గుఱుతు నర్థిన్ సద్రసాలంక్రియా
శ్రీయుక్తిన్ రచియించినాఁడ నిది; మాతృశ్రీ పితృశ్రీయుతుల్. 76

గద్యము.

ఇది శ్రీ తుంగభద్రానదీతీర విరాజమాన కందనవోల్నగరమందిరుండును, శ్రీమ ద్వేంకటేశ్వర కరుణాకటాక్షవీక్షణానందిత హృదయారవిందార్య వైశ్యరత్న దోమాన్వయపయఃపారావార రాకాసుధాకర గోవిందార్య తత్సహధర్మచారిణీ కోటాంబికామణీ నందనాగ్రజుండును, శ్రీరామ చంద్రపాదారవింద మరంద పానేందిందిరాయమాన మానసుండును, సరస కవితారచనాభిప్రాయుండును, సకలసుధీజన విధేయుండును, నానాదేశబుధానీకప్రదత్త శ్రీమదాంధ్ర విద్యావాచస్పతి, సాహిత్య సరస్వతీ, విద్యా వినోద, కవిభూషణాది బిరుదాదృతుండును నగు వేంకటస్వామి గుప్తచే రచింపఁబడిన శ్రీమద్భీమే శ్వర పురాణంబునందుఁ దృతీయాశ్వాసంబు.

శ్రీరామచంద్రాయనమః.

శ్రీజోగుళాంబాబ్రహ్మేశ్వరాభ్యాన్నమః.

శ్రీబ్రహ్మేశ్వరపురాణము.

చతుర్థాశ్వాసము

క. శ్రీమద్వేంకటగిరిపతి - కోమలతరపదజలరుహ-కుంఠితభక్తి
ప్రామాణ్యాహృదయులారా ! నామాతరపితరులార ! నయమతులారా !! 1

వ. దయతోడ వినుం; డవ్వుల సర్వ్వలోకవశంకరుండును బాలితకింకరుండును
నయిన శంకరుండు శాంకరిం గాంచి, యీ ఫక్కిని వక్కాణించె, నట్లు
నైమిశాటవిని శౌనకాదులకు సూతపౌరాణికవతంసంబు దెల్పె. 2

మ. అగజా ! దేవి! వినంగదే? నిజగుణం బాలించు మాత్రానఁబా
పగణం బాఁపెడు శ్రీనగాపరదిశాద్వారం, బలంపూర్ణమా
ఖ్యగురుక్షేత్రము సన్మహత్త్వమును జేయ్యం దెల్పెదన్:—దాని దా!
నుగమప్రక్రియ లెల్ల సూరులకు నిచ్చన్ మెచ్చు నచ్చంబుగన్. 3

శ్రీమద్బ్రహ్మేశ్వర లింగము.

మ. ఆట బ్రహ్మేశ్వరలింగ మొప్పెడి, నజుం డాలింగము న్నిల్పె, న
త్కటమౌ భక్తిని "శంభు! శంకరుఁడ! శ్రీకంఠా! మహాదేవ ! స
త్పటలారాధిత! సర్వగా! శివ ! సురాధ్యక్షా ! నతుల్ నీ"కటన్
పటుభావం బగు మంత్రముం జేదివి, సంప్రార్థింపఁగా నొప్పుగన్. 4

వ. ఆప్రార్థనామంత్రం బెట్లనిన, 5

శ్లో. హర! శంభో! మహాదేవ! విశ్వేశాఽమరవల్లభ!
శివ! శంకర! సర్వాఽఽత్మన్! నీలకంఠ! నమోఽస్తుతే! ! 6

నవబ్రహ్మలింగములు.

చ. అటులఁ జతుర్ముఖాజనిచితాభవలింగసమర్చనంబు ను
త్కటమతిఁ జేయఁ బోలు; నవకంజభవుల్ తగ నిల్పినట్టి వా
నిటలతటాక్షలింగములు నిస్తులవైభవ మొప్పి యొప్పు, ని
చ్చట భవబంధమోచనవిశంకటశక్తియుతంబు లై కడున్. 7

శా. (1) బాలబ్రహ్మశివుండు, (2) నర్కుఁడుఁ, (3) గుమారబ్రహ్మముల్, తారకా
ఖ్యాలీలుండును, (5) విశ్వనాథుఁడును, (6) బద్మాఖ్యాకుఁడున్, (7) గారుడ
శ్వేశాహారుఁడు, (8) స్వర్గనాయకుఁ, డిఁకన్ (9) వీరుండనంగా నవ
శ్రీరాజీవభవప్రతిష్ఠితము లర్థిన్ లింగముల్ శైవముల్. 8

జోగుళాంబిక.

మ. హరి బ్రహ్మేశుఁడె విశ్వనాయకుఁ, డలంపూ రల్ల వారాణసీ
పురి, యా భాగీరథి తుంగభద్ర యిది, సంపూర్ణంబుగా నిక్క; మీ
తెఱఁగి ట్లొప్పెడి; నింక న య్యెడను సద్విఖ్యాతచారిత్ర మే
ద్తెర నొప్పారెడి జోగులాంబ సతి భక్తిం జేరి, భక్తావళుల్. 9

శ్లో. లక్ష్మీస్వరూపేఽఖిలపుణ్యదాత్రి! పుత్రప్రదాత్రీ! తవదృష్టిమాత్రాత్
కరాళవక్త్రే! కరుణాలవాలే! భజామిత్వాం జోగుళనామధేయాం. 10

పయినిశ్లోకమునకుఁదెల్గు.

గీ. "శ్రీస్వరూప!సమస్తను-కృతప్రదాత్రి!దృష్టిమాత్రేఁ బుత్రులఁజెలం-గించు తల్లి!
రో! కరాళముఖి! కరు-ణాకరమతి! సారిది నిన్ను భజింతును; జోగుళాంబ!!"

గీ. అనెడి భావముగల మంత్ర-మమరఁజేదివి, జోగులాంబను ప్రార్థించి-శుద్ధమతిని,
జెంది, యామెకృపను జెందు-శిష్టాలకును,సకలవాంఛితంబులు దీఱు-సత్వరముగ.

వీరభద్రుఁడు.

న. పిమ్మట శ్రీవీరభద్రుని సన్నిధానంబును జేరి, 13

శ్లో. హేవీరభద్ర ! హరపుత్ర ! సుదీర్ఘమూర్తే
దక్షప్రజేశకృతయజ్ఞవినాశకారిన్ !
శంభోర్జటోద్భవ ! మహాహవకోపమూర్తే !
కందర్పసుందరవపుర్వ్యసనాదికారిన్ !!" 14

పయిశ్లోకమునకుఁ దెనుఁగుపద్యము.

మ. "శితికంఠోరుకనజ్జటాభవ! మహాశ్రీకాత్మ! దక్షప్రజా
పతిదీవ్యద్ఘనయజ్ఞనాశక! రిపుప్రాంచన్మహాధైర్యప
ర్వతసంపాటనభీకరాహవరుషారావప్రకారార్భటీ
యుత! దేవా! సుకుమారమారహరణోద్యోగప్రచండాకృతి
ప్లుత! నిన్నెంచెద; భక్తవందిత! యుదంశూ! వీరభద్రప్రభూ!! " 15

న. అనెడి భావంబు గల మంత్రంబుఁ జదివి, యతని సేవించి, జటేశ్వరుని గొల్చి, విఘ్నేశ్వరునకు నమస్కారంబు గావించి, శివాలయంబు వెల్వడి త్రిమూర్తులకు జోత లిడి, యచేటనె వేంచేసియున్న సూర్యనారాయణ స్వామికిఁ బూజానమస్కారంబు లొనరింపవలయు, ఇ దెల్లఁ జేయుట మోక్షప్రదంబు; 16

ఉ. పుణ్యము, మోక్షమున్, శుభముఁ బొందఁగఁ జేయఁగఁ బొల్చు భాస్కర
ప్రోన్నతతీర్థరాజమయి పొల్పెసలారు నలంపురంబునం
దున్నసమస్త దైవతమహోన్నతరూపములం భజించి, భ
క్తి న్నళినాంబకారి దగు దేవళమందున నుండి వచ్చియున్. 17

ఇతరదైవతములు

ఉ. అక్షయరీతి శైట నరుదారెడు దైవపకోటి వేటి, కా
మాక్షి, సమస్తలోకచయహారి మహామహిమాభిరామ, న

త్యక్షయభక్తి మ్రొక్కియును, నవ్వలఁ జండికఁ మున్నుగా నటఁ
బక్షతి లేని రీతిఁ దగు వేల్పులఁ గొల్వఁ దగుఁ యథామతిఁ. 18

శ్రీలక్ష్మీనారసింహులు.

ఉ. అవల నారసింహుని సదంతిక మందియు, నాదిమ
ధ్వావరణాతిదూరుని, దరారికరాంబుజు, నబ్జవాసినీ
శ్వానజతేజభాస్కరుని, బద్మదళాక్షుని, నల్ల దేవతా
దేవుని, దీనబాంధవు నుతించియు, నందున వెల్గు మాధవీ
దేవికి, నాదిశక్తికి నతిం బొనరించియు, నాల, నిందిరా
దేవి చెలంగుదండ కరుదెంచి నమస్కరణంబుఁ జేల్పియుఁ. 19

శ్లో. వాఙ్మయే! త్వంహరేఃపత్నీ, సర్వసంపత్ప్రదాయకే!! 20

వ. అను మంత్రంబులో న మహాలక్ష్మీదేవిని నుతించి, యామెకు సంతృప్తిని గల్గించి, మాధవీశక్తిం జేరి, నలువది రోజులో, యుందుసగంబో, యుప వాసం బుండి, దేవిని బూజించి, పుత్రసంతానలబ్ధికై ప్రార్థించినవో, నా దేవేరుల యనుగ్రహంబునం జేసి తప్పక పుత్రసంతతి గల్గుఁ; దత్సమయంబు నందు జ్ఞాను లయిన భగవద్భక్తులకు సజ్జనులకు, భోజనమజ్జన స్రక్చందన తాం బూల జాంబూనదాంబరా భరణాదిమర్యాదలం బొనరించి, వీల్కొలందిం దక్షిణ లొసంగవలయు, వారి యాశీర్వచనంబు నీప్సితార్థసిద్ధికిఁ దోడ్పడఁ గలదు. 21

శా. ఈ రీతిం దగ నైమిశాటవిని మానీంద్రుండు సూతుండు చె
న్నారం బల్కె నమందసుందరముకుందాకారతం; దుంగభ
ద్రారాజత్తటవారుణ స్థలనుతీర్థ బ్రహ్మశంభుక్రమ
స్ఫారశ్రీగిరి పశ్చిమాఽలఘుతరద్వారప్రభావంబునం,
దో రాజాననలో! మఱొక్క విషయం బొప్పార నాలింపుమా!! 22

ఆ. వె. మిగుల నుత్తమంబు - మేటి రహస్యంబు,
తీర్థమహిమ మిద్ది - తెలిసినట్టి
జంతు వెద్దియేని - జరయు మృతియు లేక
యొసఁగు, మోక్షపదము - నెనయు ; నిజము. 23

ఆ. వె. ఒరుల కేరికేని-నొప్పఁ జెప్పఁగరాని, యీ రహస్యము విని-పించుచేంటి
భార్య వయిన నీకుఁ ; బరమ సాధ్వీమణీ ! కాన, దీని శ్రద్ధ-గల్గివినుము.

తుంగభద్రా మాహాత్మ్యము.

శా. శుక్లద్వాదశి, నూర్జమాస మెవఁడుర్ జొప్పొంద, సంసారదు
ర్వ్యక్లబ్యాంతకమల్లికార్జునకుభృద్రాడ్వారుణాశన్ మహా
త్వాక్లిన్నప్రభ, దుంగభద్రను గడుం బాటెం జలంబాడుఁ, బా
పక్లేశంబులు వానిఁ దప్పితరులన్ బాయుర్, సుకంబబ్బెడిన్. 25

సీ. ఆలుఁబిల్లలును లే కల్లాఁడు వారును, నగ్నిసంస్కృతి హీనులయిన వారు
శ్రాద్ధకర్మములేక రహిఁ జెడ్డ వారలున్, బిండోదకాల్ లేక యుండు వారు
అగ్నిలోపలఁ బడి, యసువు లీఁగిన వారు, భృగుపాతమునఁ జేసి నగిన వారు
నీటిలోపలఁ బడి నీల్గిన వారును, మృగతతిచేత నీలిగిన వారు

గీ. విష, పశు, కిరాత, చండాల-వితతిచేత
మృతిని గాంచిన వారలు ప్రేతరూప
మూని, యంతరిక్షమ్మునం-దూఁగుచేంద్రు
బహులకష్టమ్ముతోడఁ; బర్వతకుమారి! ! 26

మ. ఆటులం బొల్చెడి పాపివారల కులంబం దొప్పనేఁడేని, సు
త్కటపుణ్యప్రభ తుంగభద్రను రహిందానంబు లాఁడంగ, ని
ష్పటుపుణ్యంబునఁ ద,త్తదీయయువతీ, వంశస్థులున్, వారివా
రటనుండిం గను వారు దేవపదలాభానూనసౌఖ్యంబులన్. 27

గీ. తుంగభద్రాతటంబునం-దునను భక్తి
తో గయాశ్రాద్ధములు చేయఁ-దొడఁగు వాఁడు
తనరఁ బితృదేవతలఁ గూడి-వనజవైరి
ధారిలోకంబునందు నం-దంబుఁ జెందు. 28

సీ. తుంగభద్రాతీరరంగంబునందు రం - గారు శ్రీమధరాపరావకాశ
విలసితద్వారాన వెలయు గోపీజన-ప్రియుని శ్రీకృష్ణు సేవించియును, దు
లాపూరుషాఖ్యసత్కా-ర్యమయుక్తి శక్త్యను - సారదానంబును జేల్పునట్టి
సంకల్ప మెదయందుఁ జేల్పఁగా వలయును; ముక్తిస్థలిన్,గయాభూమియందు

గీ. గంగ యమునయుఁ గలియుచోఁ, గడఁగి ధర్మ
పు మెపవ యగు కురుక్షేత్రానఁ, బొరిని దండ
కాటవిని, నైమిశవనభా-గంబునందు,
బదరికాస్థలంబున, హిమ-వన్నగమున. 29

గీ. ఇంక మేదినిఁ గల్గు నె-న్నేనిఁ జోట్ల
దానధర్మంబులను జేయఁ-గా నెసఁగు మ
హాఫలము తుంగభద్రాస-దాపగాజ
లంబునం జేసినం గల్గు-డంబుగాఁగ. 30

గీ. సూర్యుఁడు కటకరాశిని-జొచ్చినపుడు
శ్రీనగాపరాశాస్థలిం-జెలఁగు తుంగ
భద్ర నీ ర్మట్టినంతనే-పరఁగఁ బ్రతిది
నమును గంగ నొక్కెఁడుకా-లమగు వఱకు
మునుక లిడిన పుణ్యం బది-పొందు; నిజము. 31

క. గంగాయమునాసంగమ, రంగస్నానంబు వత్స-రము సల్పు ఫలం,
బుం గల్గుఁ దుంగభద్రా, మంగళనదిని రవిసంక్ర-మపు టొక మున్కన్. 32

వ. మఱియును, శూర్పాకారము, నివృత్తియును, గంగాపాతాళసంజ్ఞకభాస్కర

క్షేత్రము (శ్రీశైలము)ను లోకంబునందు నసమానతీర్థరాజంబు; లీ యలంపురి
యును భాస్కరక్షేత్రంబ; దీని పడమటిదెసను బద్మాకరంబు గలదు; 33

మ. పడఁతీ! యే నరుఁ, డర్ధరాత్రమున దివ్యత్తీర్థమం దిందు నె
క్కుడు భక్తిం జలకంబు లాడి, శుచి యై, గో మెంద సంధ్యాదికం
బడరం జేల్పి, శరీరమంతటను భస్మాలేపనం బూని, యొ
క్కఁడుగా నూరికినిం బ్రదక్షిణమునుం గావించునో, వాని కా
మృడలోకంబున వాసమొప్పు, ఘననూరిప్రస్తుతప్రక్రియన్. 34

శా. స్కాందశ్రీకపురాణమందు, నిది శ్రీశైలాపరాశాకథా
బృందబ్రహ్మశివాభివర్ణనము నాఁ బెంపొందె భాగంబు తా
నందంబై నవమంబుగాఁ, దొలి నుమానారీమణింగూర్చి, య
ర్ధేందూదారకిరీటయుక్తుఁ డను న; ట్లింక ల్ల సూతుండు న
స్పందప్రక్రియ శౌనకాదులకు శేపం దెల్పుచేందంబునన్. 35

తీర్థమాహాత్మ్యము.

శా. ఈ తీర్థంబుల, వారతీర్థచయమం దేఁడింట నే స్త్రీలు సం
జాతప్రీతిని వారవారమును స్నానంబుల్ పొన; ర్త్రల్ల వార్
జాతిన్ వంధ్యలె యయ్యు, సంతు గలుగున్; బ్రాంచద్దరిద్రత్వంపుం
భాతిం బొల్చెదరేని, సంపదలతోఁ బర్వంగ నా హార్వగన్. 36

సీ. నలుకొలంబులవారు నలువుగా నీతీర్థ-ముల మున్క లిడఁ, బాపములు నశించు;
పలుకఁబడ్డ తెఱంగు పరఁగంగ, వారతీ-ర్థస్నానములఁ జేయఁ దనర వలయు;
ఆతీర్థములయందు నేతీర్థమునఁ గాని, స్నాన మాఁడంగ మనంబునందు
సంకల్పమానంగఁ జేసినంతమాత్రనే, రాజత్వసంసిద్ధి యోజఁ గల్గు;

గీ. ఎల్ల తీర్థములను మున్క-లిడెడు వారు;
బ్రహ్మహత్యాద్యఘములేని-బాసి, యిహము

నందు రాజ్యంబును, బరంబు-నందు ము_క్తి
గాంతు రెంతయు మోదంబు-గడలుకొనఁగ. 37

ఉ. శాంతియు, దాంతియుం, ధృతియు, సత్య మిఁకన్, శుచి, లోనుగాఁగ న
త్యంతలసద్గుణంబులు గలట్టి మహామహుఁ డైన బ్రాహ్మణున్
సంతసమొప్పఁ గొల్చియును, జయ్యన మేల్కాపిలంపు టావు న
త్యంతముఁ బేర్మి నిచ్చునెడ, నయ్యది కోటి మడుంగు లొప్పెడున్. 38

గీ. బ్రాహ్మణుం జంపిన పరమ-పాపి యయినఁ,
బడఁతి జెదిపిన యత్యంత-పాపుఁ డయినఁ,
దల్లిఁ దండ్రిఁ దునిచిన పా-తకియు, నీను
తీర్థముల మున్క లిడిన, ము-_క్తిని గడించు. 39

గీ. వారి కిహమున సర్వసం-పదలు గలుగుఁ,
బరమునందును మోక్షంబు-పరిఢవిల్లుఁ,
బుత్రపౌత్రాభివృద్ధియుం, బొరిని జెలఁగు
నెవ్వ రీ తీర్థవరము సే, వింతు రెలమి. 40

సీ. వే యేల? కాంతను, విప్రుని, దల్లిని, దండ్రిఁ జెదిపిన పాతకుఁడె యయినఁ,
బరసతితోఁగాని, వైదికసతితోడఁ-గాని రమించిన కలుషి యయినఁ,
బరమనీచవ్యాధిబాధల నెంతయు, దుర్వ్యథ లందెడు దోషియయినఁ,
బ్రేతభూతపిశాచబేతాళదుర్గ్రహ-వితతిబాధితుఁ డగు నెకలి యయిన,

గీ. ఈ సుతీర్థంబులందున-నెసక మెసఁగు
భ_క్తిమై మున్గు మాత్రన-పరమయోగ్యుఁ
డింద్రియవిజేత యయి, ము_క్తి-నెనయఁ గాంచు;
నిందు సందియ మే యుండ; డిందువదన !! 41

దుర్గాదేవి.

గీ. భూతబాధ గల్గిన వారు-పారి నలువది,
రోజులు జితేంద్రియు లయి, పా-ల్పుగ నిల శయ

నింపుచు, హవిష్యభోక్తలై, యెలమిఁదీర్థ,
ములమునుగుచు దుర్గను గొల్వఁ-బొనర వలయు. 42

ఉ. ఈ ఘనతీర్థరాజముల నెంతయుఁ బోలియు, సర్వదేవతా
శ్లాఘకుఁ బాత్రమైనవి, యిలాతలమందున నెందు నేని లే,
వో ఘనవేణిరో! యిఁకను నుండవు, తొల్లిని లేవు, వీని పు
ణ్యౌఘముతోడ సాటియగు నొయ్యన వీని సుపుణ్యరీతియే. 43

మ. ప్రతితీర్థమ్మున, రేయి రెండు తరు లొప్పన్ స్నానముం జేసి, భ
క్తతతిం దానములిచ్చి కొల్చియును సంభావించు న వ్వారికిన్
శితికంఠాంతికలాభమున్, మఱియుఁ దచ్ఛ్రీకంఠసన్మానముం
గుఱుకం బొప్పు ఘటిల్లు సర్వదివిషత్కోటిప్రణుత్యంబుగన్. 44

గీ. పశ్చిమద్వారతీర్థదీ-వ్యజ్జలముల, మును-కలిడి, శివదర్శనం-బును బొనర్చి,
యును, గదాధరుఁగొల్చి, రు-ద్రోరుపదము, గొల్చి, శ్వేతగిరిని గాంచి, గురు
మతిమెయి,
శ్రాద్ధముల నిడ, నవి గయా-శ్రాద్ధతుల్య,మగుచుఁ బితరులకున్ ముక్తి-నలరఁ
జేయు. 45

గీ. పితరులఁదలంచు దినములన్-వెలయ నొక్క,-సారి-నలరఁ బంచారామ-సత్ప్రదేశ
దర్శనము సేయ నగు; నవ-తామరసజ, లింగముం గాంచేఁ బాపముల్-తీఱఁ
గలవు. 46

శ్రీజోగుళాంబ.

గీ. అపరదిగ్ద్వారమున కు త్త-రాశయందు,
నిర్బతి దగు మూలగాఁదగి-నెగడు నొండు
బిలము, బ్రహ్మాదిదేవతా-వితతిసేవ్య
మాన మగుచుఁ, గృతేము క్తి-గాన మగుచు. 47

ఉ. ఆ బిలమధ్యమందు సకలాతిశుభాభరణాభిరామ యై
శ్రీబహుళాంగిరై, కనదరిప్రముఖాయుధయుక్తహ స్తతే

జోబలయుక్తి, మంగళవిశోభిమనోజ్ఞ ముఖారవిందరై,
వేఁ బరఁగుర్ సమస్తనురవిశ్రుతసౌఖ్యద, జోగులాంబయుర్. 48

గీ. ఒగిని దర్దేవికిని షోడ-శోపచార
పూజలను జేయఁ, దరతరం-బునను దనరు
వారితోడ ముక్తినిఁ గాంచేఁ-బరఁగు; నమిత
వరద యా జోగులాంబ దా-భవ్యకృపను. 49

శ్రీబ్రహ్మేశ్వరతీర్థమాహాత్మ్యము.

మ. అలఁ బ్రహ్మేశ్వరతీర్థమం దెవఁడు తాఁ బ్రాణంబులం బాయు ? వాఁ
డెలమిం గాంచు శివాంతికాప్తి; యిఁక, బ్రహ్మేశాలయంబందు నె
ప్డాలయుర్ వారలు ముక్తి గాంత్రు, మదిలో నొప్పొందిరో? లేకరో?
యలచో నొండొక నాడె యుండినను, మోక్షావాప్తి; ప్రాణేశ్వరీ !! 50

సీ. బ్రహ్మేశ్వరక్షేత్రపదమందు శ్రాద్ధాది-కార్యముల్ సేత మోక్షప్రదంబు;
శనివారము త్రయోదశిని శివలింగముఁ-జేసినర్, శివుప్రదక్షిణములయినఁ,
జండీప్రదక్షిణసత్కృతియేనియుఁ-బరపినఁ, గైలాసపదవి గలుగు;
బిల్వపత్రములతోఁ జెల్వుగా శంకరుఁ-బూజింప సకలాఘములు దొలంగు;

గీ. స్కందనుపురాణమందున-గ్రథిత మయిన
శ్రీకుధరపశ్చిమద్వార-రీతి దశమ
భాగకథ యిది వినినను, వ్రాసినను, ని
హామున సుఖముఁ, బరమున మో-క్షాప్తి గల్గు. 51

ఆశ్వాసాంతపద్యములు.

మ. తగ బ్రహ్మేశపురాణమందును జతుర్థం బైన యాశ్వాస మి
ద్ది; గడించిం దగు దోమ. వేంకటనుధీదీవ్యత్కృతిశ్రీక మై,
నిగమానీకమహాపురాణచయనిర్ణిద్రస్తవౌఘార్హ మై,
నుగమంబై, యపవర్గభవ్యపదవీ శోభానుసంధాన మై. 52

మ. "పరమేశానకథానకం బయిన యీ ప్రాంచత్కృతిన్, సజ్జనా
దరణీయాకృతిమై కృతిం దగ భవద్ధన్యాంఘ్రికంజాంకిత
స్ఫురణన్ మించేఁ బొనర్ప, నైహికసుఖంబుల్ ముక్తియుం గల్గు"నం
చిర వా రీతి నిటుం బొనర్చితి; గరం బింపార నాలింపుఁడీ !! 53

ఉ. నా కృతిలోని నైపుణి ఘనం బగు కీర్తిని దానుగా నె బల్
మీకును గూర్చు నంచుఁ గడిమిం దలపోయను; గాని, తద్గతా
స్తోకశివేట్కథాకథనశుంభదనూనసుకారణంబునన్
బ్రాకటకీర్తి మీకు దయివాఱెడు; నేను నిమిత్తమాత్రుఁడన్. 54

మ. కరుణానూనతరంగభంగికయశఃకల్యాణపల్యాణు లౌ
పరమేశుండు భవానియుం దయను, "రావా? పోవ?"యం చాదృతి
స్ఫురణంబల్కఁగ, నింకనుం దమరిలోఁ బూర్ణైక్యముం జెందఁ జే
యు రీతిం బొల్చెడి మీ కృపారసము మా కొప్పీదె? యస్మద్గురుల్ !! 55

మ. దయయున్, ధైర్యము, సత్యమున్, శమమనస్థైర్యంబు, లాడంబరా
మయదూరత్వము, సంపదల్, సిరియు, సద్వ్యక్కీర్తి మర్యాద లెం
తయు మించన్ భవదీయసత్కృప యఖండం బాటచేనే కదా ?
నయకారుణ్యనిధుల్! మదీయజనకుల్! నానానుధీమానితుల్!! 58

గద్యము.

ఇది.........వేంకటస్వామిగుప్తచే రచింపఁబడిన శ్రీమ
ద్బ్రహ్మేశ్వరపురాణంబునందుఁ జతుర్థాశ్వాసంబు.

శ్రీరామచంద్రాయనమః.
శ్రీజోగుళాంబాబ్రహ్మేశ్వరాభ్యాన్నమః.

శ్రీ బ్రహ్మేశ్వర పురాణము.

పంచమాశ్వాసము.

క. శ్రీమద్వేంకటరాట్పద, తామరసైకాలయ సుహృదయులార! యశ
స్సీమంతిన్యుపలాలన, ధామాంబాజనకులార! తతమతులారా!! 1

వ. అవధరింపు డనంతరంబున, 2

రసాసిద్ధ చరిత్రము.

ఉ. శంకరుఁ డద్రిజాతఁ గని చేయ్యాన నిట్లు వచించె; న మ్మెరయిన్
బొంకము మీఱ సూతుఁడు, ప్రపూతుఁడు, బుద్ధిసమేతుఁ డందు ని
శ్శంకత శౌనకాదిమునిసత్తములం గని నైమిశాటవిన్
బింకము గల్గ శ్రీగిరిపవిత్రచరిత్రముఁ దెల్పె నొప్పుగన్. 3

ఉ. శ్రీగిరి పశ్చిమస్థలిని జెన్నలరారు నలంపురంబునం
బాగు చెలంగు దేవళము బాగుఁ దొలిన్ విలసత్సమాఖ్యభూ
భాగవరుండు విష్ణుముల పా లొనరించె" ననంగ, గౌరియున్
వాగమృతంబు లొల్క నల ఫాలవిలోచనుతోడ ని ట్లనున్. 4

శా. "ఓ లోకేశ్వర! ప్రాణనాథ! శివ! శంభో! దేవ! దేవేశ! మీ
రోలిం బల్కిన దేవళంబు నట నేఁ డొప్పారఁగాఁ గొల్పె? వాఁ
డే లా గా నరనేత విష్ణుమిడె? నా కీ లాగు సర్వంబు ను
ద్వేలం బౌ కరుణన్ వినం జలుపుమా! వీనుల్ వినం గోరెడిన్. 5

ఉ. అందులకున్ హరుం డను; "శివా! వినవే! కృతకాలమందు సం
క్రందనుఁ డాదిగాఁ గల సురల్, మఱియున్, ఘన మా పురాణముల్

పొందుగఁ బల్కినట్లు మునిముఖ్యుఁడు సూతుఁడు శౌనకాదు లిం
పొందఁగ నైమిశాటవిని సూక్తిమహత్త్వము మీఱ ని ట్లనెన్. 6

ఉ. "మేరయమాశయందుఁ గడిమిం దగు జాహ్నవితీరమందుఁ జె
న్నారు నసీనదీతటిని హర్మ్య చెలంగెడుఁ గాశి ; తత్పుర
శ్రీరమణీయరీతి వివరింప నిలింపమునీంద్రకోటికిన్
వారక యెంతయత్నపడినం దర మంచు వచింపఁ బోలునే ?? 7

ఉ. ఆరమణీయపట్టణ ముదారధరాతలమందు భర్మప్రా
కారచిరత్నరత్నమయగణ్యసుతోరణమండితంబు నై
సారసపత్త్రినేత్ర జలజాసనవాసవముఖ్యభవ్యబృం
దారక సేవ్యమాన మయి, నల్వ గనున్ విభవాభిరామమై. 8

మ. జటులున్, జోగులు, సిద్ధులున్, గములుగా సద్భక్తిమైఁ బొల్చి, యె
ప్పటికిం గొల్వ, ననల్పవైభవముతో బాగొందెడుం దత్పురో
త్కటనాథుం డగు విశ్వనాథుఁడు, జగన్నాథుం, డుమానాథుఁ డ
చ్చోటఁ గారుణ్యసనాథుఁ డై ప్రమద మెచ్చం బొల్చు భవ్యాఽఽకృతిన్.

ఉ. పొందుగఁ దెల్వినింగలిగి, పూర్ణతరం బగు భక్తిమైఁ జిదా
నందుని విశ్వనాథుని గనం దగి, యర్చన సేయు వారు దై
నందినసేవ్యమానమదనాంతక మా శివలోక లాభముం
జెందుదు ; రిద్ది విశ్వపతి సేవఫలంబు, నుతింపశక్యమే ?? 10

మ. అల గంగాతటినీతటీవిలసితం బౌ వారణాసీ పురిన్
దొలి నొప్పెన్ సుమతీసమాఖ్య, వనితాస్తోమైక రత్నంబు, ని
స్తులదీవ్యత్పతిదేవతామణి, యొకం జొప్పొందెఁ దద్భర్త శం
భులసత్పాద నవారవింద మధుపంబో నాఁగ, ధీగణ్యుఁడై. 11

ఉ. ఆ యమలాంగి యా సుమతి యందముఁ జందము ని ట్లఁటంచు నే
న్యాయముతోడ నేనిఁ దరమా ? కవిమండలికిన్ వచింపఁగా

నీ యిలయందు నెందున? నహీనశదీయ మనోజ్ఞతాహతిన్,
బాయక పుష్పసాయకుని బారికి దేవతలే వెతల్ గనన్ ?? 12

చ. పదియును నెన్మిదేండ్ల దగు ప్రాయములో నల యింతిమిన్న యొ
ప్పారదన సమాంగకప్రకలితో త్తమయౌవనయుక్తయై, సమం
చదమలహావభావమహితాదరణప్రచురోపచారస
మ్మదితనిజేశమై, సుగుణమోదితసర్వబుధప్రకాండయై. 13

వ. మఱియును, 14

ఉ. నందనముం బొనర్చు నల పంకజనేత్ర నిరంతరంబు సం
క్రందనముఖ్యదైవతశిరస్థకిరీటసముల్లసన్మణీ
బృందపరిష్క్రియామితపవిత్ర చరిత్రపదారవిందని
ష్యందిమరందతోషిత నతాశ్రితపాలికి, నిందుమౌళికిన్. 15

మ. నిరతం బా సతి కాశికాపురమునం జెన్నొందు శ్రీవిశ్వభ
ర్త రహిం బొల్చు శివాలయంబున కొగిం దా నేగి, యెంతేనియున్
సదనూనం బగు భక్తితోడ, బహుధా సన్నుత్యనీకంబులన్
ముద మొందించును విశ్వనాయకు, సమస్తప్రార్థసంధాయకున్. 16

చ. అనుదిన మట్టు లా సతి యుదారసుభక్తిని వచ్చి మ్రొక్కుచేం
డినఁ, గని, విశ్వనాయకుఁడు డెందము నందము వొంది, యొక్క నాఁ
డొనరెడు పేర్మిఁగన్పడియు, "నో తరుణీమణిరో! భవన్మనం
బునఁ గల కోర్కిఁ దెల్పు, నది పొల్పుగఁ దీర్చెద"నంచుఁ బల్కఁగన్. 17

ఉ. అమ్మెయిఁ జెంత నిల్చిన యుమాధిపు, శంకరుఁ గాంచి, యామె పూ
ర్ణమ్మగు భక్తితోడ నతులం బొనరించి, యఖండముక్తిలా
భ మ్మిడియున్, భవవ్యథలఁ బాపెడి శంభుని గాంచి, పుత్రలా
భ మ్మిడుమంచుఁ గోరె, నల పద్మను దమ్మిడి గోరుకైవడిన్. 18

ఉ. అందుకు "వల్లె" యం చేని, పురాంతకుఁడందునె మాటు నొందె; నా
నుందరి "యట్టులే తనకు సూనుఁడు పుట్టెన యేని, దీపముల్

పొందుగ నేతితో నునిచి, పోలు నివేదన లొప్పు పూజ శం
డేందుధరుంగుఱించి పొనరింతు నటంచు వచించె బ్రెముక్కుగన్. 19

వ. పిమ్మట,

మ. తగ న క్కామిని శంభుసత్కృపను సంతానంబునుం గాంచుటన్
నుగమోదారచరిత్ర, పుణ్యవతి నాఁ జొప్పొంద నా నొక్క కాం
త గనంజొల్చియు, బుత్రలాభమునకై యుల్లంబునం గోర్కి హె
చ్చేఁగ, న య్యాంతి వితంతు వెంతయు నెదన్ సద్భక్తి రక్తిం దగన్. 20

శా. శ్రీవిశ్వేశ్వరు దేవళంబున కొగిం జేరంగనై, భక్తిమై
సేవం జేల్పె వితంతువామె యచేటన్ జెన్నొందు విశ్వేశ్వరున్
దేవాధీశ్వరు; నందు కాతఁ డెద నెంతే సంతసం బంది, తా
నా వామేక్షణకుం గనంబడియుఁ, "గాంతా! నీదు కోర్కె?" మనన్. 21

శా. పౌనఃపున్యముగా నతుల్ నుతులు సల్పంబూని, యా నారి, "శం
భో! నారాయణ ముఖ్యవందిత! నమఃపుంజం బిదే చేసెదన్,
నూను న్నా కొకనిం గృపం గొలుపు, మా చొప్పైన, నీరాన దీ
పానీకం బిడి, నిన్నుఁ గొల్తు;" ననె నా యంభోజపత్త్రాక్షియున్. 22

మ. అది యాలించి, సనాతనుండును, సమస్తామ్నాయగేయాత్ముఁడున్,
త్రిదశాధీశ్వరముఖ్యవంద్యుఁ డగు నా శ్రీకంఠుఁ డింపార, నా
నుదతిం, బుణ్యవతిం బొడంగనియు, "నా శోభన్ రహిం బుత్రకుం
డొదవు న్నీకు" నటంచుఁ బల్కి, యటనే యొందెం దిరోధానమున్. 23

ఉ. ఆపయి న వ్వితంతువున కా యగజాధిపు నంశఁ జేసి ని
ష్పాపుఁడు పుత్రకుం డొ, కఁడు జన్మము నొందె శివాంకధారియై;
పాపములేశ మిందునను బర్వదు; కాని, పురంబునంతటన్
"పాపినిరా" యటంచు నపవాదము మించె దదంబుజాక్షికిన్. 24

ఉ. "రండల మేఁటి, పుణ్యవతి యంకుఁదనం బొనరింపఁ బుట్టెఁ బు
త్రుం డితఁ"డంచుఁ, దత్సుతుని దోరముగా జను లాడఁగాఁ, గదున్

"రండ సుతుం" డనం చేసెడి నామము వానికి రూఢి యయ్యె, దే
వుం డొకరుండు నా మెయిను సుల్లములం గను వారు నిక్కమున్. 25

శా. వాఁ డా కుజ్జి పదేండ్ల వాఁ డయి, మతిం బా గొంది, యం దందునన్
"శ్రీఁ డొఁ బూర్వనువాసినీసుతుఁ"డనన్ విఖ్యాతి త న్నొంద నా
జాడం గాంచి, కరంబు గుంది, జననీసాన్నిధ్యముం జేరి, బల్
గాఢంబైన విషాదవేదనను వక్కాణించె నక్కాంతకున్. 26

ఉ. "అమ్మరో! నన్ను "ముండకొడు"కంచు వచించెద రెల్ల వారు గ్రా
మమ్మున; నాకు నద్ది చెడు మాఁట యనంచును నేఁటిదాఁక న
ర్థ మ్మెఱుఁగ నంద లే; దటులఁ దజ్జను లాడెడి నిందకెల్లఁ బా
త్రమ్మను నేను గాఁ దగు కతమ్ము వచింపఁ గదమ్మ! మ్రొక్కెదన్." 27

వ. అనవుడు. 28

చ. తొడరఁగ నవ్వు డా సతి సుతుం గని పల్కెఁ; "గుమారకా! యొగిం
బుడమిని నీవు పుట్టు నల మూలము శంకరు చెంత కేఁగియే
యడుగుము? యాతఁ డే కల యుదంతము నంతయుఁ జెప్పు"; నాఁగ, నా
బుడుతఁడు శంభు సన్నిధికిఁ బోయి, నతుల్ నుతులుం బొనర్చినన్. 29

చ. శివుఁడు కనంబడంగ, నల శ్రీగళుఁ గాంచియుఁ, గుజ్జి మ్రొక్కియున్
మివులఁగ సన్నుతించి, "కడిమిం జననీమతిమేర కిందు నీ
దవు దరిఁ జేరినాఁడను; భవా! దయ నాదు భవంబురీతి బల్
సువిశదమైన పేర్మి దగు చొప్పునఁ జెప్పవె; నీకు మ్రొక్కెదన్. 30

చ. అనవుఁడు, శంకరుండు దరహాసమనోజ్ఞముఖారవిందుఁడై
తనయునిఁగాంచి పల్కె; "బుడుతా! జనకుండను నీకు; నాదు నం
శను జనియించినాఁడవు; రసన్ "రససిద్ధుఁ" డనఁ టన్న పేరు నీ
కినయును; నాదు కోర్కియు రహించెడు నొక్కటి; నీవు దానినిన్
బనిగొని తీర్పఁగా వలయుఁ బాయక, పాపఁడ వైన యందుకున్." 31

వ. అనవుడు, 32

గీ. అట రసాసిద్ధుఁ డభవు పల్కాలకించి
"యేమి యాజ్ఞ ? " యని యడుగ, నీశ్వరుండు
పలికె బాలుని గాంచియుఁ - బ్రచురమధుర
జలదగంభీరదివ్యభాషణముతోడ. 33

సీ. "ఈ వారణాశికి నెనయ దక్షిణమందు
శ్రీశైలకుధరంబు చెలఁగుచుండు ;
దాని పశ్చిమదిశాద్వారంబునందు బ్ర
హ్మేశుండు పాల్పడి నింపుమీఱు ;
నీ వటకు వెడలియుఁ, నెటెని బ్రహ్మేశ్వరు
నకును దేవాలయం బొకఁ డపూర్వ
తరనైపుణీశోభితమ్ముగా నిర్మింపఁ
జేయుమా ! "యని పల్క, శివుని గాంచి,

గీ. కుజ్జి కేల్మోడ్చి, "తండ్రి! నాకు నిటువంటి
యాన తిడినావు ; ధనము లేనట్టివాఁడ!
బాలకుఁడ ; నాకు నదిసాధ్యపడునె ?" యనఁగ
దరహసితముఖుం డగుచు శంకరుఁడు పలికె. 34

మ. "అట, బ్రహ్మేశుఁడు, జోగులాంబికయు, విఘ్నాధీశుఁడుర్ భైరవుం
డెటనుం గీర్తిని గన్న పార్వతియు, వర్తింతు ; రమ్మటి నీవు వే
నటకుం బోయియుఁ, వారికి న్నతులఁ జేయర్, వార ప్రేమైకలం
పటవృద్ధీతి రసానుకూలలనుగొల్వం బొల్తు, రెంతేనియుర్. 35

ఉ. నీ వట కేఁగి వేఁడ, నల నిష్ఠులదైవత జాల మెంతయుర్
భావుక మైన పేర్మిఁ గన, భవ్యతరం బగు శక్తి యప్డు నీ
కావహిలుర్ ; దదాదృతిని నాదటఁ గార్యముఁ దీర్తు వీవు ; పొ
మ్మా ! వహి నాదు మాట వినుమా ! యనుమానము మాని, పూనుమా ! ! 36

పుణ్యవతి నీటి దీపములతో విశ్వనాథుని బూజించుట.

మ. అని పున్నాగతరుస్థలస్థుఁడు శివుం డంతర్హితుం డయ్యె; నం
తను, నద్దేవుని యానతిన్ శిరమునం దాఁ దాల్చి, గేహంబు సే
రి, నెఱిన్ దల్లికి నల్లరీతి యన, నీరేజాక్షి య క్కాంత య
ప్డనుమానింపని భక్తికి మెప్ప, గిరికన్యానాథ సంప్రీతిగన్. 37

గీ. నీటితో వేయి దీపముల్ - నిలిపి, యిసుక
నిడియె నైవేద్యముగ; నల - నీరు నూనె
యయ్యె, నిసుక శర్కర యయ్యె, నామెను దొలి
నవ్వి నట్టిరు మదిని జింతను గనంగ. 38

మ. ఇటు లా కామినిచే సమర్చనము నెంతే శంకరుం డొందు పి
మ్మట, బాలుండు హరార్చనానిరతుఁ డై మవ్వంబుగా నెమ్మదిన్
నిటలాక్షానుమతిన్ వహించి, యది పోణిం దీర్చ, యామ్యస్థలీ
పటలాంచన్ముఖుఁ డై చనెన్ బెరిమమై బ్రహ్మేశ్వరుం గాంచెఁగన్. 39

వ. ఆ రసాసిద్ధుండు బాలుం డటు సనిచేని, 40

మ. పరఁగం జేరె సురాసురప్రణుతమున్, బ్రహ్మేశ్వరావాసమున్
బరమామ్నాయని కాయగేయమును, విద్వన్మండలీమండనా
దరమున్, సంసరణాబ్ధితారణగుణోద్యత్తుంగభద్రామహా
సరిదంచత్తటమున్, మదిం జెలఁగు దోసంబుల్ ప్రశాంతిం గనన్. 41

మ. ఇది శ్రీస్కాందపురాణమందుఁ గల శ్రీపృథ్వీధ్రపూర్వోత్తరా
శఁ దగం జెల్పు సుభాగమందుఁగడు నంచద్రీతి నొప్పారెడున్
బదొకొండో దగు పాలు; వేంకనను నే వ్రాయన్, రసాసిద్ధ మం
చుఁ దగున్ దెల్గునను ప్రబంధకవితాసంభత్ప్రకారంబునన్. 42

మ. అటు లా బాలుఁడు శ్రీగిరీంద్రవరుణాశాంచన్మహాక్షేత్ర మె
క్కటిమైఁ జేరియు, బ్రహ్మశంకరుని, విఘ్నాధీశ్వరున్, జోగుశా

పటుశక్తిఁ, గిరిజాత, భైరవుని, సద్భక్తిం దపోరీతియు
త్కటతం దన్ని, నతుల్ నుతుల్ సలిపి తద్భవ్యాంతికం బందునర్. 43

రసాసిద్ధుఁడు రసార్థమై దేవతలను వేఁడుట.

సీ. "బ్రహ్మాదివంద్యాయ, బ్రహ్మేశ్వరాయ, దే-వాదిదేవాయ, తుభ్యన్నమోఽస్తు;
విఘ్నేశ్వరాయ, పాపఘ్నాయ, కరిరాజ-వదన పద్మాయ-తుభ్యన్నమోఽస్తు;
అఖిలాండకోటినియంత్ర్యై, మహాజోగు-లాంబికాయై చతుభ్యన్నమోఽస్తు;
అగరాజకన్యకాయై, దేవపతిముఖ్య-వందితాయై చ త్యుభ్యన్నమోఽస్తు;
గీ. భైరవాయ, దిగంబరా, యారవాతి
భయగతారిబృందాయ తు-భ్యన్నమోఽస్తు
శ్రీకుధరయామ్యభాగవ-ర్తిష్ణు భవ్య
దేవతాభ్యో నమో" యంచు-నా విమలుఁడు. 44

చ. కరముల మోడ్చి నిల్చి, సదఖండతరం భగు భక్తితోడ, నో
నిరుపములార! కాశిపురి నిస్తులరీతిని విశ్వనాయకుం
డోరిమ వచించినట్టు లిట నొయ్యన దేవళముఖ్య రహింపఁ జే
య రసము నిం; డొసంగు నెడ, నమ్మెయిఁ జేల్పెదమీ మహాఽఽదృతిఁ.

రసలబ్ధి.

సీ. అనవుడుఁ వారు మహాహ్లాద మొంది, ర-సాసిద్ధునకును రసంబు నిడిరి;
తలనుండి బ్రహ్మేశుఁ, డొలయంగ నాభినుం-డి గణేశుఁ, డెడమ కాల గిరి జయును,
మోముఁ దామరనుండి మొగి జోగులాంబయు, వడిఁ గుడి తొడనుండి భైరవుండు,
సరగ నీ రీతిరసంబు రసాసిద్ధు-నకు నల దేవతల్ నలువుగ నిడ,
గీ. తద్రసం బెల్ల నొక్క పా-త్రమున నిడియు,
దాన శివగేహము మహోన్నతముగఁ గొల్పఁ

బూని, నెమ్మది నెంతయుం-బూన్కి చెలఁగఁ
గాశికావిశ్వనాయకా-జ్ఞాప్రకృతిని. 46

దేవాలయనిర్మాణములు.

సీ. చతురాననాంబుజాసనశివలింగగే-హము, నాల నవపద్మజాగకేళ
లింగాలయములు, లలి మెయిఁగామాక్షి గే-హమును, నేకామ్రేశు నాలయంబు,
జోగులాంబాదేవి చొప్పొందు నిలయంబు, వీరభద్రాలయశ్రీరుచియును,
దేవతాద్రోణ్యాదితీర్థస్థలాలంక-రణవిధానంబులు రంగుమీఱ,

గీ. మఱియు, భైరవదుర్గావి-మలతలములు,
కలకలేశ్వర క్షేత్రంబుఁ - గ్రాలఁ జేయు
నంత, నా రసాసిద్ధున-కంత మంతి
క మయి, విన నయ్యె నప్పు డా-కాశవాణి. 47

ఆకాశవాణి.

గీ. "అందుమా! శంకరునితోడ - నైక్య మీ వ
హో! రసాసిద్ధుఁడా! యని-సారభటిని
నింగి వచియించె నప్పు డ-నేకములుగ
నవశకునముల్ గలిగె భూన-భో౽ంతరముల. 48

ఉ. చుక్కలు రాలె, నగ్గి గొని నూఁడియు మాడిన భంగినిం బొగల్
దిక్కులయందుఁ గ్రమ్మెఁ, గడుఁ దీండ్రముగా నఱచెన్ ధరాస్థలిన్
నక్కలు మున్నుగాఁ; జేదలునదుననుండియు నల్ల వాక్కు స
మ్యక్కమనీయబుద్ధి యగు నాతనికిన్ విన వచ్చినంతటన్. 49

చ. ఇది వచియించి, నూతుఁడు మునీశ్వరకోటిని గాంచి యిట్లనున్
"సదమల బుద్ధులార! యిట జేర్గిన రీతిని వింటి రొక్కఁ, డిం
కఁదనరు నన్య, మయ్యది వినం దగు" నన్న, మునీంద్రు లెంతయున్
ముదమున వాలకింపఁగను బూనిరి, నూతుఁడు వారి కిట్లనున్. 50

విలసదాఖ్యనృపాలుని చరిత్రము.

గీ. ద్వాపరయుగాంతమున నొక-ధరణిధవుఁడు
విలసదాఖ్యుండిలను ధర్మ-విమలనీతి
నేలుచుండెను ; గాలక-ర్మర్ధరీతి
నతఁడు ధర్మదూరుఁడయి దు-ర్వ్యశము నందె. 51

విలసన్నృపాలరసాసిద్ధుల యుద్ధము.

మ. పొరి నా భూపుఁ డమాత్యబృందములతోఁ బొల్పార యోజించి సూ
ధరణిన్ సంగరయాత్రకై తరలె నుద్యద్విక్రమాటోపసం
భరితస్యందనదంతిఘోటకభట వ్రాతైకభీమంబుగా,
నురుతద్ధూళి నకాలసాంధ్యరుచితో వ్యోమంబు రంగారఁగన్. 52

ఉ. ఎందఱినో యరాతుల దినేంద్రకుమారుని చెంతఁజేర్చె ; మ
ధ్యందినసూర్యమానిత పరాక్రమశాలుర నెంత మందినో
క్రందఁగఁ జేసె ; నేనుఁగుల రంగడఁగించెఁ ; దురంగమంబులం
డిందఁ బొనర్చె ; దుల్చెను గడిందివడిం దగ స్యందనంబులన్. 53

మ. ఇటులన్ సంగరరంగరంగదతిభీమేద్ధప్రభావస్ఫుర
త్పటుదోర్దండపరాక్రముండు, విలసద్దారుణ్యాధీశుండు, మి
క్కుటమౌ గర్వము డెందమం దొలయఁగా, ఘోరాస్త్రశస్త్రాళితో
దిటమై మార్కొన నేఁగె, శంకరసమద్ధీరున్, రసాసిద్ధు, ను
త్కటమానీద్యసుధీసమృద్ధు, శుభకృత్కార్యాతిసంబద్ధునిన్. 54

గీ. అల రసాసిద్ధు మహిమచే-నల్ల చోటు
తొలిని నిర్జనమై యుండి-యు, లలి నిపుడు
సమదచతురంగబలభరి-తమయి తోఁచె
విలసదాఖ్యునితోఁ బోరు-సలుపుకొఱకు. 55

చ. హరులు హరుల్, భటుల్ భటులు, హస్తులు హస్తులఁ, దేర్లఁ దేరులున్
బోరిని జెలంగి, మార్కొనుచుఁ, బూర్ణపరాక్రమపుం బ్రదర్శనం
బోరిమను జేయుచున్ విలసదుర్వితలేంద్రసిద్ధపక్షముల్
పరఁగఁగఁ బోరుటం దగె నభంగురసంగరరంగమందునన్. 56

శా. దైవోదారకృపారసోదితచమూతండం బఖండంబుగా
నేవం జేసియుఁ దోడు సూపఁగ, రసాసిద్ధుండు శ్రీగర్వదు
ర్భావాధ్యున్ విలసన్నృపాలుఁ జిటికెల్ పర్వించు మాత్రంబులో
శీవిన్ సర్వము డుల్లఁ జేసెఁ దన ధాటిన్ మేటు లగ్గింపఁగన్. 57

సీ. కొండల పిండు నా దండిగా నుండిన - శుండాలతండంబు గండడంగ,
ననిలానిలాహార హారజవాజివాహారి-హారినికాయం బెల్ల హరువు చెడఁగ,
ప్రావృట్పయోధరభంగి నెసంగు శ-తాంగసంఘం బెల్ల నంగఁ బాయ,
ఖండితాంగకపాదకరమూలకరశిరః-కంఠవక్షుల్ భటుల్ కరము బెగడ,
గీ. భయదమై, సర్వథాఽతిబీ-భత్సమగుచు, శాకినీ ముఖభీలపి-శాచదత్త
షడ్రసస్నానమై, యట్టహ-సద్విలయక,శం జెలంగె నా సంగ్రామ-రంగమపుడు

మత్తకోకిల. ఈ రహిన్ విలసన్నృపాలుని యింపు సొంపు సమస్తమున్
సారుఁ డా రససిద్ధు విక్రమశక్తి ముందఱ డీల్పడెన్ ;
"భూరిసత్కృతిఁ దాఁ బొనర్పఁగఁ బూన, నేమిది?" యం చొగిన్
సారె కా రససిద్ధుఁ డెంతయు స్వాంతమందున నెంచియున్. 59

శా. ఈ గాథార్తికరాజవంజవభయం బెంతే మనం బేచఁగా,
వాగీశాదికలోభనీయ భవదభ్యంచన్మహాసేవకై
రాఁగా, నిందుసుగూడ విఘ్నము లిటున్ రా నయ్యె ; విశ్వేశ్వరా!
దాగం బోయిన చోట దయ్యముల బాధల్ గల్గు చేందంబునన్. 60

మ. విలసన్నామకుఁ డీ నృపుండు "నృపుఁ"డన్ పేర్వాల్చియుం గూడ, ని
య్యిల రక్షింపఁగఁబూన, కార్తికర, మెంతే పాపభూయిష్ఠ మా

లలి డెందంబునఁ బూని, నాపయికి సంగ్రామార్థి యై వచ్చె, లోఁ
దలపం డయ్యెను నే భవత్పదసరోద్యద్వృద్ధి నం చేనియున్. 61

క. వచ్చెను దన్నౄపుఁ, డనిలో, నొచ్చెను నాచేత; నీఘనోద్రేకమునన్
విచ్చెను; నా మది మఱియున్, వ్రచ్చెను నీ కృతిని; దండ్రి! పరమగురుమణీ!!

చ. కువలయనాథచూడ! జనకుండవు నీ వయి యుండ నాకు, ని
క్కువలయనాథమాత్రుఁడు దిగుల్ గలిగింపఁగఁ జాలు నొక్కొ? నా
కు వలయు నర్థ మేదియును గుంభినియందును గాన రాదు; భో
గివలయ! తావకైక్యమును గీల్కొలుపంగదె? నీకు మ్రొక్కెదన్, 63

మ. సకలార్థంబుల నీయఁగా నగు భవత్సంప్రీతిలాభంబు నా
కకళంకంబుగ నుండ, నన్యఫలమే నాత్మస్థలింగోరనే
టికి? శంభో! యఖిలాండకోటివిభు! తండ్రీ! యెట్లు నీనుండి పు
ట్టుక నుం గొల్పితి, వట్లు లోఁగొనుము! మోద్యుంగేలు సంధించెదన్. 64

శా. నా పుణ్యంబున నింద్రముఖ్యవివిధానాథాతిసంలోభనీ
యాపారోరుశుభాభిరామభవదీయాంచత్కృపాలాభ మే
నేఁపారం గనినాఁడ; దానిఁ దగినట్లేవాడుకొకున్న, నా
పాపత్వంబునఁ బోల్చు మూఢులను గాంచేన్ వచ్చునే యెందునన్?? 65

సీ. అంచు వేడు కొడుకు నారాటముల నెల్ల-నాలకించియు, నల్ల యాలవాయి
దయ్యంబు బమ్మశివయ్య నెయ్యము డెంద-మందు నందం బొంద, నవ్వు, డార
సాసిద్ధు ముంగలన్ వాసిమైఁ గనుపట్టి-నెన రెంతయేనియు నిగుడ, నంగ
సాఁచి, పేరిమి కుర్రఁజేయ్యనఁ దిగిచియు, నంకెకుఁ దార్చియు,నదిమికొనియు

గీ. వెలుఁగు వెలుఁగునం జేర్చిన-లలిని జెలఁగ
నా రసాసిద్ధుఁ దనలోన-నట్టె చేర్చి
కొనియు, నొకటి నొందించె. మే-లెనయ, వేల్పు
మూఁక లెల్ల "జే" యంచును-బొగడుచుండ. 66

ఉ. అమ్మెయి బ్రహ్మశంకరుని నైక్యము నా రససిద్ధుఁ డొంద, ధై
ర్యమ్మునఁ గ్రుంగియుండె, విలసద్దాఖ్యుఁడు తా రససిద్ధుఁ గాంచి, యు
ద్ధ మ్మొనరించు పూన్కి నుదారజవంబున సిద్ధు వెన్కనే
యమ్మహితాభవాలయము నంతరమందునఁ జొచ్చి, యప్పుడున్. 67

సీ. గర్భగుడియుఁ, గవాటాదికములు, సందు
గొందు లన్నియుఁ, దెగఁ గాంచి, యందుఁ దన వి
రోధిఁ గాంచ లేక, పరాభ-వాధరీకృ
తాశయుండయి, యప్పు డా-యవనివిభుఁడు. 68

గీ. నిండుకొని మెండుకొని యుండు - దండుతోడ
"నొక్కఁడై రాగి నా చిన్వ - నొంచె" నంచు
నాత్మ నవమానభరముతో-నరిగె నింటి
కప్పతితముఖ్యుఁడు విలస-ద్దాఖ్యుఁ డపుడు. 69

ఉ. పాపయుతుండు తాఁ జేలుపుఁ బావనికాయపుఁ బంట గాఁగఁ బ్రే
రేపునదైవ మీయఁగఁ, బొరిం భయదాఽరిజితత్వ మొంది, ను
గ్రీపటురాజ్యమెల్లను హరింపఁబడంగ, ధనమ్మువోయి, యా
త్యాపదనొంది, కాననమునందు వసింపఁగఁ బోయె నొంటిమై. 70

ఉ. ఆలియు వీఁడె నా నృపుని, నాత్మజులుం జేని, రెంతయేని ను
ద్వేలత నంగసంగతవిభీషణసేనలు రూపుమాసె, ని
ష్ఠోలిగ నొక్కఁ భృత్యుఁడు మహోన్నతభక్తుఁడు వెంట రాఁగ, దు
శ్శీలుఁడు వాఁడు కానను వసించెడుఁ దా విలసన్నృపుం డొగిన్. 71

ఉ. కింకరయుక్తుఁడై పని నొగి న్నివసింపుచు, నా నృపుఁడు లో
డొంకును గొంకు నూనక, కడుంగడు దుష్టతతో, సతంబు, ని
శ్శంకత మద్యమాంసములు చేయ్యాన భృత్యునిఁ దేరఁజేసియుం
బింకము మీఱ మెక్కుచును బెక్కువ నిక్కుచు నుండె నోలిమై. 72

మ. ఒక నాఁ డాతనికై పొలం గనుచుఁ, దా నొక్కచోటనుం గాంచె నే
వకుఁ, డుద్యత్తృణఖాదనోత్సుకను, దీవ్యత్కాంతిమన్మాంసలాం
గక, నత్యంతమనోజ్ఞ మార్దవయుతన్, వాయూల్లసద్వేగ, న
త్యకలంకామలతామనోహరయునై హర్షొందు నేణీమణిన్. 73

శా. దానిం గాంచియు, రాజభుక్తి కది తద్దం బొల్చు నం చెంచి, వే
గానన్ వాఁ డురిత్రాఁడు దానిపయికిం జో నేయఁగాఁ గాంచి, యా
యేణీరత్నము విస్మయాస్పదముగా ని ట్లంచు వాక్రుచ్చె న
వ్వానిం గాంచి, మనోజ్ఞ మానవవచోవ్యాపార మేఁపాఱఁగన్. 74

శా. అన్నా! భృత్యుఁడ వీవు; సామిపనికై యాత్మం దగం బూని, యి
ట్లు న్నన్నుం జేదుపంగఁ బూనితివి! యిప్డు న్నాదు విజ్ఞాపనం
బు న్నీ వొక్కటి యాలకింప వలె; నీ ప్రోద్దే తగం బిడ్డలం
గన్నా, నే నల శాబకంబులకు స్తన్యం బిచ్చి యేతెంచెదన్. 75

శా. ఆలస్యం బొనరింప! నా దయిన వాక్యం బాలకింపం దగున్;
మేలుం దీనిఁ బొనర్పవన్న! "యని నెమ్మిన్ లేఁడియున్ వేఁడఁగా
నా లాగున్ మది నమ్మ లే దతఁడు; తద్వ్యాపారముం గాంచి, తా
నా లేఁ డి ట్లనె స్వీయవాక్యముల, నొయ్యన్ వాఁ డెద న్నమ్మఁగన్."76

మ. "వినవా? తేఁపటి కిందు నెత్తు; నటు లీవిం జేయునేనిన్, దొలిన్
ఘనపాపుం, డపకీర్తి మూర్తి , విలసన్మానవనీంద్రుండు దు
ష్ఫలముం దేనిని జెందునో? యది నను బ్రాపించు; నిద్దాననే
నెలమి నీ్న వెద నన్ను నమ్మ వలె; నోయీ! భృత్యుఁడా! యెంతయున్.77

శా. ఈ యానన్ విని యల్ల భృత్యుఁ డపు డయ్యేణీమణిం గాంచి, "లేఁ
డీ! యి ల్సేరియుఁ, బిడ్డలం దనిపి రమ్మా!" యంచు వాక్రుచ్చి, లో
నా యానం గుతియించి, యందుఁ గల స్వీయాధీశు పే రెంచి, యెం
తో యాశ్చర్యముతోడ వాఁడు సనె స్వీయోర్వీశ్వరుం జేరఁగన్. 78

ఉ. చేరియు, రాజుఁ గాంచి, నతి చేసియుఁ బల్కె:— "నృపాలచంద్రమా!
మీఱిన వింత నొందు గడిమిన్ వినఁ గల్గితి నేఁడు; నీకు మేల్
కీరితి బడి యున్న, యశకీర్తి ప్రపూర్ణము, పాపమెంతయున్
భారములేక యున్నదని బాఢముగాఁగ నెఱింగి వచ్చితిన్. 79

గీ. తిండికై మృగములఁ బట్టఁ-దిరుగుచేండి,
యొక్క లేఁడిని గాంచియు, నురిని బన్నఁ
బోతి; నంత నయ్యదియు "నీ- ప్రొద్దె బిడ్డ
లఁ బ్రసవించితి, వానికి-లలిని బాల
నిచ్చి తేఁపు వచ్చెద"నని-నచ్చెఁ బల్కె,
యందుకుం దప్పిన, విలస-దాఖ్యనృపుఁడు
చెందిన దోసంగు నేనును-జెందెద" నని
యొట్టు వెట్టికొనియె; నంత-నొగిని నేను
దానికిం గడు విడి వచ్చి-నాఁడ; తేఁడ!! 80

మ. అన, ఘోరాఽశనిపాతభూపతితపన్యాఽగంబు చేందంబునం
జనపర్యుం డిలపైన వ్రాలి, తెలివిం జేయ్యం బొడంగాంచి, నె
మ్మనమం దెంతయు వంత నొందియును, నామాద్యన్మహోఘంబు నిం
తని వల్కం దర మానె? భృత్యవచనం బావంత లెక్కించినన్. 81

మ. హరిణీరత్న మ దేదో? యద్ది యను న ట్లా నా దోసం గేదొ? దు
ర్దురితం బ య్యది యెంత యున్నొ? యదియుం దోరింప నే యుక్తిపా
ల్పరునో? యెప్పుడు తెల్లనాటు? నెపుడుం బాఱంగ నా కాన? కె
ప్డర లే కేను బునీతభావమును జెన్నారం గనం జెల్లునో?? 82

ఉ. కానకు నేఁగఁ గావలయుఁ గంజహితుం డుదయించు నంతటన్;
గానఁగఁ జెల్లునమ్మృగిని; గాంచి, మదీయమహోఘ మేదియొ
దాని నహోగతిం దెలియఁ దగ్గ; దెఱింగిన యంత, నా యఘం
బే నిరతిం దరింప నగు నెంతయుఁ జేకఁ గనుంగొనన్ వలెన్. 83

చ. అని, నిమిసంబు వర్షముగ నా నృపుఁ డా నిసి దాఁటఁ జేసియున్
దినమణి పుట్టినంత, సముదీర్ణజవంబునఁ గాల్యకృత్యముల్
నొనరిచి, భృత్యు వెంటఁ గొనిపోయియు, నిన్నఁటి చెంకిఁ జేరునం
తను జేనుదెంచె న మ్మృగి యథార్థవచో విలసత్ప్రకారయై. 84

ఉ. వచ్చియు, రాజభృత్యుఁ గని, ''పావనుఁడా! ననుఁ జంపి, నా పొలన్
జెచ్చెరఁ గొంచుఁబోయి, నృపశేఖరు భక్షణ సేయఁ జేయుమా!
మచ్చిక మీఱఁగా"ననుడు, మానవనాథుఁడు లేఁడి చెంతకున్
హెచ్చిన పేర్మి వచ్చియు, ''మృగీ! విను! నాపలు!" కంచుఁ బల్కియున్.

ఉ. భావిపురాతనాద్యతనభావములం గనఁ జాలు దాన వై,
వావిరి తెల్వితోడఁ బొలుపారెడి నీకు నమస్కరించినన్,
శ్రీ వెలయున్, మృగీమణి! పొరిన్ ; విలసన్నరనేత నేను ; నా
దై వెస నొప్పు దోసము నుదార మఁటంచును బల్కినావు గా
దా ? వహి నద్దోసంగెదియొ ? దానికి నిష్కృతి యేదొ ? తెల్పుమా !
నీ వచనంబు సేవకుఁడు నిన్న వచించిన దాది, చాల దుః
ఖావిలమయ్యె డెందము; మహాఘభయంబునఁ జేసి యెంతయున్
బోవఁ గదే నుపుణ్యమునఁ, బోలఁగ నా కిది మేలుఁ గూర్చియున్?? 86

శా. ''ఈతండే విలసన్నృపాలుఁ" డని యా య్యేణీవతంసంబు, "భూ
నేతన్, బాపిని వానిఁ జూడఁ గడుఁ బాపం"బంచు, నన్యాశమో
మై తా నిల్వఁగ, రాజు న ద్దెసకు నొయ్యన్ వచ్చె ; న య్యేణి మో
దాతాత్పర్యముతోడ మాఱు దెస కాస్యం బూన్పఁగా, భూపుఁ డ
ట్లే తా నా దెస కేఁగె, లో వినుఁగు నింతేనిం గనం డా క్రియన్. 87

వ. అట్లా జనవరుం డొనరించి, యామృగిముందఱ సాగిలపడి నమస్కరించి,

ఉ. "పాతకుఁడన్, ఖలాత్మకుఁడ, బాలిశుఁడన్ ; మఱి నా మనోవ్యథా
గీతిని నిప్డె తెల్పితిఁ ; బొరిన్ మదఘుం బది తెల్పి, దానికే

దో తరణప్రకారము ? మహోన్నత సత్కృపమై వచింపవే !
నా తెలుఁగుం జనంబులఁ బెనంపఁగదే ? మృగి ! నీకు మ్రొక్కెదన్. 89

చ. అనవుడు రాజుఁ గాంచి, హరిణాంగన వల్కె :—మహోఘువర్తనం
బునఁ దగు దాన నే నగుటఁ, బూర్ణతరాఘుఁడవుగ్, శివాలయో
ల్బణతర నిర్మితిన్ సిలుగుఁ గ్రాలఁగఁ జేసిన నిన్నుఁ గాంచేఁగా
నొనరెఁ గదా ? దోసం ; గిది యెటో తరియించు నుపాయ మారయన్ ??

ఉ. పాపము సల్ప నీకు, నల పాపిని నిన్నుఁ గనంగ నాకునుం
బాపపులోక మొందు టది పర్వెడు నిద్దతి ; కి ష్టుపాయమో
భూపతి ! నిన్నుఁ బోలుచును బొల్చెడి బొమ్మ నొకండు, నింక, నా
రూపున నొక్క బొమ్మఁ గడుఁబ్రోదిని గొల్పుము జేఁపు తొలపైన్. 91

శా. "దేవద్రోణి"యఁ టన్న తీర్థ మది యెంతేఁదా నలంపూర్వురిన్
భావంగమ్యముగా నెసంగు ; నల చెంతం గంబముల్ సల్పి బల్
తీవి న్నిల్పియు, ద్వారబంధమును గొల్పింపఁగఁ, బార్శ్వంబులన్
దావెల్గున్ ప్రతిమాద్వయం బరుగు యత్కాలంబునం ; దంతదా
కే వేవో జనులందుచొందువు, కడున్ హేయక్రియల్ సల్పుచున్. 92

సీ. పయి జని న్నీ వొక భల్లూకమ వగుదు ;
వాపయిఁ బల్లివి నగుదు ; విఁకను
గ్రద్దవై పుట్టెదు ; క్రమముగాఁ గుక్కవు
నగు ; ది ట్టిరువది యొం డగు జననము
నందుఁ గిరాతుండ వై పుట్టి, యొక నాఁడు
మృగయకై యడవికి నేఁగి, యచట
జంతువులం జేంపి, చేయ్యాన నల మాఁస
మును గొని, రాత్రిగాఁ బొసర, నొక్క

గీ. జీర్ణశివగేహముం జేరి, చెలఁగ దాని
లోన సమ్మార్జనము సల్పి, ప్రోది దీప

మిడియఁ, దెలవారు వఱకట - నేసఁగి, వెళ్లు
చుండ, నొక వ్యాఘ్రము గొను నీ - యుసురు లపుడు. 93

ఉ. ముందటి రేయి, శైవగృహముం జేని, దానిని బాగొనర్చి, యం
దుండియు దీపము న్నిలిపి, తోఁగల మాంసము నల్ల శూలికిన్
ముందఱ నుంచి, మేల్కొనియుఁ బోవుట, శంభుప్రదోషజాగరా
స్పందపమర్చన క్రమలసత్కృతి యై, యటుపైని జన్మలోన్. 94

గీ. నీ వొక నృపాలకులమున - నెజేఁ బొడముదు,
వార్య ధర్మవర్తనమునన్ - హరువు గాంతు,
నటుపయినినుండి మోక్షంబు-నందఁ గాంతు,
విపుదు వెళ్లి నా పల్కొన-రింపు మొగిని. 95

క. అని మాయ మయ్యె నచ్చట-ఘనవిస్మయ మొదవ మృగియు;క్ష్మాపతి యపు డో
య్యన జాఁగంబంబుల పైఁ, దన రూపమ్ము మృగిరూపుఁ దనరించి, వెసన్.

శా. దేవద్రోణికిఁ జెంతఁ దచ్ఛిలల వర్తిల్లంబొనర్పించి మేల్
శీవిం ద్వారము గొల్పె; లేఁడి యనినల్లే భూవరుం డందె నా
నావిన్యాసము లైన జన్మముల, నంతంబందు బోయండు నై
తా వెల్గొందియుఁ, నొక్క-నాఁడు మృగయార్థంబై వనింజేరి యున్. 97

ఉ. ఈటె, లురుల్, వలల్, జిగురు, లెంతయు వాఁడి, మృగంబులన్ గడున్
బోటుతనంబునం దునిమి, పొల్పుగ వాని కళేబరంబులన్
మూఁటగఁగట్టియుం, దనదు మూఁపునఁ గైకొని పోవుచుండె నా
యాటవికుం డిఁకం దనకు నానుకవో ? సిలుగో ? యెఱుంగకే. 98

వ. అంత, 99

సీ. వనమునందును వనస్పతు లెల్ల నీరెండ-చేత బంగారంపుఁ జెల్వు నంద,
పగటి యెండకును, మాపటి సీతునకు సంధి-సమయమై శీతోష్ణసమత దనర,

పరిసరసరసీజ సరసీరుహాకషాయ - గంధయుగ్వాతార్భకము లెసంగ,
ఆనీయమాననానాహారభరచంచు - కాఖగంబులు గూండ్లకడకుఁ బాఱ,

గీ. అంత కంతకు నపరది-శాంగనామ
ణీపటాంచేలావృతుఁడుగా - నోఁపె ననఁగ
నతని వెనువెంట నల కాంతి యడఁగుచుండ,
గ్రమత నస్తంగతుం డయ్యెఁ గంజహితుఁడు. 100

వ. అపుడు. 101

చ. క్రమముగ జారచోరుల కఖండముదం బిడువేల్పుఁజెట్టు, ప
ల్లము నిఁక మిట్టి నేక మను లాగును గొల్పెడు న్యాయమూర్తి, య
ల్పమయిన కాంతి గల్గు నుడువర్గము నిక్కు మహావకాశ, మి
చ్చె మెయిని దుష్టసత్వములు సాఁగు తమంబు చెలంగె నంతటన్. 102

శా. అంతన్ మించె దినాంత; మంతటను వర్షాక్రాంతమై సంతత
ధ్వాంతం బెంతయు నిండె; భీమజలముక్తండోరుగర్జాధ్వనుల్
స్వాంతంబుల్ వగలింప సాఁగె; నపు డా వ్యాధుఁడు విశ్రాంతికా
కాంతారంబున నొక్క జీర్ణపు శివాగారంబు జేరం జనెన్. 103

సీ. అంటినమాత్రాన నవనిపై దడదడఁ - గూలెడి గోడల తాలతోడ
సకలజంతువ్రాతసతతవిశ్రాంతిజా - సహాస్యపురీషవాసనలతోడ
ఎండవానల చెల్మి యొసఁగి పుట్టిన క్రిమి-కీటకంబుల కిచేకిచేలతోడ
అంతటనాక్రాంతమై, మొగంబుల వ్రేలఁ - బడియెడు సాలీంద్ర వలలతోడ

గీ. "గర్భగుడి యిద్ది, యిద్ది ప్రాకార"మనెడి
భేద మింతయుఁ గన రాక, వెలయు చుట్టు
వట్లఁ గల చీఁకటిని దెల్ల - వన్నెఁ దోఁచు
జీఁకటి కొటా రెసఁగె నల్ల - శివుని గీము. 104

సీ. సాలీంద్రుడు వెట్టిన సన్నదారపువలల్ - మంచి మల్లీపువ్వుమాలిక లట,
కలసి మెలసి యొప్పు లలి జంతువు లిడు నీ-ర్వాకలే తీర్థాభిషేక మచేట
కుటిలాటవీచరద్ఘోరడాకిన్యాది-భూతంబులే భృత్యపుంజ మందు
ఉద్దండతపనతాపోల్లసచ్చండమా-ర్తాండుఁడే యాతపత్త్రి మల చోట

గీ. నయ్యె హరునకు ; నిట వింత-యలరునొక్కొ ?
తనరు శ్రీకాళహస్తి-సత్కథయ కాదె ?
సాలెపురుఁ గేన్గుఁ దిన్నఁడు సల్పు సేవ
లెట్టు, లవి తానె యిట నంద నెసఁగె శివుఁడు. 105

సీ. చేరియుఁ జెకుముకిచే దూది వెల్గించి,యొక పెంకులోనఁ గ్రొవ్వొనరఁ బోసి,
వ్రేకలి యిడి, దివ్వె వెలిఁగించి యుంచి, యా-పొంతఁ దెచ్చిన పాల మూట నుంచి
తోలుసంచిని నున్న తోయముతో శివు-తోఁ గూడు - శిలలఁ జేతులను గడిగి
మృగభీతి నా రే యరుగు దాఁక మేల్కొని, చింత మది లేక యుండె నందు

గీ. నల్లవ్యాధుఁ ; డవలఁగోడి - యఱచెఁ ; జుక్క-
వొడిచెఁ ; దెలతెలవారె ; సూ-ర్యుండు వొడిచె ;
వ్యాధుఁ డటనుండి యిలుమొగం - బగుచు నడిచెఁ ;
గాని, తనకురాఁగల ముప్పు - గనఁ డతండు. 106

ఉ. "తా నొకఁ డెంచె దానికిని దైవము వేఱుగ నెంచుచేండు"నన్
జొను జగంబునం దెసఁగుఁ ; జేయ్యన నమ్మెయి బోయ యాతఁ డెం
తేని రహిం గృహంబునకు నేఁగుచు నుండ, వినంగ నయ్యె న
వ్వాని కజాండభాండదళనామితభీమమృగాదనధ్వనిన్. 107

శా. గాంద్రిం పయ్యది యాలకించి, మృగయాగ్రణ్యుండు వ్యాఘ్రంబు బుదౌ
వేంద్రం బయ్యది యంచులో నెటేఁగి, వేవే నీటె నొం దందుపైఁ
దీంద్రం బొప్పఁగ సేయఁ, గాలగతి నెంతే నద్ది వమ్మయ్యె ; నా
గంద్రం దంద్రులఁ జేరఁ బంచె నల వ్యాఘ్రంబు బంతటం గిన్కమై. 108

ఉ. చెచ్చెలి యిట్లు చిత్రవధఁ జెందిన బోయని జీవుకోసమై
వచ్చిరికాలుసన్నిధిని బర్వెడి దూతలు, కీలికీలపై
మచ్చరమూనియుం గరము మండెడు కన్నులు, ధైర్యరీతి మేల్
పెచ్చు నడంగఁజేయఁ గల భీషణవేషము లూని యప్పుడున్. 109

చ. కరములయందు దండము, లఖండరుపాశలకీల మోములం
దొరిమను దాండవింపఁగ, మహోన్నత మా ధృతి గల్గు వానికిన్
గరముభయంబునుం గొలుపఁ గల్గు భయంకరవేషముల్, కరం
బరుదు గ, నల్ల కాలభటు లాతని జీవుని లాఁగ సాఁగఁగన్. 110

ఉ. ఆ యమకింకరుల్ తివియు నట్టి మహావ్యథ కల్ల వార "లో
బోయఁడ ! నీదు పాపముల పున్నె మిదే !" యను నూటిపోట్ల, "క
మ్మా!"యని యార్చుచున్, వనట నందుచునుండె నతండు ; వింత యొం
డా యెడ నప్డు సొంపెసఁగ, నార్యజన స్తవనీయమై కడున్. 111

ఉ. ఆతతరీతి వచ్చిరి పురాంతకదూతలు, సంసృతివ్యథా
త్రాతలు, మోక్షదాతలు, దురంతపు జింతల పాలి కెంతయున్
ఘాతలు, వైరిజేతలు, వికాసము గోరు ముముక్షుపాలికి
న్నేతలు, వేఁటగాని నల నీలగళాలయ మందఁ జేయఁగన్. 112

ఉ. ఘోరని దాఘతాపమునఁ గూరెడువానికి శీతలాంబుకా
సారము గానుపించినటుఁ జాల ముదంబును గాంచెఁ దన్మృగ
వ్యారతు జీవ మప్పు, డల యంతకదూతల వంతనుండి త
న్నా రహి శంభుదూతలు భయంబును బాపియుఁ బ్రోవఁ బూనఁగన్.

చ. ఒక్కట నెండ మాడ్పఁగ, ని కొక్కట వెన్నెల యింపు గూర్పఁగా,
నొక్కట నగ్ని యేఁచేఁగ,నిఁ కొక్కట మంచు లలిం బొనర్పఁగాఁ,
జిక్కను జెల్వఁ జెందుచును జీవము బోయని దప్పు డెంతయున్
గ్రుక్కుచు నిక్కుచుం దనరె సూర్యసుతాభవదూతలందునన్. 114

మ. అపు డా శంభుని దూత లంతకుని దూతాళిం బొడంగాంచి, "మీ
రిపు డీ జీవుని వీఁడుఁడీ! లలి నితం డెంతేనియున్ దేవమా
న్యపదంబుం గన సర్వ మా సుకృతముం గావించియున్నాఁడు; పా
పపుఁ బో ల్పెంతయు వీనికిం దగదు" నాఁ; బల్కుద్ది యాలించి, తా
పు డర్కాత్మజు దూతలుఁ వికవికన్ హాసంబు గావించి, "చి
త్రపు టాశ్చర్యము గంటి మిం దకట! యీతం డన్న, ఘోరాఘుతం
డపు రూపం; బిటువంటి వాఁడు కరమున్ భవ్యాత్ము లౌ మిమ్ముఁ బో
లు పటుశ్రీకులఁ గాంచుటా? విడుఁడు! దుశ్శ్లోకాత్ము నిడ్డేని యున్. 115

చ. జననమునుండి జంతువులఁ జంపుట దక్క మ ఱొక్క చేక్క నా
పని జరుపండు, వీనికిని బర్వఁగ జేయఁగ నారకవ్యథల్
ఘనతనకుఁ దగ్గ వుండ, విడఁ గన్నఁ గ్రొత్తవి గొల్పఁగావలెన్,
గనుకను వీని వీఁడుఁడి! గుణప్రచురాత్మకులార! మీ రొగిన్. 116

చ. పొరవడి యుంద్రు మీరు; పొరవోవుటసాజ మ దెల్ల వారి; కే
త్తైరమెయి నెన్ని సార్లుగనొ తెచ్చితి మొక్కఁ డఁటంచు నొక్కనిన్;
నెఱను నెఱింగి వీఁడిటిమి; నిక్కము మీ రటులే పొనర్చియుం
దు; రది తలంపుఁడీ! "యనిన, ధూర్జటిభృత్యనికాయ మి ట్లనున్. 117

చ. "సరిగఁ దలంప రీ; రితఁడు సర్వమహాఘపరంపరాఽఽనళిం
జేరపిరొ యుండుఁ గాక; ఘనస త్తముఁ డీతఁడు శంభుసత్కృపా
గరిమకుఁ బాత్రుఁ డయ్యె; నల కాలగళాజ్ఞనె వచ్చినా మిటన్;
మఱిమఱి మాట లేల? యనుమానము మానుఁడి! కాలకింకరుల్!! 118

ఉ. నిన్నఁటి రేయి నీతఁడువనిం జరియించి, పొరిన్ మృగంబులం
గొన్నిఁటిఁజంపి, యింటి కవి గొంచును వచ్చుచునుండఁ, ద్రోవలో
న న్నెఱసంజ గ్రమ్మ, నళినాప్తుఁడు గ్రుంకి తమంబు నిండఁగాఁ
గ్రన్నన దుష్టసత్వ భయకారణ మొప్పఁగ, నప్పు డీతఁడున్. 119

శా. ఆ మార్గంబున నుండు జీర్ణశివగేహం బొం ; డటం జేరియున్
దీముం గ్రొవ్వునఁ బెంకులో నిలిపి, నిద్రింపంగ, సమ్మార్జనం
బే మైఁ జేల్పియు, భక్తిగాగతజలం బీశానుపైఁ జిందె ; నీ
లో మాఁ పేఁ గ, నతం డటం గదలియున్ ద్రోవం బడెన్ వ్యాఘ్రిచేన్.

సీ. వారుదేవళము వీఁడు టాది నామరణంబు-నే యఘుం బితఁడు గావింప లేదు;
నిన్నటి రాతిరి నీలకంఠాలయం-బున దీప ముంచుట హారిని శంభు
నకును పారాధనం బయ్యె ; మాంస మా-తనికడ నుంచుట తగెని వేద దీ
నంబుగా ; భక్తిజలంబులఁ జిందుట - యభిషేక మయ్యె నంబాధిపునకు;

గీ. రాత్రి యట మేల్కనియె, జాగ-ర మది యయ్యె;
తొడరి జాగర ముండి ప్ర-దోషపూజ
శివునకుం జేసిన ఫలంబుఁ - జెంద ఏలదె
వీఁడు ? స్వర్గసత్పాత్రుండు - గాఁడె వీఁడు ?? 121

మ. శివపూజానియమంబు లెల్ల లలిఁ దీర్చెన్ వీఁడు; పూర్వోరువై
భవపుణ్యంబునఁ జేసి తోనె మృతి ని వ్వాఁ డొందె : కేల్ కంకణాల్
రవమొప్పారఁగ ము క్తికాంత పిలిచెన్ "ర" మ్మంచుని వ్వాని ; శాం
భవ మీ నిర్ణయ ; మంతకాశ్రితులు! మీ ర్వాఁ డుండు దూరంబుగన్."122

వ. అనుడును 123

ఉ. అంతట నేఁగి రంతకభటావళి; పిమ్మట శర్వదూత ల
త్యంత కుతూహలంబు దనరారు మనంబులతోడ, దేవతా
కాంతలు గొల్చుచేండఁగ, నఖండరమావిభవంబు నిండు బల్
సంతస మా పదంబును నెసం గఁగఁజేసిరి వాని కిమ్మగన్. 124

క. పిమ్మట వాఁ డొక రాజకు
లమ్మున జనియించి, ధర్మ-లలితుండై, తా
నిమ్మగ శివుఁ గొల్చియు, ని
త్యమ్ముగఁ గైలాసపదవి - నందె ననఘుండై. 125

మ. విలసద్భూపచరిత్ర మిద్ది పెరిమన్ విన్నట్టి వాఁ డెంతయున్
శెలు వొందం భువియందు సర్వసుఖముల్ శ్రీ మించేఁగాఁ గాంచియున్,
లలి నంతంబున నాకలోకసుఖముల్ గాంచుం గరం బిమ్మ డం
బొలయ న్నిక్కువమంచు నూతుఁ డనె మాన్యోత్తంసులం గాంచియున్. 126

మ. ఇది శ్రీస్కాందపురాణమందుఁ గలశ్రీపృథ్వీధరేంద్రాపరా
శఁ దగం దెల్పు కథన్ శివుండు శివకున్ జెయ్యన్ వినంజేసి న
ట్టిది, బ్రహ్మేశపురాణనామకము; ధాటిన్ ద్వాదశాధ్యాయ మ
య్యెఁ దదాదిత్యనుభాష; నైదవదిపా ళేఁపొందు నాంధ్రంబునన్. 127

ఆశ్వాసాంతపద్యములు.

శా. లీలం గానఁగ వచ్చు దేవతలు, తల్లిందండ్రియుం; గాన, మీ
ర్వాలాయంబుగ ముక్తి గూర్తు రను భావంబందు సందేహ మెం
దే లాగేనియుఁ గాన రాదు; దయ మీ రీ గ్రంథముం జెంది, నా
కీలాలోపమితాఘముల్ సదుపుఁడీ! కీర్త్యంబితుల్! మద్గురుల్!! 128

ఉ. పొందుగఁ గోటమాంబిక సుపుణ్యచరిత్రము లోక మెక్క; గో
విందసుధీంద్రు కీర్తి కడు వెల్గుత దిఙ్నికరంబునందు; న
ర్ధేందుకళాకిరీటుఁ డతిహృద్యకృపారసధారఁ జింపి, య
స్పందతఁ దల్లిదండ్రులవి చేఁదము లందముగాఁ బొనర్చుతన్. 129

మ. శివుఁడే దైవము, శైవనామమహిమం జెప్పంగ బ్రహ్మాదులే
ని వెసం జాలరు; శంభుసత్కరుణ పన్నెన్ వాసినిం గూర్చు; వే
దవిదుల్, మౌనులు, దేవతల్, సతము తత్సాంబాంఘ్రికంజాతపూ
జవిధానం బపవర్గలబ్ధికయి మించెం జేతు రత్యంతమున్. 130

ఉ. ఇందుధర ప్రకారమును నెంతయుఁ జెందిన కోటమాంబ గో
విందసుధీంద్రులుం జనకవిప్రశుతి నూనఁగ, వారిగుర్తుగాఁ

బొందఁగఁ, జేర్మి నీశివుని పుణ్యకథానకముం బొనర్చి నా,
నందముఁ జెందముం దగ, మహాఘపరంపర లూడి పోవఁగన్. 131

గీ. ఆంగిరసగోత్ర మనెడి వైశ్యకుల "పగిడి
కుల" నుగోత్రంబు గల "దోమ" - విలసితాన్వ
యమునఁ దనరిన గోవిందార్యునకును
గోటమాంబిక కిది కృతి - పాటి మీఱ". 132

శా. భూమీశేశకృపాకటాక్ష కవితాపుత్రాత్ముఁడై, శ్రీగిరి
శ్రీమద్వారుణ దిక్కవాటమహిమన్ జెల్వార నాంధ్రంబునం
దీ పై వ్రాసె, నలంపురీనిలయ బ్రహ్మేశార్చనోద్యన్మతిన్
దోమా. వేంకటస్వామిగుప్త కవి, కన్నూల్మందిరుం డొప్పుగన్. 133

గద్యము.

ఇది శ్రీతుంగభద్రానదీతీర విరాజమాన కందనవోల్నగరీ మందిరుండును, శ్రీమ
ద్వేంకటేశ్వర కరుణాకటాక్ష వీక్షణానందితాత్య వైశ్యరత్నదోమాన్వయ
పయఃపారావారరాకాసుధాకర శ్రీ గోవిందార్య తత్సహధర్మచారిణీ శ్రీ
కోటాంబికామణీ నందనాగ్రజుండును, శ్రీరామచంద్ర పాదారవింద
మరందపానేందిందిరాయమానమానసుండును, సరసకవితారచనా
భిప్రాయుండును, సకల సుధీజనవిధేయుండును, నానాదేశ
బుధానీకప్రదత్త శ్రీమదాంధ్ర విద్యావాచస్పతి, సాహి
త్యసరస్వతీ, విద్యావినోద, కవిభూషణాది బిరుదా
ద్యతుండును, నగు వేంకటస్వామిగుప్తచే రచిం
పఁబడిన శ్రీమద్బ్రహ్మేశ్వర పురాణంబునఁ
బంచమాశ్వాసంబు సంపూర్ణంబు.

సమాప్తము

శ్రీమద్బ్రహ్మేశ్వరార్పణమస్తు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీరామచంద్రాయనమః.

కొన్ని ప్రాస్తావిక పద్యములు.

కొడంగల్లు. శ్రీకెంపినమఠము - శ్రీవిరూపాక్ష స్వాములవారి గురువు లయిన శ్రీబసవలింగస్వాముల వారిని గురించి:—

శ్లో. నిత్యాహార్యకుమారికారమణ పాదాంభోజమోద క్రియా
రంగ ద్భృంగశుభాంతరంగకలితానందాతిరేకాంచితం
అంతేవాసినికాయ మానసగతధ్వాంతార్క-బింబోదయం
వందే తం శివయోగినం బసవలింగస్వామినం సర్వదా.

శ్రీ వేంకటేశ్వర స్తవము.

సీ. ఏడు కొండలపైన నింపుగాఁ గొలువుండి
యీరేడు జగముల నేలువాఁడు
అలమేలుమంగమ్మ యను మహాలక్ష్మితో
నమితమోదమ్ముతో నలరువాఁడు
బ్రహ్మాదిదేవతాపటలవందితమై వి
డంబించు పాదపీఠంబు వాఁడు
పుండరీకంబుల పోలు పొందు కన్నులఁ
జల్లని దయ వెదఁజల్లు వాఁడు

గీ. అరిదరమ్ములు కరములఁ - బరఁగు వాఁడు
రంగుబంగారుకొంగు సీ-తాడు వాఁడు
నల్ల నయ్యా, బ్రహ్మాండాళి - కెల్ల యయ్యా
క్రాలు వేంకటేశుండు మా-కన్నతండ్రి.

శ్రీ కేశవవాచనాలయము - కొడంగల్లు.

ఉ. శ్రీశకృపాతిరేకము పోరిం దనరారఁ గొడంగ లన్ పురిన్
లేశము సందియం బెసఁగ లేని తెలుంగున నెల్ల వారికిన్
బేశలభావమై ఖరులు వృద్ధి గనుంగొనఁ జేయు చెంతయున్
గేశవవాచనాలయము కీర్తికిఁ దానక మై చెలంగుతన్.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

———

శ్రీః.

రాఁ బోవు పొత్తములలోని మచ్చుపద్యములు.

చ. నయనము గ్రుచ్చుకొన్నను గనంబడ నంతటి రాత్రి యుంటఁ గా
దె? యినలు జంద్రచంద్రికల యందము తాఁ గమనీయ మయ్యె? న
మ్మెయిఁ గద; దుష్కవీశ్వరులు మేకొను దాన నె సత్కవీశ్వరుల్
నుయశము నందుటల్? కనుకఁ జొక్కుచు మ్రొక్కెద దుష్కవీశులన్.

(ప్రథమాశ్వా: శ్రీపరకాల విలాసము ప్రబంధము)

సీ. శ్రీకృష్ణభక్తి రాజిల్ల దే గురునిచే,
గురువు గాఁ డతఁ డొక్క పురువుగాని,
శ్రీకృష్ణభక్తి రాజిల్ల దే తండ్రిచేఁ,
దండ్రి గాఁ డతఁ డొక్కయెండ్రిగాని,
శ్రీకృష్ణభక్తి రాజిల్ల దే రాజుచే,
రాజు గాఁ డతఁ డొక్కఁ గాజుగాని,
శ్రీకృష్ణభక్తి రాజిల్ల దే హితులచే,
హితులు గా ర్వారు దుర్గతులుగాని,

ఆ. విష్ణుభక్తిలేని ద్విజునికన్నను గృష్ణ । భక్తి గల్గునట్టి శ్వపచుఁ డెచ్చు ।
శ్వపచుఁ డైనఁ గృష్ణభక్తి గల్గినఁ, దన । వారితోడ ముక్తిపదవిఁ గాంచు.

(ద్వితీయాశ్వా. శ్రీ బ్రహ్మవైవర్తపురా: బ్రహ్మఖండము).

శా. ఆ సాయంసమయం బతీవసుఖదం బై యిట్లు చెల్వారఁ, "నా
పై నూర్యుం డపరాశపేరి తరుణిన్ బాణిగ్రహం బొందనే
మో సల్పుం జలకం బనంగ, నపరాంభోరాశిఁ గ్రుంకెం దదా
శాసద్రాగము రాగ మై తనర దృష్టాంతంబుగా నెంతయున్.

(తృతీయాశ్వా. ప్రేమాభిరామము. ప్రబంధము).

ఉ. కాలనరుండు సద్ర మను గణ్యానకుం బహుమాన మీయఁగా
నోలిని బైఁడికట్ట నిడుటో యిటు లన్నటువంటి మాడ్కిఁ దా
మేలి తెలుంగు రంగుల నమేయతఁ జిమ్ముచు సక్రమమ్ముగా
గ్రాలె నపూర్వదిక్పరిసరమ్మునకుం దిననాయకుం డొగిన్.

(ద్వితీయాంకము. చంద్రకళాసు దర్శనము (నాటకము)).

మ. మతి లేకో, యధికారగర్వమువనో, మా లేని వేళన్ ధరా
సుతనుం గైకొని పోతి; వా మెను విడన్ సాం సొందు; లేకున్న, ను
ద్ధత సౌమిత్రివిముక్తమార్గణగణోద్యచ్ఛేదరక్తాతప
త్రతతచ్ఛాయ గడల్కొనన్, యమునిఁ జేరం బోదు విష్టాళితోన్.

(దూతాంగదము—శ్రీసుభట మహాకవి విరచిత సంస్కృత
చ్ఛాయానాటకమునకుఁ దెలుఁగు).

ఈ గ్రంథము లన్నియును శ్రీదోమా. వేంకటస్వామిగుప్త గారిచే రచింపఁబడినవి. త్వరలో గ్రంథమాలా ముఖమున వెలువడి యెడిని.

పయిని పుస్తకములందుఁ బయిఁదెల్పిన, పాటి పద్యంబులు పరళ్ళతంబులుగా నున్నవని పెద్దలయభిప్రాయము. ఈ పద్యములు మచ్చుగాఁ జూపుట వలన ఈ పద్యములు మాత్రమే యందమయిన వనియు, ఇట్టివియును, నింత కన్నఁ బొంకమయిన పద్యములును పయిని పాత్రములో లే వని తలంప రాదని మనవి. ఈపద్యము లాపాతముగా నెత్తి యిటఁ జూపఁబడినవి. సాధారణముగాఁ బయిని పాత్రము లన్నియు నన్ని పట్టులలోను బాగుగా నుండు నని పెద్ద లనిరి.

శ్రీవాఙ్మయ వినోదినీ గ్రంథమాల,

జి. టి. మద్రాసు.

Printed at the India Printing Works, Madras.

శ్రీవాఙ్మయవినోదినీగ్రంథమాల.
జి. టి. మద్రాసు.
(సంపాదకుఁడు—కవిభూషణ, శతావధాని,
దోమా. వేంకటస్వామిగుప్త)

మనఃపూర్వకముగా భాషాసేవకై రచింపఁబడిన పొత్తము లిందు వెల్వడును. చందాదార్లకు ప్రవేశపు రుసుము రు 1-0-0

శ్రీ బ్రహ్మేశ్వరపురాణము—(పద్యకావ్యము.
(శ్రీశైలఖండభాగమునకు తెల్గింపు) వెల రు 1-0-0

రాఁబోవు పొత్తములు:— శ్రీపరకాలవిలాసము (తిరుమంగై యాళ్వారుచరిత్ర పద్యకావ్యము), ప్రేమాభిరామము (పద్యకావ్యము), శ్రీబ్రహ్మవైవర్త మహాపురాణము (బ్రహ్మఖండము) సంస్కృతమునకుఁ దెలిఁగింపు పద్యకావ్యము, చంద్రకళాసుదర్శనము నాటకము. దూతాంగదము (సుభట మహాకవికృతచ్ఛాయా నాటకమునకుఁ దెల్గు). (చందాదార్లకు పోస్టేజి లేదు).

Printed at the India Printing Works, Madras.